ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

ఆదివారం | 21-04- 2024 సంపుటి: 15 , సంచిక: 19, నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada

## ఎవరొచ్చినా మా ప్రభుతాన్ని

# ఏం చేయలేరు

## కేసీఆర్.. నువ్వు ఖాళీ చేయడానికిది ఫుల్‌బాటిల్ కాదు



- కాంగ్రెస్ సర్కారు జోలికొస్తే బట్టలూడదీసి కొట్టిస్తా
- మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామారెడ్డి దుర్మార్గుడు
- దుబ్బాకలో రఘునందన్‌ను గెలిపిస్తే ఏం చేశాడు?
- మెదక్ రోడ్‌షోలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

సిద్దిపేట, ఏప్రిల్ 20 (ప్రజాకలం ప్రతినిధి): రాష్ట్రంలో ప్రజలు ఎన్నుకున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలగొట్టడానికి ఢిల్లీ మోదీ, గజ్వేల్ కేడీలు కుట్రలు పన్నుతున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. వారిద్దరూ చీకట్లో మాట్లాడుకుంటున్నారన్నారు. మోదీ వచ్చినా, ఆయన తాత దిగి వచ్చినా తమ ప్రభుత్వాన్ని ఏమీ చేయలేరని చెప్పారు. వంద రోజుల్లోనే ఐదు గ్యారెంటీలు అమలు చేసిన ఘనత తమ ప్రభుత్వానిదన్నారు. శనివారం మెదక్ లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు నామినేషన్ కార్యక్రమానికి హాజరైన సీఎం రేవంత్‌రెడ్డి.. మెదక్‌లో జరిగిన రోడ్‌షోలో పాల్గొన్నారు.

తరువాయి 2వ పేజీలో...



## లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు

# మద్దతు ఇవ్వండి

### సీపీఎంకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రతిపాదన

- కలిసి పనిచేసేందుకు ఎలాంటి అభ్యంతరం లేదన్న తమ్మినేని
- కానీ భువనగిరి స్థానంలో తమకు మద్దతివ్వాలని తమ్మినేని వినతి
- అది కూడా కాంగ్రెస్‌కే ఇవ్వండి.పదవులిస్తామన్న భట్టి
- ఎమ్మెల్సీ లేదా చైర్మన్ పోస్టులిస్తాం - నేడు తుది నిర్ణయం

మధిర ఏప్రిల్ 20 (ప్రజాకలం ప్రతినిధి) పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతిస్తే సీపీఎంకి ఎమ్మెల్సీ లేదా కార్పొరేషన్ చైర్మన్ పదవులు ఇస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హామీనిచ్చారు. ఈ మేరకు భట్టి శుక్రవారం సీపీఎం రాష్ట్ర కార్యాలయానికి వచ్చి పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్య లు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్. వీరయ్య, జూలకంటి రంగారెడ్డితో భేటీ అయ్యారు.

# బీఆర్ఎస్ అభ్యర్థి గెలిస్తే.. పార్టీ మారరని చెప్పగలరా?

## ఎమ్మెల్యేలను కాపాడుకోలేని కేసీఆర్ ఏ మొహం పెట్టుకుని ఓట్లడుగుతారు - గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ మోసం.. ఆ పార్టీకి ప్రజలు ఓట్లేయొద్దు: కిషన్‌రెడ్డి



హైదరాబాద్, ఏప్రిల్ 20 (ప్రజాకలం ప్రతినిధి): "ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున గెలిచిన వాళ్లు పార్టీ మారరని చెప్పగలరా..? అసలు నామినేషన్ల ఉప సంహరణ వరకైనా వారు పార్టీలో ఉంటారా..? పోలింగ్ వరకైనా కొనసాగుతారా..? ఎమ్మెల్యేలను కాపాడుకోలేని స్థితిలో ఉన్న మీరు.. ఏ మొహం పెట్టుకుని ఓట్లు అడుగుతారు..?" అని కేసీఆర్‌ను కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. ఎన్నికల్లో గెలుపు కోసం కాదు.. డిపాజిట్ల కోసం ప్రయత్నించాలని సూచించారు. బీఆర్ఎస్ అభ్యర్థులు గెలిచినా.. ఆ పార్టీలో ఉంటారన్న నమ్మకం లేదని చెప్పారు. వరంగల్ అభ్యర్థిని కేసీఆర్ ప్రకటిస్తే.. ఆమె కాంగ్రెస్ తరఫున పోటీచేస్తున్నారని పేర్కొన్నారు. శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ ఓటమిని కేసీఆర్, కేటీఆర్ ఇంకా జీర్ణించుకోలేకపోతున్నారని చెప్పారు. పార్టీ నుంచి వలసలు, ఫోన్ ట్యాపింగ్, కవిత అరెస్టుతో సతమతమవుతూ.. బీజేపీని విమర్శిస్తున్నారని చెప్పారు. జై శ్రీరామ్ అనండి.. బీజేపీని తొక్కండని కేటీఆర్ మాట్లాడారని.. ఆయన తండ్రిని కామారెడ్డి ప్రజలు బీజేపీ జెండా పట్టుకుని తొక్కారన్న విషయం గుర్తుంచుకోవాలని అన్నారు. ఆరు గ్యారెంటీల అమలుపై రాష్ట్ర ప్రజలకు సోనియమ్మ రాసిన ఉత్తరం ఏమైందని సీఎం రేవంత్‌ను కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ దగా చేసిందని.. హామీలు అమలు చేసే వరకు ఆ పార్టీకి ఓటు వేయొద్దని ప్రజలకు పిలుపునిచ్చారు. వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని ఓట్లు దండుకున్నారని.. ఇప్పుడు ఆగస్టు నుంచి అంటూ మాయమాటలు చెబుతున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్సీ కవితకు బెయిల్ ఇప్పించేందుకు బీజేపీ 5 సీట్లలో సుపారీ తీసుకుందంటూ రేవంత్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని కిషన్‌రెడ్డి మండిపడ్డారు. బీజేపీ బెయిల్ ఇవ్వదన్న సంగతి తెలుసుకోవాలని చెప్పారు. 'ఫోన్ ట్యాపింగ్ కేసులో మీరు బెయిల్ ఇప్పిస్తారా..?' అని రేవంత్‌ను నిలదీశారు. కాగా, ఎన్నికల ప్రచారంలో భాగంగా కిషన్‌రెడ్డి.. రాంనగర్, విద్యానగర్, ఆజామాబాద్, బాగ్ లింగంపల్లి, అంబర్‌పేట్‌లో పర్యటించారు. బర్కత్‌పురలోని బీజేపీ నగర కార్యాలయంలో బీసీ కుల సంఘాలతో సమావేశమయ్యారు.

**రేవంత్‌కు ఆగస్టు సంక్షోభం: ఏలేటి**

సీఎం రేవంత్ రెడ్డికి ఆగస్టు సంక్షోభం ఉందని.. జూన్‌లో ఓటుకు నోటు కేసు విచారణ జరుగుతుందని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. గతంలో టీడీపీకి ఆగస్టు సంక్షోభం ఉండేదని.. రేవంత్ కూడా ఎల్లో కాలేజీకి చెందిన వ్యక్తే అని పేర్కొన్నారు. రేవంత్ కరెంటు తీగ కాదని.. తమను ముట్టుకుంటే తాము ఏ వైర్లమో తెలుస్తుందన్నారు.

తరువాయి 2వ పేజీలో...

## రేవంత్.. గాలిమాటలు

# బంద్ చెయ్..

### నాపై వ్యక్తిగతంగా వ్యాఖ్యలు చేస్తున్నావ్.. నీవు భూమికి జానెడు ఉన్నావ్ అని అనలేనా?: హరీశ్‌రావు



గజ్వేల్/హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గాలిమాటలు.. పిల్లిశాపాలు బంద్ చేయాలని, రైతులకు అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు సూచించారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మునిసిపాలిటీ పరిధిలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. గత ఎన్నికల సమయంలో నిధులన్నీ సిద్దిపేట, గజ్వేల్, సిరిసిల్ల, మెదక్‌కు తీసుకుపోతున్నారని ఆరోపించిన రేవంత్‌రెడ్డి.. ఇప్పుడు మెదక్‌కు వచ్చి ఏమీ అభివృద్ధి చేయలేదని మాట్లాడటం విడ్డూరమన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిసారి తనపై వ్యక్తిగత వ్యాఖ్యలు చేస్తున్నారని, దూలంలా పెరిగావ్ అని అంటున్నారని.. భూమికి జానెడు ఉన్నావ్.. ఆవకాయంత మెదడు లేదా అని తాను ఆయనను అనలేనా..? కానీ తనకు సంస్కారం అడ్డు వస్తుందని ఆయన అన్నారు. కాగా, రాష్ట్రవ్యాప్తంగా గురుకులాల్లో పనిచేస్తున్న ఐసీటీ కంప్యూటర్ టీచర్లకు మూడు నెలల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని హరీశ్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీతాల్లేక వారు అప్పుల పాలయ్యి అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు కోటలు దాటుతున్నాయి కానీ ఆచరణ గడప దాటడం లేదని శనివారం 'ఎక్స్'లో విమర్శించారు.



## కేసీఆర్‌ను ప్రజలు నమ్మబోరు: లక్ష్మణ్

హైదరాబాద్, ఏప్రిల్ 20 (ప్రజాకలం ప్రతినిధి): బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ బస్సు యాత్ర కాదు కదా.. మోకాళ్ల యాత్ర చేసినా ప్రజలు ఆయనను నమ్మబోరని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, ఎంపీ కె.లక్ష్మణ్ అన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. వందకు పైగా ఎమ్మెల్యేలున్న తమ ప్రభుత్వాన్ని కూల్చేందుకు బీజేపీ ప్రయత్నించిందని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎలా వదిలిపెడుతుందంటూ కేసీఆర్ రెచ్చగొట్టే వాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో బీజేపీ పట్ల, ప్రధాని మోదీ పట్ల రోజురోజుకూ ఆదరణ పెరుగుతోందని, అందుకే బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు చీకటి ఒప్పందం చేసుకున్నాయని ఆయన ఆరోపించారు.

## ఎన్నికల కోడ్ ముగియగానే

# రుణ మాఫీ

### - డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



హైదరాబాద్, ఏప్రిల్ 20 (ప్రజాకలం ప్రతినిధి): ప్రభుత్వ రాబడుల్లో లీకేజీలను అరికడుతూ ప్రజలపై అదనంగా ఎలాంటి పన్నుల భారం మోపకుండా తమ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని డిప్యూటీ సీఎం, ఆర్థిక, విద్యుత్తు శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. అధిక ఆదాయాన్ని తెచ్చి పెట్టే వాణిజ్య పన్నులు, ఎక్సైజ్ శాఖల రాబడుల్లో ఎలాంటి లొసుగులు లేకుండా పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా అధికారిక తప్పిదాలు లేకుండా చూడడం, పన్ను ఎగవేతలను అరికట్టడం, పాత బకాయిలను వసూలు చేయడం వంటి చర్యల ద్వారా రాబడులను పెంచడానికి శతవిధాలా ప్రయత్నిస్తున్నామన్నారు. ప్రస్తుత ఉన్నవే కాకుండా... ఇతర రాబడి మార్గాలనూ అన్వేషిస్తున్నామన్నారు. ఉద్యోగులకు ఒకటో తేదీనే వేతనాలు అందిస్తున్నామని, అదే సమయంలో ప్రజా సంక్షేమ పథకాలకు నిధుల చెల్లింపులను ఆపడం లేదని వివరించారు. గత డిసెంబరు నుంచి ఈ ఏప్రిల్ 15 వరకు రూ. 66,507 కోట్లను వ్యయం చేశామని వివరించారు. ఇందులో ఉద్యోగుల వేతనాలకు రూ. 22,328 కోట్లు, ప్రభుత్వ అప్పులకు సంబంధించి అసలు, వడ్డీ చెల్లింపులకు రూ. 26,374కోట్లు వెచ్చించామని వెల్లడించారు. రైతుభరోసా కింద రూ. 5,575 కోట్లు, చేయూత పథకానికి రూ. 3,840 కోట్లు, మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీకి రూ. 1,125 కోట్లు, గృహజ్యోతి కింద విద్యుత్తు సబ్సిడీకి రూ. 200 కోట్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రూ. 189 కోట్లు, మహాలక్ష్మి(గ్యాస్ సబ్సిడీ) కింద రూ. 80 కోట్లు, వ్యవసాయ విద్యుత్తు సబ్సిడీకి రూ. 3,924 కోట్లు, బియ్యం సబ్సిడీకి రూ. 1,147 కోట్లు, రైతు బీమాకు రూ. 734 కోట్లు, డైట్ చార్జీలకు రూ. 418 కోట్లు, మధ్యాహ్న భోజనం కింద రూ. 52 కోట్లు, అంగన్‌వాడీ సిబ్బంది వేతనాలకు రూ. 69 కోట్లు, హెూంగార్డ్స్ వేతనాలకు రూ. 186 కోట్లు, డ్వాక్రా మహిళలకు రూ. 267 కోట్లు... మొత్తం రూ. 66,507 కోట్లను వెచ్చించామని వివరించారు. రైతు భరోసా పథకం కింద 5 ఎకరాల లోపు ఉన్న 64,75,319 మంది రైతులకు రూ. 5,575 కోట్లను చెల్లించామన్నారు. ఎన్నికల కోడ్ ముగియగానే రైతు రుణమాఫీ అమలు చేస్తామని ప్రకటించారు.

**లోటు బడ్జెట్‌తో రాష్ట్రాన్ని అప్పగించారు**

బీఆర్ఎస్ ప్రభుత్వం తమకు రూ. 3,960 కోట్ల లోటుతో ఆర్థిక శాఖను అప్పగించిందని భట్టి విమర్శించారు. అయినా... తాము తక్కువ అప్పులు తీసుకుని, ఎక్కువ మొత్తంలో అసలు, వడ్డీ చెల్లింపులు జరిపామన్నారు. డిసెంబరు నుంచి ఏప్రిల్ 15 వరకు రూ. 17,615 కోట్ల అప్పులు తీసుకోగా... గత ప్రభుత్వం చేసిన అప్పులకు సంబంధించి అసలు, వడ్డీల కింద రూ. 26,374 కోట్లను చెల్లించామని వివరించారు. మూలధన వ్యయం కింద రూ. 7,135 కోట్లను వెచ్చించామన్నారు. వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులను కూడా ప్రాధాన్య క్రమంలో చెల్లిస్తున్నామన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే 11,062 టీచర్ పోస్టుల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్‌ను జారీ చేశామని భట్టి గుర్తు చేశారు.

# ఎవరొచ్చినా మా ప్రభుత్వాన్ని ఏం చేయలేరు

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా ఆయన కేసీఆర్‌పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. 'కాంగ్రెస్ పార్టీని ఖాళీ చేస్తానని, 20 మంది టచ్‌లో ఉన్నారని కేసీఆర్ అంటున్నడు.. నువ్వు ఖాళీ చేయడానికి అదేమైన రెండు లీటర్ల ఫుల్‌బాటిల్ అనుకుంటున్నవ.. 20 పెగ్గులేస్తే ఖాళీ అవడానికి అది ఫుల్‌బాటిల్ కాదు. ఇక్కడ కాపలా ఉన్నదెవడు? బిడ్డా.. టచ్‌చేసి చూడు. మాడి మసైపోతావు. మర్యాదగా ఉండడానికి నేనేమైనా జైపాల్‌రెడ్డి, జానారెడ్డి అనుకున్నవా? మా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో బట్టలూడదీసి రోడ్లమీద ఉరికిచ్చి కొట్టిస్తా. ప్రజలెన్నుకున్న ప్రభుత్వాన్ని పడగొడతావా?' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. డిసెంబరులో కేడీని గద్దె దించామని ఇప్పుడు మోదీని బొంద పెడతామని చెప్పారు.

**పేదలు, మహిళలు ఆనందంగా ఉండొద్దా..**

125 రోజుల్లో 35 కోట్ల మంది ఆడబిడ్డలు ఉచితంగా బస్సు ప్రయాణం చేశారని, తమ అమ్మగారింటికి, అత్తగారింటికి, జాతర్లకు తృప్తిగా పోయివస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. మహిళల ఆనందాన్ని చూడలేక వాళ్ల కళ్లల్లో జీడి పోసుకుంటున్నారని మండిపడ్డారు. పేదలకు వైద్యం అందించకుండా అడ్డుపడటానికి కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు. రూ.400 ఉన్న గ్యాస్ సిలిండర్‌ను మోదీ, కేసీఆర్‌లు రూ.1200 చేశారని చెప్పారు. తాము ఆడబిడ్డలను ఆదుకునేందుకు రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామన్నారు. పేదవాళ్లకు 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్తు ఇవ్వడాన్ని కూడా ఓర్చుకుంటలేరని.. మోదీ, కేసీఆర్ కడుపులు మండుతున్నాయని దుయ్యబట్టారు. గతంలో వైఎస్ ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్లను డబ్బా ఇళ్లని విమర్శించిన కేసీఆర్ అనే దద్దమ్మ, సన్నాసి మెదక్ జిల్లాలో ఎన్ని ఇళ్లు ఇచ్చాడో చెప్పాలని ప్రశ్నించారు. కమీషన్లు ఇచ్చిన వాళ్లకే డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇచ్చారని ఆరోపించారు. తమ ప్రభుత్వం ద్వారా రూ.22,500 కోట్లతో 4 లక్షల ఇళ్లను అందజేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

**మెదక్ చర్చి, ఏడుపాయల దుర్గమ్మ సాక్షిగా..**

మెదక్ చర్చి, ఏడుపాయల వనదుర్గమ్మ సాక్షిగా వచ్చే పంద్రాగస్టు లోపు రూ.2 లక్షల రుణమాఫీ చేసే బాధ్యత తానే తీసుకుంటానని రైతులకు రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. వచ్చే వానాకాలంలో పండించే వడ్లకు రూ.500 బోనస్ ఇచ్చి, కొనుగోలు చేస్తామని చెప్పారు. మామ, అల్లుళ్లు కలిసి మెదక్‌లో ఏం చేశారని ప్రశ్నించారు. అయ్య పేరు, మామ పేరు చెప్పి అధికారంలోకి రాలేదని, నీలాంటి వాళ్లను తొక్కుకుంటూ వచ్చామని రేవంత్ అన్నారు. మోదీ ప్రభుత్వాన్ని బండ కేసి కొట్టాలని, రైతులను చంపిన బీజేపీని బొంద పెట్టాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ మెదక్ ప్రాంతానికి చేసిందేమీ లేదని రేవంత్ అన్నారు. ఆయన పనైపోయిందని, లేవలేకుంటా పడ్డారని దుయ్యబట్టారు.

**వాళ్లిద్దరికీ ఒటేస్తే మురిగిపోయినట్లే..**

మెదక్ లోకసభ స్థానం నుంచి ముదిరాజ్ బిడ్డ నీలం మధుకు టికెట్ ఇచ్చామని, గెలిపించాలని రేవంత్ కోరారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి వెంకట్రామారెడ్డి ఒక ఖాసీం రజ్వీ అని, మల్లన్న సాగర్‌లో 14 గ్రామాలను ముంచిన దుర్మార్గుడని ఆరోపించారు. కలెక్టర్‌గా ఉండి 50 వేల ఎకరాలు గుంజుకొని వందలాది మంది రైతుల కుటుంబాల మీద కేసులు పెట్టించాడన్నారు. నిజాం రాజుకు ఖాసీం రజ్వీ ఎలాగో.. కేసీఆర్‌కు వెంకట్రామారెడ్డి అలాగే గులాంగిరి చేసి ప్రజలను ఇబ్బంది పెట్టాడని గుర్తుచేశారు. కేసీఆర్‌కు బువ్వ లేనప్పుడు బుక్కెడు బువ్వ పెట్టిన మదన్‌రెడ్డిని కాదని కోట్లు కొల్లగొట్టిన వ్యక్తికి టికెట్ ఇచ్చారని ఆరోపించారు. బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావు దుబ్బాక ఉప ఎన్నికలో ఎన్నో హామీలు ఇచ్చి ఎగ్గొట్టినందుకు ఓడగొట్టారని వివరించారు. తనను గెలిపిస్తే కేంద్రం నుంచి వేల కోట్లు తెస్తానని చెప్పిన రఘునందన్ ఎన్ని వేల కోట్లు తెచ్చాడో చెప్పాలని సవాల్ విసిరారు. వీరిద్దరికీ ఓట్లేస్తే మురిగిపోయినట్లేనన్న విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని కోరారు. 1980లో మెదక్ ఎంపీగా గెలిచిన ఇందిరాగాంధీ.. ప్రధానమంత్రిగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని రేవంత్‌రెడ్డి గుర్తు చేశారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఇక్కడ అనేక పరిశ్రమలు ఏర్పాటు చేసి, లక్షలాది మందికి ఉపాధి కల్పించారని తెలిపారు. ఆమె మెదక్ ఎంపీగా ఉన్నప్పుడే తుదిశ్వాస విడిచారని విచారం వ్యక్తం చేశారు.

మెదక్‌కు జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చిన ఇందిరమ్మ రుణం తీర్చుకోవాల్సిన తరుణం ఆసన్నమైందన్నారు. గత 25 ఏళ్లుగా బీజేపీ, బీఆర్‌ఎసలను ఇక్కడ గెలిపిస్తే ఒక్క పరిశ్రమను కూడా తేలేదని ఆరోపించారు. కాగా, ప్రచారంలో భాగంగా భువనగిరిలో సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం పర్యటించనున్నారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు.

**అనుకున్నదొక్కటి.. అయ్యిందొక్కటి**
**నామినేషన్ దాఖలు చేయని నీలం మధు**

మెదక్ లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు శనివారం తన నామినేషన్ సమర్పించడానికి అట్టహాసంగా ఏర్పాట్లు చేసుకున్నారు. సీఎం రేవంత్‌రెడ్డితోపాటు మంత్రులు సైతం హాజరయ్యారు. అయితే ప్రణాళికాలోపం కారణంగా మధు నామినేషన్ దాఖలు చేయలేకపోయారు. ఉదయం 11 నుంచి 3 గంటల వరకు నామినేషన్ పత్రాలను స్వీకరిస్తారు. సీఎం రోడ్ షో తర్వాత నామినేషన్ దాఖలు చేయాలని భావించారు. కానీ, ఆయన ఆలస్యంగా రావడంతో రోడ్‌షో పూర్తయ్యేసరికి సమయం మించిపోయింది. ఇప్పటికే ఈ నెల 18న నీలం మధు తరఫున మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ నామినేషన్ దాఖలు చేశారు.

# లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వండి

మొదటి పేజీ తరువాయి...

సుమారు 45 నిమిషాలకు పైగా పలు అంశాలపై చర్చించిన మీదట ఎట్టకేలకు పార్లమెంటు ఎన్నికల్లో కలిసి ప్రయాణించాలని ఆ రెండు పార్టీలు అంగీకారానికి వచ్చాయి. ఈ సందర్భంగా భట్టి మీడియాతో మాట్లాడుతూ తెలంగాణకు సంబంధించి పార్టీ ఆదేశాల మేరకు సీపీఎం కార్యాలయానికి వచ్చానని, ఎన్నికల్లో కలిసి ప్రయాణం చేద్దామని కోరానని చెప్పారు. ఇరు పార్టీల పరంగా అభిప్రాయాలు పంచుకున్నామని చెప్పారు. ఇరు వురి అభిప్రాయాలపై సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ అధిష్టానంతో మాట్లాడి శనివారం ఓ నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. సాధారణ ఎన్నికల్లో కలిసి ప్రయాణించాలని ఇరు పార్టీలు సుహృద్భావ వాతావరణంలో ఓ అంగీకారానికి వచ్చామని అన్నారు. భువనగిరి స్థానంలో మద్దతు ఇమ్మన్న సీపీఎం భువనగిరి స్థానానికి కాంగ్రెస్ మద్దతు ఇవ్వాలని సీపీఎం నాయకులు భట్టిని కోరారు. మిగిలిన 16 స్థానాల్లో తాము మద్దతిస్తామని తెలిపారు. అయితే భువనగిరి స్థానంలో కూడా తమకే మద్దతు ఇవ్వాలని భట్టి కోరారు. అందుకు తాము ఎమ్మెల్సీ లేదా చైర్మన్ పదవులు ఇస్తామని హామీ ఇచ్చారు. భట్టి రావడం హ్యాపీ.కానీ రేవంత్ అలా మాట్లాడకూడదు తమ్మినేని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తమ పార్టీ కార్యాలయానికి రావడం, పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్‌తో కలిసి పనిచేయాలంటూ కోరడం సంతోషకరమని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం చెప్పారు.

ఇది తమ ఆలోచనలకు అనుగుణంగానే ఉందన్నారు. సీట్లు, మద్దతు విషయంలో భట్టితో మాట్లాడామని చెప్పారు. భువనగిరి మినహా మిగతా స్థానాల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతివ్వడానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం కలిసి చర్చించినపుడు తుది నిర్ణయానికి వస్తామన్నారు. కేరళలో సీఎం రేవంత్ రెడ్డి అలా మాట్లాడి ఉండాల్సింది కాదని తమ్మినేని వ్యాఖ్యానించారు

# బీఆర్‌ఎస్ అభ్యర్థి గెలిస్తే.. పార్టీ మారరని చెప్పగలరా?

మొదటి పేజీ తరువాయి...

రాష్ట్రంలో ఆగస్టులో రాజకీయ సంక్షోభం తలెత్తే అవకాశం ఉందని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ అన్నారు. ఎన్నికల తర్వాత రాజకీయ సమీకరణాలు మారబోతున్నాయని చెప్పారు. ఆరు గ్యారెంటీలు అమలు చేయలేక కాంగ్రెస్ ప్రభుత్వం స్వీయ విధ్వంసం దిశగా పయనిస్తోందని తెలిపారు.

**రేవంత్ భాష సీఎం హోదాకు తగదు: డీకే అరుణ**

మహబూబ్‌నగర్ : తనను ఎన్నికల్లో ఎలాగైనా ఓడించాలని సీఎం రేవంత్‌రెడ్డి సహా కాంగ్రెస్ నేతలంతా ముప్పేట దాడి చేస్తున్నారని మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ అన్నారు. మహిళ అన్న ఇంగిత జ్ఞానం లేకుండా నోటికొచ్చినట్లు మాట్లాడుతూ, తనను అవమానానికి గురిచేసేలా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. శనివారం మహబూబ్‌నగర్‌లోని తన నివాసంలో డీకే అరుణ మీడియాతో మాట్లాడారు. పాలమూరులో ఓడిపోతామన్న భయంతో సీఎం ఇప్పటికే ఐదుసార్లు జిల్లాలో బహిరంగ సభలు నిర్వహించారని, అభ్యర్థి నామినేషన్‌కు కూడా హాజరయ్యారని పేర్కొన్నారు. వచ్చిన ప్రతీసారి తనను తిట్టిపోస్తున్నారని, అనరాని మాటలంటున్నారని తెలిపారు. సీఎం వాడే భాష ఇదేనా..? ఆయన ఇంట్లో ఆడవాళ్లు లేరా..? అని ప్రశ్నించారు.

# మరొకసారి నన్ను ఎంపీగా గెలిపించి పార్లమెంటుకు పంపండి...

ఏప్రిల్ 20, నర్సంపేట ప్రజాకలం ప్రతినిది

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మహబూబాబాబ్ పార్లమెంట్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి.మాలోత్ కవిత గెలుపుకు మద్దతుగా దుగ్గొండి మండల పార్టీ కార్యకర్తలతో సన్నాహక సమావేశాన్ని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కేసీఆర్, బిఆర్ఎస్ పార్టీ, నియోజకవర్గ ప్రజలు వీళ్లే నాకు ముఖ్యం.. పదవులు కావు... నియోజకవర్గంలో ప్రతి ఇంటికి నిస్వార్థంగా సేవ చేశాను... దుగ్గొండి మండలంలోని ప్రతి గ్రామానికి సిసి %డ% బిటి రోడ్డు ఇచ్చాను. దుగ్గొండి మండలం ప్రజలు గమనించాలి.. దుగ్గొండి మండల అభివృద్ధి విషయంలో ఎవడు చర్చకు వచ్చిన నేను సిద్ధం... స్థానిక ఎమ్మెల్యే దరఖాస్తు నేడు గిర్నిబావి కూడా దాటడం లేదు... నిన్నటి మీటింగ్ తో ముఖ్యమంత్రికి స్థానిక ఎమ్మెల్యేకు సఖ్యత లేదని నియోజకవర్గ ప్రజలకు తెలిసిపోయింది.. దుగ్గొండి మండల రైతులకు సాగునీరు అందించే %ణదీవీ% 38 ద్వారా ఈ సంవత్సరం సాగునీరు సంపూర్ణంగా రాలేదు.అన్నారు ఒక్కరోజు కూడా స్థానిక ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధి కోసం అధికారులతో సమీక్ష జరపిన దాఖలాలు లేవు. కేవలం నన్ను వ్యక్తిగతంగా దెబ్బకొట్టడానికే రేవూరి - దొంతిలు ఇద్దరు ఒక్కటయ్యారు.. ఇక నేను కూడా నేరుగా రాను.. అడ్డదారిలోనే వస్తాను.. నియోజకవర్గ అభివృద్ధి కోసం, ప్రజల క్షేమం కోసం ఎక్కడిదాకైనా వెళ్తాను... మళ్లీ కేసీఆర్ బిఆర్ఎస్ పార్టీనే ఈ రాష్ట్రానికి దిక్కు... అందుకే బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన మాలోత్ కవిత నే గెలిపించాలని మిమ్మల్ని కోరుతున్నాను... ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత మాట్లాడుతూ... ప్రజలు, మార్పు కావాలి



మార్పు కావాలి అని తమల్ని తామే మోసం చేసుకున్నారు... మహబూబాబాబ్ పార్లమెంట్ లోని ఏ నియోజకవర్గానికి వెళ్లిన నాకు ప్రజల ఆశీర్వాదం ఉంది... అదే నా ధైర్యం, నా బలం..అన్నారు బిఆర్ఎస్ పాలన కంటే ఇంకా మెరుగ్గా కాంగ్రెస్ పాలన ఉంటుందేమో అని ప్రజలు నమ్మి ఓటువేశారు... కానీ ఇప్పుడు రాష్ట్ర ప్రజలు మోసపోయామని భాదపడుతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిన్నటి మానుకోట బహిరంగ సభలోనే తేలిపోయింది కాంగ్రెస్ పని ఖేల్ ఖతం.. దుకాణం బంద్..అని. ప్రజలకు కూడా అర్థమైంది. అభివృద్ధి అంటే బిఆర్ఎస్... బిఆర్ఎస్ అంటే అర్థం అభివృద్ధి... కాబట్టి నర్సంపేట నియోజకవర్గ ప్రజలారా ఆలోచించండి... అభివృద్ధికి పట్టం కట్టి నన్ను భారీ మెజారిటీతో గెలిపించండి.. ఈ కార్యక్రమంలో జెడ్పి వైస్ చైర్మన్, ఎంపిపి, మండల పార్టీ అధ్యక్షులు, జెడ్పిటిసి, ఎంపిటిసిలు, తాజా మాజీ సర్పంచ్ లు, క్లస్టర్ భాద్యులు, గ్రామ పార్టీ భాద్యులు, పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పనిచేసే నాయకుడికి పట్టం కట్టండి

## జగిత్యాలలో పిఎఫ్, పాస్ పోర్ట్ కార్యాలయాల ఏర్పాటు జీవన్ రెడ్డి తోనే సాధ్యం

## అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం - జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ జ్యోతి ఇంటింటా ప్రచారం



జగిత్యాల ఏప్రిల్20 (ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

గత నలభై ఏళ్లుగా ప్రజాజీవితంలో ఉండి జగిత్యాల నియోజవర్గాన్ని అన్నివిధాల అభివృద్ధి చేశాడని నిజామాబాద్ ఎంపీగా జీవన్ రెడ్డి ని గెలిపిస్తే పార్లమెంట్ నియోజకవరర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తాడని, పనిచేసే నాయకుడికి పట్టం కట్టాలని జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ఓటర్లను కోరారు. జగిత్యాల పట్టణంలోని 37వ వార్డులో నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డి గెలుపే లక్ష్య%శీ%గా జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ కాంగ్రెస్ నాయకులతో కలిసి శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ బీడీ కార్మికులకువెయ్యి బీడీలకు 230 రూపాయలు మజూర్ ఉందని దీన్ని రాబోయే రోజుల్లో 300 రూపాయలు చేయడమే లక్ష్యంగా జీవన్ రెడ్డి పెట్టుకున్నారని తెలిపారు. 40 సంవత్సరాలుగా జగిత్యాలలో ప్రాతినిధ్యం వహిస్తున్నా జీవన్ రెడ్డి ఎలా పనిచేస్తారో, ఎలాంటి నాయకుడో ప్రతి ఒక్కరికి తెలుసని ఒక ఫోన్ కాల్ తో ఏ పని అయిన చేయిస్తారనిఅటువంటి నాయకుడిని ఎంపీగా గెలిపించుకుందామని అందుకు మీ ఆశీర్వాదం ఉండాలని విజ్ఞప్తి చేశారు. జగిత్యాలలో పిఎఫ్ ఆఫీస్ లేదని, ఎన్నికల తదుపరి పిఎఫ్ ఆఫీస్ కూడా జగిత్యాలకు తీసుకువచ్చేలా జీవన్ రెడ్డి కృషి చేస్తారని,అలాగే జగిత్యాల జిల్లా కేంద్రం ఏర్పడిన తదుపరి పాస్పోర్ట్ కార్యాలయం లేక పోవడం దురదృష్టకరమని చెబుతూ పాస్పోర్ట్ కార్యాలయం కూడా జీవన్ రెడ్డి చొరవ తీసుకొని ఏర్పాటు చేస్తారని మున్సిపల్ చైర్పర్సన్ జ్యోతి పేర్కొన్నారు. గతంలో ఉన్న ఎంపీలుగా ఉన్న నాయకులు అభివృద్ధి, సంక్షేమం కోసం శ్రద్ధ తీసుకోలేదని ఆమె విమర్శించారు. జగిత్యాల. పట్టణంలో యావర్ రోడ్డు చాలా ప్రధానమైనసమస్య అని ఆనాడు 40 ఫీట్లు ఉన్నయావర్ రోడ్డును 60 ఫీట్లు చేసింది జీవన్ రెడ్డిని చెప్పారు. అలాగే 100 ఫీట్లు చేసేది కూడా జీవన్ రెడ్డి మాత్రమేనని అందుకే ప్రజలంతా ఆశీర్వదించి జీవన్ రెడ్డిని గెలిపించుకోవాలని కోరారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు, నిరుపేదల సమస్యలు పరిష్కారానికి జీవన్ రెడ్డి మనకు తోడుగా ఉంటారని చెబుతూ రాబోయే ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీఎంపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న తాటిపర్తి జీవన్ రెడ్డి ని గెలిపించాలని జ్యోతి ఓటర్లను కోరారు.

# ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు విధులు నిర్వర్తించాలి

## ...య పరిశీలకుడు నింజే



జగిత్యాల ఏప్రిల్20 (ప్రజాకలం జిల్లా ప్రతినిధి): ఎన్నికల అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలని నిజామాబాద్ పార్లమెంటు నియోజక వర్గం వ్యయ పరిశీలకులు డి.ఎం. నింజే అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ లో జిల్లా ఎన్నికల అధికారిణితో కలిసి వివిధ ఎన్నికల విభాగం అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వ్యయ పరిశీలకులు నింజే మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించిన అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించాలని, మాడల్ కోడ్ అమలు పరచాలని అన్నారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు విధులు నిర్వహించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా మాట్లాడుతూ, జిల్లాలో ఎన్నికలకు సంబంధించిన అన్ని టీమ్ లను ఏర్పాటు చేశామని, అధికారులు సిబ్బంది ఎన్నికల విధులు నిర్వహిస్తున్నారని వివరించారు. అనంతరం జిల్లా మానిటరింగ్ సెల్, కంట్రోల్ రూం, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ లను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల, కోరుట్ల ఆర్డీఓ లు మధుసూదన్, ఆనంద్ కుమార్, జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి సత్యనారాయణ, డిప్యూటీ సీఈఓ రఘువరన్, ఇన్ కమ్ టాక్స్ అధికారులు, ఏఈఓ లు, తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ ఎన్నికలు మనకు ఫైనల్ మ్యాచ్ లాంటివి

## - బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే చెత్తబుట్టలో వేసినట్లే

## - శ్రీరాముడు మన అందరికి దేవుడే బిజెపి వాళ్లకే కాదు

## - ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి జిల్లా ప్రతినిధి /రేవల్లి /ఏప్రిల్ 20/ ప్రజా కలం న్యూస్ :

రాబోయే ఎంపీ ఎన్నికలలో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి ప్రవీణ్ కుమార్ కు ఓటు వేస్తే చెత్త బుట్టలలో వేసినట్లేనని.. శ్రీ రాముడు మనందరికీ దేవుడు బిజెపి పార్టీ వారికే మాత్రమే కాదని వనపర్తి జిల్లా ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు.శనివారం రేవల్లి మండలంలోని చెన్నారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన రేవల్లి, గోపాల్పేట రెండు మండలాల కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఎంఎల్ఏ మేఘారెడ్డి పాల్గొని అన్ని గ్రామాల, మండల నాయకులు కార్య కర్తలతో మాట్లాడారు. గ్రామాల వారిగా నిర్వహించిన సమీక్షలో సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొర్రెల పంపిణీ పథకం మోసపూరి తమైనదని ఎవరికైనా ఇంకా డబ్బులు రావాల్సి ఉంటే రెండు మూడు రోజులలో ఇప్పిస్తానని అన్నారు. తొందరలోనే రైతుబంధు అందరికీ జమ చేస్తామని, అదేవిధంగా పెన్షన్ 4000 అందిస్తామని, మహిళా సంఘాలకు 2500 రూపాయలు,3500 ఇండ్ల తో పాటు అన్ని ప్రభుత్వ పథకాలు ప్రజలందరికీ అందే విధంగా చర్యలు చేపడతామని ఆయన అన్నారు.అదే విధంగా చనిపోయిన వారికి అందజేసే ఆర్థిక సహాయం ఎట్టి పరిస్థితుల్లోను ఆపమని కొంతమంది ఆపమని చెప్పినప్పటికీ పట్టించుకోలేదని ప్రజలకు తెలిపారు.గత



పాలకులు రాష్ట్రాన్ని ఎనిమిది లక్షల కోట్ల అప్పు ఊబిలోకి తోసారని అన్ని గ్రామాలలో కమ్యూనిటీ హాల్స్ సగంలో వదిలేసారని మండలం మొత్తానికి 25 డబల్ బెడ్ రూమ్ లు మాత్రమే ఇచ్చారన్నారు. వాటన్నింటిపై ప్రజలను దోచుకుని తిన్నవారితో వాటిని కక్కిస్తామని అన్నారు.బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి ప్రవీణ్ కుమార్ బహుజనుల ఆత్మవిశ్వాసం పై దెబ్బకొట్టి నేడు దొరల గడీలలో దూరాడని అతనికి సరైన సమాధానం చెప్పాలని ప్రజలకు సూచించారు.బిజెపి పార్టీ అక్షింతల పార్టీ అని రాముడు అందరికీ దేవుడని వారు కొత్త రాముడిని తెచ్చినట్లు అతి చేస్తున్నారని అన్నారు.రాబోయే రోజులలో నిజాయితీగా పార్టీ కోసం కష్టపడిన వారికే సర్పంచ్ ఎంపీటీసీ ఎంపీపీ పదవులు దక్కుతాయని పోయిన ఎన్నికలలో నన్ను గెలిపించి సెమీఫైనల్ గెలిచామని వచ్చే ఎన్నికలు ఫైనల్ మ్యాచ్ లాంటివని ప్రజలందరూ మల్లు రవిని 40 వేల భారీ మెజార్టీ అందించాలని వారిని కోరారు.అద్భుతంగా కార్యక్రమం ఏర్పాటు చేసిన చెన్నారం గ్రామస్తులను సమావేశంలో మాట్లాడిన మహిళలను యువకులను నాయకులనుఅభినందించారు.గొల్లపల్లి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి పార్టీ కండువా కప్పి మేఘ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వా నించారు. అనంతరం అన్ని గ్రామాల నాయకులు మాట్లాడి వారి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లారు.ఈ కార్య క్రమంలో ఉమ్మడి మండలం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సత్యశీల రెడ్డి రేవల్లి మండల అధ్యక్షుడు వాడల పర్వతాలు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పర్వతాలు యాదవ్ గోపాల్పేట టౌన్ అధ్యక్షుడు శివన్న ఆర్టిఐ చైర్మన్ వివిధ స్థాయిలలో గల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు చెన్నారం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా మాజీ మంత్రి కొప్పుల జన్మదిన వేడుకలు



పెద్దపల్లి,ఏప్రిల్ 20:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) మాజీ రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి,పెద్దపల్లి పార్లమెంట్ భారాస అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ జన్మదినాన్ని శనివారం పెద్దపల్లి పట్టణంలోని స్ఫూర్తి మానసిక వికలాంగుల కేంద్రంలో ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈశ్వర్ జన్మదినం సందర్భంగా కేక్‌కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి భారాస అభ్యర్థిగా ప్రజల ఆశిస్సులతో అత్యధిక మెజార్టీతో కొప్పుల ఈశ్వర్ గెలుపొందుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. కోప్పులకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపినవారిలో పేరుమండ్ల రవళి,ఎండీ.ఖాదర్,మొగిలి తిరుపతి దర్మల రవి,గడ్డం శ్యామ్,జునేది ఖాన్,శ్రీధర్ పటేల్,పోలవేణి నరేష్,అవుల జయరాజు,సంతోష్,కొంకటి తిరుపతి తదితరులు ఉన్నారు.

### ఎండపల్లి బోరు బావి మోటార్ పంపును

## ప్రారంభించిన ఎంపీటీసీ బషీర్

ఎండపల్లి : ఏప్రిల్ 20 ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ఎండపల్లి



మండల కేంద్రంలో పద్మశాలి కమ్యూనిటీ భవనం దగ్గర కులదైవమైన మార్కండేయ ఆలయం ఆవరణలో గత కొద్ది రోజుల క్రితం ఎంపీటీసీ నిధుల నుండి బోరుబావి వేయడం జరిగింది అందుకుగాను స్థానిక ఎంపిటిసి మహమ్మద్ బషీర్ సొంతంగా దాదాపు 30.000 రూపాయల బోరు మోటర్ ను విరాళంగా కొని ఇవ్వడం జరిగిందిని అందుకుగాను శనివారం రోజున మోటర్ పంపు బిగించి స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో సత్యనారాయణ రావు తుమ్మల రమణారెడ్డి తోడేటి బాల్లింగ్ దేవి రవీందర్ భూసారపు అశోక్ మంతెన లక్ష్మణ్ మేసు రాయలింగు పద్మశాలి సంఘం గ్రామ అధ్యక్షుడు ఆడెపు మల్లేశం ఉపాధ్యక్షులు మంచి కట్ల మల్లయ్య గుర్రం శంకర్ కుసుమ రాజేందర్ సతీష్ సామల చిన్న లచ్చయ్య మంచి కట్ల గౌరయ్య కుసుమ మల్లేష్ శంకర్ మంచి కట్ల సాయి మహేందర్ గుర్రం రాజేశం తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ స్థానిక ఎంపీటీసీ బషీర్ కు కృతజ్ఞతలు తెలిపారు

### డా:రఘు ను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



మెట్ పల్లి, ఏప్రిల్ 20 (ప్రజాకలం ప్రతినిధి) ::నిత్య సాయి హాస్పిటల్, డాక్టర్ రాఘవేంద్రరావు (రఘు) తండ్రి చిట్నేని కిషన్ రావు గురువారం రోజున స్వర్గస్తులయ్యారని తెలుసుకొని వారిని కాంగ్రెస్ నాయకులు జే యన్. వెంకట్, బర్ల సాయన్న శనివారం పరిమర్శించారు బర్ల సాయన్న,తో పాటు వారి వెంట , అల్లాడి ప్రవీణ్, మర్రి పోచయ్య, రామ గౌడ్ ,డాక్టర్ శ్రీనాథ్ గౌడ్ తదితరులు ఉన్నారు.

### కాంగ్రెస్ పార్టీలో చేరిన దళిత నాయకులు



మెట్ పల్లి ఏప్రిల్20(ప్రజాకలం ప్రతినిధి): కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆదర్శవంతమైన అభివృద్ధి పనులకు ఆకర్షితులై శుక్రవారం రోజున అట్లూరి లక్ష్మణ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ సంఘాల రాష్ట్ర కార్యదర్శి నేరెళ్ల శ్రీధర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా మాట్లాడుతూ దళితులను అన్ని రకాలుగా ఆదుకున్నది ఒక కాంగ్రెస్ పార్టీ అని అన్నారు దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని మాట తప్పినాడని అన్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నరసరావు కొమిరెడ్డి కరం, న్యాయవాది, ఆత్మకూరు ఉప సర్పంచ్, అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి నేరెళ్ల శ్రీధర్, ఆత్మకూరు బిఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఉమ్మడి సుధాకర్, నాయకులు చింతల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

### ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో అన్నదానం

మధిర ఏప్రిల్ 20( ప్రజా కలం ప్రతినిధి) సిరిపురం గ్రామ



వాస్తవ్యులు. కీర్తిశేషులు వేమిరెడ్డి సింధురెడ్డి అన్వేష్ రెడ్డి జ్ఞాపకార్థం వారి తల్లిదండ్రులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి లలిత కుమారి ఆర్థిక సహకారంతో ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలోని మతిస్థిమితం కోల్పోయిన వారికి మానసిక వికలాంగులకు మహోన్నతమైన అన్నదానం నిర్వహించారు వారి కుటుంబ సభ్యులు. ఈ సందర్భంగా ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమానికి ఎన్నో విధాలుగా సహాయం అందిస్తూ నిత్యాన్నదాతగా వెలుగొందుతున్న.. సాయి కృష్ణ స్వీట్స్ వైరా రోడ్డు. వారికి మరియు వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి లలిత కుమారి ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమం నిర్వాహకులు దోర్నాల రామకృష్ణ జ్యోతి సుదర్శన్ రత్న భూషిత కృతజ్ఞతలు తెలియజేశారు.

# జీవన్ రెడ్డిని ఎంపీ గా గెలిపించుకొని తీరుతాం

### - కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు అందె మారుతి

మెట్ పల్లి ఏప్రిల్20 (ప్రజాకలం ప్రతినిధి): జీవన్ రెడ్డిని ఎంపీగా గెలిపించుకుని తీరుతామని కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు అందె మారుతీ బాపూజీ అన్నారు ఆయన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి అయినా ప్రస్తుత ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నీ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో లో భారీ మెజార్టీ తో కోరుట్ల నియోజకవర్గం లో అందరి నాయకుల ఐక్యత తో జీవన్ రెడ్డి ని గెలిపిస్తామని అన్నారు.. అహంకార అరవింద్ ను చిత్తు చిత్తు గా ఓడించక పోతే.. నా జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ పదవికి రాజీనామా చేస్తానని మారుతీ అన్నారు. కల్లబొల్లి మాటలు బందు చేసి నీవు కోరుట్ల నియోజకవర్గానికి ఏమి అభివృద్ధి పనులు చేసావు చర్చకు సిద్ధమా ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయలేదని నేను నిరూపిస్తే శాశ్వతంగా రాజకీయాలకు దూరంగా ఉంటావా అరవింద్ అని ధర్మపురి అరవింద్ కు గట్టిగా సవాలు విసిరారు మా కాంగ్రెస్ పార్టీకి ముస్లిం లు మరియు రెడ్డి వర్గం పూర్తి మద్దతు తో నే గెలుస్తున్నామని మారుతీ అన్నారు మా కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జీ జువ్వడి నర్సింగరావు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ డెలిగేట్ కల్వకుంట్ల సుచిత్ రావు కోమిరెడ్డి కరం చంద్. రాష్ట్ర కిషన్ సెల్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి



జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కూన గోవర్ధన్ గార్ల నాయకత్వం లో అతి భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి ని గెలిపించు కుంటామని అందె మారుతీ బాపూజీ చెప్పారు ఒకవేళ జీవన్ రెడ్డి పొరపాటున ఓడిపోతే తన జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తానని బిజెపి పార్టీకి సవాల్ విసిరారు. అవినీతి లో కూరుకు పోయిన బి.ఆర్.ఎస్ మరియు బిజెపి పార్టీల సంగతి తెలుస్తాం అని గట్టి వార్నింగ్ ఇచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు అందె మారుతి బాపూజీ మరియు.. ఇటీవలే కాంగ్రెస్ పార్టీలో చేరినయువ నాయకులు డబ్బా జీవన్ తదితరులు పాల్గొన్నారు..

# డ్రోన్ ఆపరేషన్ కు యూనియన్ బ్యాంక్ చేయూత

### - ఏసీపీ కి లక్ష రూపాయల చేక్కు అందజేసిన పెద్దపల్లి యూనియన్ బ్యాంక్



పెద్దపల్లి,ఏప్రిల్ 20:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) ప్రజల భద్రత,నేరాల నియంత్రణలో భాగంగా పోలీసులు చేస్తున్న కృషికి తమ వంతు సహాయంగా పెద్దపల్లి యూనియన్ బ్యాంక్ ఆర్థిక సహాయం అందజేసినట్లు ఏసీపీ గజ్జి కృష్ణ తెలిపారు. ఆపరేషన్ గరుడ కోసం ఉపయోగించే డ్రోన్ ల కొనుగోలుకు కావాల్సిన ఆర్థికంగా సహాయం అందించడానికి యూనియన్ బ్యాంక్ మేనేజర్ ముందుకు రావడంతో ఏసీపీ రారిని అభినందించారు. శనివారం పెద్దపల్లి ఏసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పెద్దపల్లి యూనియన్ బ్యాంక్ మేనేజర్ పెద్దపల్లి ఏసీపీ కృష్ణకు లక్ష రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఏసీపీ కృష్ణ మాట్లాడుతూ అసాంఘీక శక్తుల నిర్మూలనకు,నేరాల నియంత్రణ,ప్రజల భద్రత,లా అండ్ ఆర్డర్ దృష్ట్యా ప్రయోగాత్మకంగా పెద్దపల్లిలో ఆపరేషన్ గరుడ సేవలు రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీనివాస్ ప్రారంభించారని తెలిపారు. విధినిర్వహణలో కొన్ని సందర్భాలలో ప్రత్యేక నిఘా పెట్టడం ఇబ్బందిగా ఉన్న నేపథ్యంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని డ్రోన్ ద్వారా ఏరియల్ సర్వే చేయాలనే ఉద్దేశ్యంతో ఆపరేషన్ గరుడ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక పట్టణాన్ని తక్కువ సమయంలో పూర్తి స్థాయిలో డ్రోన్ ద్వారా పర్యవేక్షించడం సాధ్యం అవుతుందని తెలిపారు. ఎవరైనా గొడవలకు దిగినా చట్టవ్యతిరేకమైన చర్యలకు పాల్పడిన వీడియోలు,ఫోటోల ఆధారాలతో కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఆపరేషన్ గరుడ కోసం ఉపయోగించే డ్రోన్ కొనుగోలుకు కావాల్సిన ఆర్థికంగా సహాయం అందించడానికి పెద్దపల్లి యూనియన్ బ్యాంక్ మేనేజర్ ముందుకు రావడంతో ఏసీపీ అభినందించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సీఐ రాసూరి కృష్ణ,సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి,ట్రాఫిక్ సీఐ సత్యనారాయణ,ఎస్సైలు లక్ష్మణ్ రావు,మల్లేష్,యూనియన్ బ్యాంక్ మేనేజర్ పాల్గొన్నారు.

### ఘనంగా ముగిసిన ఫైర్ వారోత్సవాలుఅగ్ని ప్రమాదాల నివారణ పై

## అవగాహన కార్యక్రమాల నిర్వహణ

మధిర ఏప్రిల్ 20( ప్రజా కలం ప్రతినిధి ) మధిర మున్సిపాలిటీ పరిధిలోని ఎంప్లాయిస్ కాలనీ నందుగల ఫైర్ స్టేషన్ సిబ్బంది ఆధ్వర్యంలో అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహించడం జరిగిందని ఇన్చార్జ్ ఫైర్ ఆఫీసర్ బండారు రాంబాబు తెలియజేశారు. ఈ వారోత్సవాల్లో భాగంగా పట్టణంలోని వివిధ రద్దీకూడళ్ళలో ప్రజలకు అగ్ని ప్రమాదాల నివారణ పై అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా ఫైర్ సిబ్బంది అగ్ని ప్రమాదాల సమయంలోనే కాకుండా ప్రకృతి విపత్తుల సమయంలో , రోడ్ ప్రమాదాల, జల ప్రమాదాల సమయంలో కూడా సేవలు వినియోగించుకోవచ్చు అని తెలిపారు. కావున అత్యవసర పరిస్థితుల్లో సిబ్బంది యొక్క సేవలు వినియోగించుకోవాల్సిందిగా ఇంచార్జ్ ఫైర్ ఆఫీసర్ బండారు రాంబాబు కోరారు. ఫైర్ వారోత్సవాలను పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఫైర్ వారోత్సవాల ముగింపు సమావేశానికి



మధిర డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, సిబ్బంది హాజరై ఫైర్ సిబ్బంది సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది బి నాగేశ్వరరావు, బి అనంతరామిరెడ్డి,బి భాస్కర్, ఎం సతీష్, టీ మోహన్, కె చెన్నారావు జి శ్రీను, కృష్ణ ప్రసాద్, రాంప్రసాద్, సర్వేశ్వరరావులతో పాటు ఎంప్లాయిస్ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## వాడ వాడ లో నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి భరత్ ప్రసాద్ ను గెలిపించాలని ప్రచారం



వనపర్తి జిల్లా ప్రతినిధి /గోపాల్ పేట /ఏప్రిల్ 20/ప్రజా కలం న్యూస్ : శనివారం గోపాల్ మండల కేంద్రంలో బిజెపి అభ్యర్థి భరత్ ప్రసాద్ పార్లమెంట్ అభ్యర్థికి మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం ఈ ప్రజల కార్యక్రమం ఈ ప్రచార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామన్నగారి వెంకటేశ్వర్ రెడ్డి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మరియు గోపాల్పేట మండల ఇన్చార్జి విచ్చేసి ప్రజలకు నరేంద్ర మోడీ యొక్క సంక్షేమ పథకాలు దీర్ఘకాలిక సంస్కరణలు గ్రామాల అభివృద్ధి జరిగిందంటే నరేంద్ర మోడీకి సాధ్యమైందని నరేంద్ర మోడీ పరిపాలన దేశవ్యాప్తంగా సుభిక్షంగా సురక్షితంగా అవినీతి లేని పరిపాలన కొనసాగుతుంది కాబట్టి మూడోసారి ప్రధానమంత్రిని మోడీ ని చేయాలంటే మన నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి భరత్ ప్రసాద్ ను గెలిపించి నరేంద్ర మోడీ కి పార్లమెంట్ కు పంపాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ ఈ రాష్ట్రంలో ఇచ్చిన హామీలు నెరవేర్చక పోవడం ఇంతవరకు రైతు బంధును పూర్తిస్థాయిలో వేయకపోవడం దురదృష్టకరం ఏకకాలంలో రుణమాఫీ రెండు లక్షలు చేయకపోవడం. రైతులకు ఇబ్బంది పెట్టడం జరిగింది ఆరు గ్యారెంటీలు అమలు కాకపోవడం కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని అదేవిధంగా ప్రపంచ దేశాల్లో నరేంద్ర మోడీ ఆదర భిమానాలు చురగొన్నారు. అదేవిధంగా దేశ కీర్తి ప్రతిష్టలు ఆర్థిక వ్యవస్థ బలపడింది దేశ ప్రజలందరినీ కాపాడిన బాధ్యత నరేంద్ర మోడీ నాటి నుంచి నేటి వరకు ఉచిత బియ్యం ఇవ్వడం జరుగు తుంది గ్రామాల్లో వైకుంఠ ధామాలు సీసీ రోడ్లు డ్రైన్లు ఎల్ఈడి లైట్లు రైతులు వేదికల నిర్మాణం అన్ని నరేంద్ర మోడీ పంపించిన 15 ఫైనాన్స్ నిధులు సర్పంచులకు నేరుగా అకౌంట్లో డబ్బులు వేయడం జరిగింది. అభివృద్ధి జరిగిందంటే నరేంద్ర మోడీ యొక్క పరిపాలనని సందర్భంగా తెలియజేస్తున్నాం కాబట్టి నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి భరత్ ప్రసాద్ ని తప్పకుండా గెలిపించాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది కమల పువ్వు గుర్తుకు ఓటు వేసి వేయించాలని ప్రజలను కోరడం జరిగింది. ఇక దేశంలో కాంగ్రెస్ నైతిక హక్కు లేదు టిఆర్ఎస్ అవినీతిమయం అయింది కాబట్టే రాష్ట్రంలో తిరస్క రించారు కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలు లకు ఈసారి ఎన్నికల్లో ఓటు వేసే పరిస్థితి లేదు ఎందుకంటే నరేంద్ర మోడీ యొక్క పరిపాలన బాగుందని ప్రజలను కాపాడుతాడని ఏ గ్రామానికి వెళ్లిన అపూర్వ స్పందన ఉందని తెలియ జేస్తున్నాం ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు అరవింద్ రెడ్డి , కృష్ణ, అనురాగ్ శివ, మల్లికార్జున్, నరేందర్ రెడ్డి, తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు..

## అంబేద్కర్ సంఘం ప్రజా సంఘాల జేఏసీకి సన్నీ రాజీనామా

### - చైర్మన్ గజ్జెల కాంతంకు సురేందర్ సన్నీ లేఖ

పెద్దపల్లి,ఏప్రిల్20:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం,తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీకి రాజీనామా చేస్తున్నట్లు బొంకూరి సురేందర్ సన్నీ ప్రకటించారు. శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో సన్నీ మాట్లాడుతూ ఇప్పటికే రాజీనామా లేఖను ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ గజ్జెల కాంతంకు పంపించి ఆమోదించాలని కోరినట్లు తెలిపారు. 2001 నుంచి దళితుల సమస్యలపై ఉద్యమించానని,తెలంగాణ ఉద్యమంలోనూ జేఏసీలో కీలకపాత్ర పోషించినట్లు వివరించారు. వ్యక్తిగత కారణాలతోనే రాజీనామా నిర్ణయం తీసుకున్నానని,ఇన్నాళ్లు తనకు సహకరించిన



నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మాదిగలు చట్టసభల్లోకి రాకుండా కుట్ర జరుగుతుందని,ఇక నుంచి మాదిగ జాతి యువతను చైతన్య పరిచి రాజ్యాధికారం కోసం మాదిగ శక్తి ద్వారానే కార్యక్రమాలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

## విద్యార్థులలో మానవ విలువలు, నైతికతను పెంచుటకు కృషి చేస్తున్న ఉపాధ్యాయురాలు



రాయికల్,ఏప్రిల్ 20(ప్రజాకలం ప్రతినిధి) ప్రతి శనివారం పాఠశాలలో నిర్వహించే వినూత్న కార్యక్రమాల నిర్వహణలో భాగంగా శనివారం రోజు విద్యార్థులకు పని అనుభవం,శ్రమ విలువ,మానసిక,శారీరక అంశాలు మరియు నైతిక విలువల పెంపునకై గడికోట ప్రాథమిక పాఠశాలలో వివిధ రంగాలకు చెందిన వ్యక్తులకు సన్మానం చేయడం జరిగింది. కరోనా సమయం నుండి గ్రామంలో అనేక విధాలుగా సేవలు చేస్తూ గ్రామ అభివృద్ధికి తోడ్పడుతున్న గ్రామపంచాయతీ సిబ్బంది,సెక్రటరీ,పిహెచ్సి డాక్టర్,ఆశా వర్కర్స్, అంగన్వాడి టీచర్లు, ఆయాలు, కారో బార్,పాఠశాల మధ్యాహ్న భోజన కార్మికులు మొదలైన వారికి జ్యూట్ బ్యాగులు మరియు శాలువాలతో సన్మానించడం జరిగింది. హెడ్మాస్టర్ భాగ్యలక్ష్మి నరేందర్ మాట్లాడుతూ విద్యార్థులలో శ్రమ విలువ తెలియజెప్పడం, కార్మికులందరినీ గౌరవించే మానసిక దృక్పథం పెంపొందించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం గా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ డాక్టర్ మౌనిక, ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు,గ్రామ సెక్రెటరీ శేఖర్,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### సాంబరెడ్డి గారు మా గెలుపుకు

## సహకారం అందించండి

మధిర ఏప్రిల్ 20 ( ప్రజా కలం ప్రతినిధి ) మధిర సాక్షి ఆర్సి ఇంచార్జి అట్లూరి సాంబిరెడ్డిని కోరిన తిరువూరు వైసిపి అభ్యర్థి నల్లగట్ల స్వామిదాస్ తిరువూరులో వైసిపి గెలుపు కోసం ఏం చేయాలో సూచనలు సలహాలను కోరిన స్వామి దాసు జగన్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను



ముమ్మరంగా ప్రచారం చేయాలని సూచనలు చేసిన సాంబిరెడ్డి మధిరలో సాక్షి పత్రిక ఆర్సీ ఇన్చార్జిగా పనిచేస్తున్న అట్లూరి సాంబిరెడ్డిని సాంబిరెడ్డి సొంత గ్రామమైన గంపలగూడెం మండలం కనుమూరు గ్రామంలో వైఎస్ఆర్సిపి తిరువూరు అభ్యర్థి నల్లగట్ల స్వామిదాసు కలిశారు. ఈ సందర్భంగా తిరువూరులో వైసిపి గెలుపు కోసం తీసుకోవలసిన చర్యలపై వారు చర్చించారు. తిరువూరు నియోజకవర్గం వైసీపీకి కంచుకోట. పోల్ మేనేజ్మెంట్ చేసుకొని జగన్ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను సోషల్ మీడియా ద్వారా విపరీతంగా ప్రచారం చేసి ముందుకు వెళితే భారీ మెజార్టీతో గెలుపొందడం జరుగుతుందని సాంబి రెడ్డి వివరించారు.

### బంధం శ్రీనివాసరావు కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు



మధిర ఏప్రిల్ 20( ప్రజా కలం ప్రతినిధి ) మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు సతీమణి అకాల మరణం పొందగా వారి మృతదేహానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డా.కోట రాంబాబు నివాళులు అర్పించారు. వారి మృతికి గల వివరాలు అడిగి తెలుసుకొని కుటుంబాన్ని ఓదార్చారు. వారి అకస్మిక మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు రాంబాబు వెంట బోనకల్ మాజీ సర్పంచ్ భూక్యా సైదా నాయక్, రజక సెల్ కన్వీనర్ తమ్మారపు బ్రహ్మయ్య, బోయినపల్లి మురళీ, బంధం తిరుపతిరావు, రాములు నాయక్ తదితరులు ఉన్నారు.

## బాల్య మిత్రుడు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

ఏప్రిల్ 20 ప్రజాకలం ప్రతినిది:(వరంగల్/రాయపర్తి) వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రానికి చెందిన మచ్చ కుమార్ కుమారుడు (మచ్చ రాజు)



గుండెపోటుతో మరణించగా ఆ విషయం తెలుసుకున్న బాల్యమిత్రులు మచ్చ కుమార్ దగ్గరికి స్పందించి వారి ఇంటి వద్దకు అందరూ విచ్చేసి ఆ కుటుంబానికి బాల్య స్నేహితులందరూ అండగా నిలిచి కుటుంబ సభ్యుల స్థితిగతులు తెలుసుకుని 40 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సహాయం అందజేసిన వారిలో ముద్రబోయిన సుధాకర్ ఎండి అక్బర్ ఎండి హుస్సేన్ అమర్నాథ్ ల్యాతాకుల శ్రీనివాస్ రెడ్డి అయితే లక్ష్మణ్ జంపాల మధు చిక్కొండ రవీందర్ సిరికొండ రాజిరెడ్డి గూడ రాజిరెడ్డి గట్టుమల్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## మార్నింగ్ వాక్ లో పాల్గొన్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్



వనపర్తి జిల్లా ప్రతినిధి/ ఏప్రిల్ 20 / ప్రజా కలం న్యూస్ : బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ వనపర్తి పట్టణంలో శనివారం మార్నింగ్ వాక్ లో పాల్గొన్నారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానం, ఎకో పార్క్ లో మార్నింగ్ వాక్ లో పాల్గొన్న ఆయన వాకర్స్ తో మాట్లాడి, వారితో కొద్దిసేపు షటిల్,క్రికెట్ ఆడారు. అనంతరం మర్రికుంట సంతలో వ్యాపారస్తులను కలిసి క్రయ,విక్రయాలను అడిగి తెలుసుకుని వారి సాధక బాధకలను విన్నారు.మార్కెట్ యార్డ్ లో హమాలీలతో కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.స్థానికులతో కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి స్వగృహంలో అల్పాహారం చేశారు. ఆయనతోపాటు మార్నింగ్ వాక్ లో పార్టీ వనపర్తి జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, నాగర్ కర్నూల్ పార్లమెంట్ మీడియా ఇంచార్జి అభిలాష్ రావు, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,పట్టణ అధ్యక్షులు రమేష్ గౌడ్, ఎస్టీసెల్ నాయకులు జాత్రు నాయక్,చంద్రశేఖర్ నాయక్,మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, కౌన్సిలర్లు నాగన్న యాదవ్,బండారు కృష్ణ,పరంజ్యోతి,కంచే తిరుమల్,ద్యావర్ల నరసింహ, పసుల బాలకిష్టయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఆదివారం వనపర్తి నియోజకవర్గంలో బిజెపి ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్ ఎన్నికల ప్రచారం

వనపర్తి జిల్లా ప్రతినిధి / గోపాల్పేట్ / ఏప్రిల్ 20 / ప్రజా కలం న్యూస్ : ఆదివారం వనపర్తి నియోజ కవర్గంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ ఆధ్వర్యంలో బిజెపి ఎంపీ అభ్యర్థి పోతు గంటి భరత్ ప్రసాద్ ప్రచారంలో పాల్గొంటారని జిల్లా అధికార ప్రతినిధి మీడియా ఇన్చార్జి పెద్దిరాజు పేర్కొన్నారు. మొదటగా రేపు ఉదయం గోపాల్పేట మండలం బుద్ధారం గ్రామంలో ఇంటింటి ప్రచారం ప్రారంభించి బుద్దారం, ఏదుల గ్రామాలలో కార్నర్ మీటింగులో పాల్గొంటారని .మధ్యాహ్నం పెద్దమందడి మండల కేంద్రంలో బైక్ ర్యాలీ, విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం అనంతరం పాత్రికేయ మిత్రుల తో కలిసి లంచ్ ప్రెస్ మీట్ లో పాల్గొననున్నారు.సాయంత్రం 4గంకు ఖిల్లా ఘనపూర్ మండల కేంద్రంలో భారీ బైక్ ర్యాలీ అనంతరం ఖిల్లా ఘనపూర్ బస్టాండ్ చౌరస్తా, సోలిపూర్, బలిజపల్లి %డ% జంగమయ్యపల్లి మరియు చిమనగుంటపల్లి చౌరస్తాలలో చివరగా వనపర్తి పట్టణంలో రాంనగర్ కాలనీలో జరిగే కార్నర్ మీటింగులో పాల్గొంటారని పేర్కొన్నారు. రేపు నిర్వహించబోయే ఇంటింటి ప్రచారం చౌరస్తాలలో నిర్వహించే కార్నర్ మీటింగు లకు బూత్ కమిటీ అధ్యక్షులు కమిటీ సభ్యులు మండల జిల్లా రాష్ట్ర మరియు వివిధ మోర్చా ల నాయకులు తప్పనిసరిగా పాల్గొనాలని అదేవిధంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అభిమానులు బిజెపి పార్టీ సానుభూతిపరులు యువతి యువకులు నిరుద్యోగులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని పేర్కొన్నారు.

## బైకును ఢీ కొట్టిన టూరిస్ట్ బస్సు.. తండ్రి కొడుకులు మృతి



ఏప్రిల్ 20, ప్రజాకలం ప్రతినిధి (మహబూబాద్/ చిన్న గూడూరు) మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం బొడ్లాడ స్టేజీ దగ్గర ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఖమ్మం-వరంగల్ ప్రధాన రహదారిపై బైక్ ను బస్సు ఢీ కొనడంతో, తండ్రి కొడుకు అక్కడికక్కడే మృతి చెందారు. బైక్ ను కొంతదూరం లాక్కెళ్లడంతో ఛిద్రమైన మృతదేహాలు. ఘటన స్థలానికి చేరుకున్న తొర్రూరు పోలీసులు మృతులు చిన్నగూడూరు మండలం గుండంరాజుపల్లి గ్రామానికి చెందిన జక్కుల హరీష్ ( 32 ) అతని కొడుకు ( 7 ) గా గుర్తించారు.

## సల్మాన్ కుటుంబానికి పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు

ఏప్రిల్ 20,కొత్తగూడ మండలం ప్రజాకలం కొత్తగూడ మండల లో ఎస్.కె సల్మాన్ పాషా టి డబ్ల్యూ ఐజేయు మండల అధ్యక్షులు వారి తాత యాకూబ్ పాషా గత



నెల రోజులుగా రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రత ఎండలు ఎక్కువ కావడంతో అస్వస్థతకు గురై వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ.. గుండెపోతుతో తుది శ్వాస విడిచారు వారి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు వజ్జ సారయ్య, చల్ల నారాయణరెడ్డి టిపీసీసీ రాష్ట్ర నాయకులు లావణ్య వెంకన్న జిల్లా నాయకులు బానోత్ రూప్ సింగ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఈక నరేష్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా టౌన్ తదితరులు నివాళులర్పించారు తధానంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి సానుభూతి తెలిపారు..

## మజ్జిగ జైపాల్ ఆధ్వర్యంలో బిజెపిలోకి చేరికలు

ఏప్రిల్ 20 (హన్మకొండ/ఐనవోలు)ప్రజాకలం ప్రతినిధి వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఐనవోలు మండలం లోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు బీజేపీ ఐనవోలు మండల ఇంచార్జి మజ్జిగ జయపాల్ ఆధ్వర్యంలో శనివారం బీజేపీలో చేరారు. బీజేపీ వరంగల్ ఎంపీ అభ్యర్థి ఆరూరి రమేష్ వారికి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. పార్టీ లో చేరిన వారిలో రాజరాపు సాయి సంపత్ యాదవ్, రాజరపు గణేష్ యాదవ్, రాజారాపు సమ్మయ్య యాదవ్, రజారాపు శేఖర్ యాదవ్, రజారాపు కుమార్ యాదవ్, రాజరాపు నాగరాజు యాదవ్ ఉన్నారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ కన్వీనర్ ముత్తిరెడ్డి కేశవరెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల్లి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు



# తుమ్మల పై దాడి కుట్ర దద్దమ్మ ల పిరికి చర్య

### దర్యాప్తు చేయాలనీ కాంగ్రెస్ నాయకుల డిమాండ్

మధిర ఏప్రిల్ 20 (ప్రజాకలం ప్రతినిధి) రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం దమ్ము లేని దద్దమ్మ లే భౌతిక దాడులకు పాల్పడతారు అని తుమ్మల నాగేశ్వరరావు పై దాడి కుట్ర దద్దమ్మల పిరికి చర్య అని సీనియర్ నేత తుమ్మల ముఖ్య అనుచరు లు పుత్తుంబాక శ్రీకృష్ణ ప్రసాద్, మాదాల రామారావు మొండితోక సుధాకర్, చెరుకూరి నాగార్జున, న్యాయవాది చావాలి రామరాజు, ఎర్రగుంట రమేష్, కోమటిడీ శ్రీనివాసరావు,లు విమర్శించారు విలువైన సిద్ధాంతాలకు నీతి నిజాయితీలకు తుమ్మల నాగేశ్వరరావు మారుపేరు అన్నారు అపర భగీరధుడు ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రదాత రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర పై జరిగిన ఎన్నికల సమయంలో దాడి కుట్రకు ప్లాన్ చేయటం ప్రజాస్వామ్యంలో సరైంది కాదన్నారు దాడికి కుట్ర చేసిన శక్తులపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలనీ వారు కోరారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లాలో అత్యధిక మెజారిటీతో గెలిచి ముగ్గురు మహా



నాయకులు మంత్రి పదవులు చేపట్టారని వారి నాయకత్వంలో జిల్లా సర్వతో ముఖాభివృద్ధి చెందుతుందని వారు తెలిపారు కానీ ఫోన్ ట్యాపింగులతో అత్యున్నత రాజకీయ నాయకుల విలువైన జీవితాలను తెలుసుకోవడం మరియు వారిని అంతం చేయాలని కుట్రలు చేయటం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని వారు తెలియజేశారు ప్రభుత్వం ఈ విషయంపై విచారణ జరిపి ఏ స్థాయి వ్యక్తులపైనైనా చర్య తీసుకోవాలని కోరారు

## ఘనంగా టి.డి.పి అధినేత జన్మదిన వేడుకలు



మధిర ఏప్రిల్ 20 ( ప్రజా కలం ప్రతినిధి ) మధిర నియ్జెజకవర్గ కేంద్రంలో పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా. చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను నాయకులు,శ్రేణులు ఘనంగా నిర్వహించారు.ముందుగా వెంకటేశ్వరస్వామి దేవాలయంలో పూజలు జరిపిన తర్వాత నియ్జెజవర్గ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు మల్లాది.హనుమంతరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చేకూరి.శేఖర్ బాబు స్వర్గీయ ఎన్.టి.ఆర్ కు నివాళి అర్పించి కేక్ కట్ చేసి అధినేత చంద్రబాబుకు పార్టీ నాయకులు,శ్రేణులతో కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మధిర లక్ష్మీపద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి దేవాలయం వద్ద చేకూరి.శేఖర్ బాబు దాతగా పేదలకు అన్నదాన కార్యక్రమం జరిపారు,పార్టీ కార్యాలయం వద్ద మల్లాది.హనుమంతరావు వితరణతో పార్టీ శ్రేణులకు బోజనాలు ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు వంగాల. రామకోటి,రాష్ట్ర మహిళా నాయకురాలు మేడేపల్లి.రాణి,మండల అధ్యక్షుడు మార్నీడి.పుల్లారావు,కౌన్సిలర్లు వంకాయలపాటి. వెంకటనాగేశ్వరరావు, వీరమాచినేని.నాగసులోచన,పట్టణ కార్యదర్శి చెరుకూరి.కృష్ణారావు,పరిమి. బెంజిమెన్,తెలుగు యువత యలమంచలి.శివ,ఐ.టి.డి.పి అనుమ్నెలు.సతీష్, మండల నాయకులు ధేవభక్తుని.వెంకట్,మాదల. నర్సింహా రావు,పట్టణ నాయకులు గడ్డం.రమేష్,వేల్పుల. కొండ,మైనీడి.జగన్,కర్నాటి.వీరభద్రరావు,దుగ్గినేని.రాజశేఖర్ ,ప్రత్తిపాటి.కృష్ణారావు,చావా.అప్పారావు,గద్దల.ప్రకాశరావు,చేకూరి.రవి,వాసిరెడ్డి.నాగేశ్వరరావు,చావా. జివాజీ, చెన్నం.స్వామి,చావా.రాము,వ నమా.సత్యం, వట్టికొండ. మ్నెహనరావు, మేడా.వెంకటేశ్వరావు,కోనేరు.రాణి,వినుకొండ.కృష్ణమూర్తి,అంగడాల.గోపి,పార్వతి,నిడమానూరి.శాయ్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాల ఎంట్రన్స్ టెస్ట్ లో సెయింట్ థెరిస్సా విద్యార్థుల ప్రభజనం

నెక్కొండ ఏప్రిల్ 20 (ప్రజా కలం) వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని విద్యార్థి సర్వతోముఖాభివృద్ధికి పాటుపడుతున్న సెయింట్ థెరిస్సా హైస్కూల్ యాజమాన్యం గత ఐదు సంవత్సరాలుగా 4వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు ట్రైస్ (తెలంగాణ వెల్ఫేర్ అసోసియేషన్ స్కూల్) లో విద్యార్థులకు శిక్షణ తరగతులను కోచింగ్ ఏర్పాటు చేసి పాఠశాల విద్యా అందించడంతోపాటు వివిధ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు సబ్జెక్టుల వారీగా శిక్షణ ఇప్పించి ర్యాంకు తెప్పించడంలో నిష్ణాతులుగా మారిన సెయింట్ థెరిస్సా హై స్కూల్ విద్యార్థుల యొక్క సర్వతో అభివృద్ధితోపాటు తల్లిదండ్రుల యొక్క సహకారంతోటి విద్యార్థులకు గత ఐదు సంవత్సరాలుగా పాఠశాల విద్యను పూర్తిస్థాయిలో అందించడంతోపాటు గవర్నమెంట్ సెక్టార్ లోని గురుకుల పాఠశాలలో ర్యాంకు సాధించినటువంటి ఘనత సెయింట్ థెరిస్సా యాజమాన్యందే కరస్పాండెంట్ ప్రిన్సిపల్ చల్లా యాకుబ్ రెడ్డి చల్లా మమతా రెడ్డి లు పాఠశాల స్థాయినించే విద్యార్థి యొక్క సర్వతో ముఖాభివృద్ధి కృషి చేస్తూ అన్ని రంగాలలో ముందుంటూ నెక్కొండ మండల కేంద్రంలో అత్యాధునికమైనటువంటి (డిజి) స్మార్ట్ క్లాస్ లతో కూడినటువంటి ఇంగ్లీష్ మీడియం కోచింగ్ సెంటర్



అకాడమిక్స్ ని అందిస్తున్నటువంటి నెక్కొండలోని ఏకైక విద్యా సంస్థ సెయింట్ థెరిసా హై స్కూల్ ,పాఠశాలలో గురుకుల విద్యార్థులకు నిష్ణాతులైనటువంటి విద్యా%బ% అందించడంతోపాటు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు శిక్షణ ఇవ్వడం జరిగింది. 35 మంది విద్యార్థులు కోచింగ్ క్లాస్సెస్లో ఉండగా అందులో ర్యాంకు సాధించిన విద్యార్థులు 28 మంది ,విద్యార్థిని విద్యార్థులకు కోచింగ్ అందించినటువంటి ఉపాధ్యాయునిలు పి,అనిత తెలుగు, డి, రమ్య మ్యాస్, ఈ, ప్రశాంతి ఇంగ్లీష్ ,యు, లావణ్య ,మెంటల్ ఎబిలిటీ ,ఎం వరలక్ష్మి ఈ వీ ఎస్ , అదేవిధంగా పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ఎం, దేవేందర్, రమేష్ ,సుధాకర్ లావణ్య ,శ్రీనివాస్, శ్రీకాంత్ లు ఉపాధ్యాయులు ఉన్నారు.

# మాదిగలకు రెండు పార్లమెంటు స్థానాలు కేటాయించాలి

### - మాదిగలకు కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేస్తుంది

### - ఎమ్మెస్పీ జిల్లా జిల్లా కార్యదర్శి ఇంచార్జి బొక్కల నారాయణ

ఏప్రిల్ 20 (హన్మకొండ/ఐనవోలు) ప్రజా కలం ప్రతినిధి అయినవోలు మండల కేంద్రంలో శనివారం ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సింగారపు చంద్రమౌళి మాదిగ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా బొక్కల నారాయణ మాదిగ (ఎమ్మార్పీఎస్) ఎంఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి, పార్లమెంటరీ నియోజకవర్గ కోఆర్డినేటర్ పాల్గొని



మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు పార్లమెంట్ స్థానాలను కేటాయించకపోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్లమెంట్ రెండు స్థానాలను కేటాయించవలసిందిగా డిమాండ్ చేస్తున్నాం ఒకవేళ కేటాయించకపోతే మాదిగలను ఉనికిని అనగదొక్కాలని చూస్తే ఓటు ద్వారా మాదిగల ఉగ్రరూపాన్ని చవి చూడవలసి వస్తది అని హెచ్చరిస్తున్నాం. మొదటి నుండి కాంగ్రెసు మాదిగల ఓట్లతోనే పైకి వచ్చి నాయకులుగా ఎదిగి మాదిగలనే అణిచివేయాలని చూస్తే మా కోపాగ్నికి బలి కాక తప్పదని మాదిగ జాతికి ఉద్యమాలు చేయడం కొత్త కాదు కూడు లేకుండా పోరాటాలు చేసి ఉన్నవాళ్ళము మాతో పెట్టుకునే ఏ నాయకుడు బతికి బట్ట కట్టలేదని హెచ్చరించారు. వెంటనే తన అభిప్రాయాలను మార్చుకొని మాదిగలకు రెండు పార్లమెంట్ సీట్లు కేటాయించవలసిందిగా హెచ్చరిస్తున్నాం పార్లమెంటరీ స్థాయి సదస్సు అమిత్ గార్డెన్ హసన్పర్తి అంబాల రోడ్ కిడ్స్ కాలేజ్ దగ్గర జరిగే సమావేశంలో కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బడుగు బలహీన వర్గాల అగ్రకుల పేదల అణగారిన బిడ్డల ఆశాజ్యోతి మందకృష్ణ మాదిగ హాజరై మాట్లాడగలరు కావున నియోజకవర్గం లో ఉన్నటువంటి ఎమ్మార్పీఎస్పీ అనుబంధ సంఘాలు మరియు అభిమాన కార్యకర్తలు నాయకులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు బరిగల వెంకన్న మాదిగ చింత అశోక్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సీనియర్ నాయకులు రమేష్ మాదిగ అనిల్ మాదిగ సునీల్ మాదిగ గద్దల రవి మాదిగ కైలాసం మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాను నియంత్రించలేకపోతున్న పోలీస్ శాఖ



మధిర ఏప్రిల్ 20( ప్రజా కలం ప్రతినిధి ) మధిరలో అక్రమ ఇసుక రవాణాను అరికట్టే నాధుడే లేడా ప్రతిరోజు ఎన్నో ట్రాక్టర్లలో అక్రమ ఇసుక రవాణా అవుతున్న పట్టుకునేది ఒక ట్రాక్టరే వారానికో పది రోజులకో పోలీసు అధికారులు ఒక అక్రమ ఇసుక ట్రాక్టర్ ని పట్టుకొని అక్రమ ఇసుకను పట్టుకున్నమని మీడియాకు తెలుపుతున్నారు మధిర పట్టణంలో అక్రమ ఇసుక రవాణాలు నియంత్రించలేకపోతున్న మధిర పోలీస్ శాఖ అధికారులు సిబ్బంది. ప్రతిరోజు పదుల సంఖ్యలో టాక్టర్ లపై అక్రమ ఇసుక రవాణా రాత్రి పగలు తేడా లేకుండా రవాణా జరుగుతున్నప్పటికీ కఠినమైన శిక్షలు తీసుకోకపోవడం వలన ఇసుక మాఫియా నిర్వాహకులకు ఇష్టానురాజ్యంగా అక్రమ ఇసుక రవాణా చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. కొన్నిసార్లు పోలీస్ సిబ్బంది ఇసుక ట్రాక్టర్లు పట్టుకున్న ట్రాక్టర్ కు సంబంధించిన వివరాలు యజమాని వివరాలు డ్రైవర్ వివరాలు మీడియా సిబ్బందికి తెలపకపోవడం గమనార్హం. ఏదైనాప్పటికీ అక్రమ ఇసుక రవాణాకు అధికారుల అండ దండలు ఉన్నాయని మధిర పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు.

## సకోర అభియాన్ ను జయప్రదం చేద్దాం : ఏబీవీపీ-ఎస్ ఎఫ్ డి

వనపర్తి జిల్లా ప్రతినిధి /ఏప్రిల్ 20/ప్రజా కలం న్యూస్ :స్టూడెంట్స్ ఫర్ డెవలప్మెంట్ ఏ బి వి పి - ఎస్ ఎఫ్ డి ఆధ్వర్యంలో సకో రా అభియాన్ కార్యక్రమం



నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రాంత ప్రముఖ్ స్వామి పోతరాజు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థులు సకోరా ఉద్యమం లో భాగస్వాములు కావాలని తెలియడం జరిగింది. సకోరా అంటే స్నేహం చేద్దాం పశు పక్షాదులతో అని అర్థమని తెలియడం జరిగింది. వేసవి తాపం నుంచి పశుపక్షాదులను రక్షించుట కొరకు ప్రతి ఒక్కరూ ఆలోచించాలని తెలియడం జరిగింది. కేవలం పశుపక్షులకు నీరు ధాన్యం సమకూర్చడమే కాదని పర్యావరణంలో జరుగుతున్నటువంటి వాతావరణ మార్పులకు కారణమైన మానవుడు మళ్లీ పర్యావరణ పరిరక్షణ కొరకు ఆలోచించి ప్రకృతిలో మానవుడు చేస్తున్న వికృతిని ఆపాలని అందుకు పరిష్కారం చూయించు దిశగా మన మంతా ఆలోచించాలని ఈ కార్యక్రమం ఉద్దేశం అని వివరించడం జరిగింది. ఇలాంటి పర్యావరణ మహోద్యమంలో విద్యార్థి, యువత, సమాజం కలిసి రావాలని ఈ సందర్భంగా తెలియడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఖేల్ జిల్లా కన్వీనర్ కేదార్నాథ్, నగర సంయుక్త కార్యదర్శి కార్తీక్, నగర కార్యవర్గ సభ్యులు నితిన్, రమ్య, ప్రణీత, కొమరవెల్లి ఎన్ఎస్ఎస్ విద్యార్థినీలు, తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకులకు అండగా నేనుంటా..

### - ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్


వనపర్తి జిల్లా ప్రతినిధి / ఏప్రిల్ 20 / ప్రజా కలం న్యూస్: శనివారం వనపర్తి లో మార్నింగ్ వాకింగ్ లో ఎకో పార్కు దగ్గర, నాగర్ కర్నూల్ బి ఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని కలిసిన వాల్మీకి రాష్ట్ర జిల్లా నాయ కులు,కలిసి గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని చెల్లప్ప కమిషన్ వేసి, రెండు పర్యాలు అసెంబ్లీలో తీర్మానం చేసి పంపితే కేంద్ర బిజెపి ప్రభుత్వం ఇప్పటివరకు కూడా వాల్మీకుల ఎస్టీ



జాబితా తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదు, వాల్మీకులకు తీరని అన్యాయం చేసింది, అని చెప్పడం జరిగింది.దానికి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ , మీ న్యాయ మైన డిమాండ్ కొరకు నేను ప్రశ్నించే గొంతుకనైతా మీకు అండగా నేనుంటానని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో వాల్మీకి రాష్ట్ర జేఏసీ, నాయకులు, మండ్ల వేణుగోపాల్ నాయుడు , నీలాస్వామి , జిల్లా అధ్యక్షులు పెద్దముక్కుల రవికుమార్ , మాజీ కౌన్సిలర్ ఉంగ్లాం తిరుమల్, రాజపేట వెంకటేష్,ఉమ్మల్ల రాములు,తదితరులు పాల్గొనడం జరిగింది..

## ఉద్యోగికి విరమణ తప్పనిసరి : ఎంఈఓ రత్నమాల

నెక్కొండ ఏప్రిల్ 20 (ప్రజా కలం): ఉద్యోగ జీవితంలో పదవి విరమణ ఉద్యోగికి తప్పనిసరని ఎం ఈ ఓ రత్నమాల అన్నారు. శనివారం వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని పనికర ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తూ పదవి విరమణ పొందిన సత్యనారాయణ ఉపాధ్యాయుడిని ఉద్దేశించి అన్నారు. ఉపాధ్యాయుడు సత్యనారాయణ మాట్లాడుతూ తాను ఉన్నత చదువులు చదివి ఉద్యోగం రాక మెడికల్ రిప్రెజెంట్గ్ పనిచేస్తున్న సమయంలో మా నాన్న అన్నామలై యూనివర్సిటీ లో బీఈడీ



అప్లై చేసి నన్ను పరీక్షలు రాయించారని నా ఈ ఉద్యోగానికి మూల కారణం మా తండ్రి ననీ ఉద్యోగంలో చేరినాక నాకు పిఆర్టియు ప్రస్తుత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపాల్ రెడ్డిని ఆదర్శంగా తీసుకుని పనిచేశానని, 24 సంవత్సరాల ఉపాధ్యాయ జీవితంలో తోటి ఉపాధ్యాయులు, ఆయా గ్రామాల ప్రజలు, విద్యార్థిని, విద్యార్థుల,సహాయ సహకారాలతో సంపూర్ణమైన ఉద్యోగ జీవితం పూర్తిచేసినట్టుగా భావిస్తున్నానని, నాఈ సర్వీస్ లో ఎవరినైనా ఇబ్బంది పెడితే మన్నించాలని సభాముఖంగా ఆయన అన్నారు.. పి ఆర్ టి యు, రాష్ట్ర ,జిల్లా , మండల నాయకులు , రాష్ట్ర పీఆర్టీయూ జనరల్ సెక్రెటరీ అబ్దుల్ గఫార్, రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు రాపోలు యాకయ్య, గురజాల శ్రీధర్ రెడ్డి ,రాష్ట్ర ఉపాధ్యక్షులు రవీంద్రనాథ్, మండల అధ్యక్ష, కార్యదర్శులు ,ప్రతాప్ సింగ్, యాకూబ్ రెడ్డి,లు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి సమాజంలో చాలా పవిత్రమైనదని మన నుండి అక్షరాలు నేర్చిన వారు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని వారి విజయానికి బీజం మన విద్య నేర్పిన విధానమేనని ఈ వృత్తి చాలా పవిత్రమైనదిగా భావిస్తున్నామని వక్తలు అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సుకన్య, అనిత, శ్రీధర్, శ్రీనివాస్ ,లు తదితరులు పాల్గొన్నారు.

# పురుగుల మందు సేవించి యువకుడు మృతి

దుబ్బాక / రాయపోల్ ఏప్రిల్ 20 ప్రజాకలం ప్రతినిధి

మైనర్ బాలికను ప్రేమించి ఫోక్స్ చట్టం ప్రకారం జైలుకు వెళ్లి వచ్చి మరో మైనర్ బాలికలను ప్రేమించి మళ్లీ ఫోక్సో కేసులో జైలుకు వెళ్లాల్సి వస్తుందని భయంతో పురుగల మందు సేవించి యువకుడు మృతి చెందిన సంఘటన



రాయపోల్ మండల పరిధిలోని ముంగాజిపల్లి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. రాయపోల్ పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. రాయపోల్ మండల పరిధిలోని ముంగాజిపల్లి గ్రామానికి చెందిన సూర్న సాయిబాబు (21) తల్లిదండ్రులతో కలిసి వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. సాయిబాబు గత సంవత్సరం క్రితం అదే గ్రామం ముంగాజిపల్లిలో మైనర్ బాలికను ప్రేమించి ఇంట్లో నుంచి పారిపోయాడు. ఈ సంఘటనలో గజ్వేల్ పోలీస్ స్టేషన్ లోహాసాయిబాబు మీద ఫోక్సో కేసు నమోదు కాగా జైలుకు వెళ్లి వచ్చాడు. సుమారు 20 రోజుల క్రితం వర్గల్ మండల పరిధిలోని గుంటిపల్లి గ్రామానికి చెందిన మరో మైనర్ బాలికను ప్రేమించినాడు. ఈ అమ్మాయి కూడా మైనర్ కావడంతో గౌరరం పోలీస్ స్టేషన్ లో మళ్లీ సాయిబాబు పై ఫోక్సో కేసు నమోదయింది. ఇట్టి విషయంలో గుంటిపల్లి బాలిక తల్లిదండ్రులకు సాయిబాబుకు గొడవలు జరిగాయి. దేనితో మళ్లీ ఫోక్సో కేసులో జైలుకు వెళ్లాల్సి వస్తుందని భయపడి తీవ్ర మనస్తాపం చెంది శుక్రవారం అర్ధరాత్రి పురుగుల మందు సేవించాడు. అది గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిగా చికిత్స నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం వైద్యుల సూచన మేరకు హైదరాబాద్ యశోద ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మళ్లీ గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం అర్ధరాత్రి 1:00 గంటలకు మృతి చెందాడు. మృతుడి తండ్రి సూర్న పాపయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని రాయపోల్ ఎస్సై రఘుపతి తెలిపారు.

# గజ్వేల్ లో జరిగే సీతారామ ఉమామహేశ్వరుల కల్యాణానికి గోటి తలంబ్రాలను అందించనున్న రామకోటి సంస్థ

**గజ్వేల్:20 ఏప్రిల్ 2024 ( ప్రజా కలం ప్రతినిధి )**

గజ్వేల్ లో జరిగే సీతారామ ఉమామహేశ్వర కల్యాణంలో ఈ సంవత్సరం గోటి తలంబ్రాలను అందించాలనే భక్తుల కోరిక మేరకు గోటి తలంబ్రాల దీక్షకు శ్రీరామకోటి భక్త సమాజం శ్రీకారం చుట్టింది. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు మాట్లాడుతూ భద్రాచల సీతారాముల కల్యాణానికి మన సంస్థ నుండి 150కిలోల గోటి తలంబ్రాలు అందించమన్నారు. అదే విధంగా




మన గజ్వేల్ లో మే 2తేదీన జరిగే సీతారామ ఉమామహేశ్వరుల కల్యాణానికి కూడా గోటి తలంబ్రాలను అందించాలననే లక్ష్యంతొ భద్రాచలం నుండి 20కిలోల వడ్లు తీసుకొచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో వేలాది భక్తులు పాల్గొంటారన్నారు. అన్ని దేవాలయాల్లో సామూహికంగా రామనామ స్మరణ చేపిస్తూ తలాంబ్రాలుగా తయారు చేపిస్తానని రామకోటి రామరాజు తెలిపారు. నేటి నుండి గోటి తలంబ్రాల దీక్షకు శ్రీకారం చుట్టామన్నారు. రామకోటి కార్యాలయంలో భక్తులందరికి గోటి తలంబ్రాలు (వడ్లు) అందుబాటులో ఉంచామన్నారు. ఈ కార్యక్రమంలో దూబకుంట ప్రభాకర్, సిద్ధి బిక్షపతి, నంగునూరి సత్యనారాయణ, దూబకుంట మెత్రములు, దూబకుంట గాలయ్యా, జగ్గారి శేఖర్ పాల్గొన్నారు.

# ఈటెల సమక్షంలో బిజెపిలో చేరిన మాజీ ఎంపీపీ నక్క గంగాధర్

ఎల్లారెడ్డి ఏప్రిల్ 20 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండల పరిషత్ మాజీ అధ్యక్షులు నక్క గంగాధర్ శనివారం మధ్యాహ్నం బీజేపీ నేత, మాజీ మంత్రి, మల్కాజ్ గిరి బిజెపి ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ సమక్షంలో బిజెపిలో చేరారు. ఎల్లారెడ్డి పట్టణంలోని ముత్యపు రాఘవులు కళ్యాణ మండపంలో జరిగిన సమావేశంలో ఆయన బీఆర్ఎస్ ను



వీడి బిజెపిలో చేరారు. తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావం నుంచి నక్క గంగాధర్ ఇప్పటివరకు బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నారు. ఎల్లారెడ్డి మాజీ శాసనసభ్యులు ఏనుగు రవీందర్ రెడ్డికి ముఖ్య అనుచరుడిగా ఆయన కొనసాగారు. గత కొంతకాలంగా ఆయన అనారోగ్య కారణాలవల్ల రాజకీయాల్లో చురుకుగా పాల్గొనకుండా తటస్థంగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఎమ్మెల్యే, బీజేఎల్పి ఉపనేత కాటిపల్లి వెంకటరమణ రెడ్డి, జహీరాబాద్ బిజెపి ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి రాహుల్ ప్రధాని కావాలి

## భువనగిరిలో చామల గెలుపు ఖాయం

### - ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కృషితో ప్రగతి పదంలో ఆలేరు నియోజకవర్గం

### - కాంగ్రెస్ పార్టీ ప్రముఖులను కలిసిన సీనియర్ దళిత నాయకులు బూడిద శ్రీను




**యాదగిరిగుట్ట**
**ఏప్రిల్ 20 ప్రజాకలం ప్రతినిధి**

హైదరాబాద్ లో ఎమ్మెల్యే క్వార్టర్స్ లో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి న యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ సీనియర్ దళిత నాయకులు బూడిద శీను. అదేవిధంగా హైదరాబాదులో సెక్రెటరీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ శ్రీ యనమల రేవంత్ రెడ్డి గారి. పి ఆర్ ఓ. అయోధ్య రెడ్డిని. మర్యాద పూర్వకంగా కలిసి. శ్రీ స్వామివారి ప్రసాదం అందజేసి న. యాదగిరిగుట్ట సీనియర్ కాంగ్రెస్ పార్టీ దళిత నాయకుడు బూడిద శ్రీను. ఆ తరవాత గౌరవ శ్రీ ఉపముఖ్యమంత్రి నివాసంలో భట్టి విక్రమార్క గారి నివాసంలో. కలిసి మర్యాదపూర్వకంగా కలిసి. స్వామివారి ప్రసాదము శేష వస్త్రము సమర్పించి న యాదగిరిగుట్ట సీనియర్ కాంగ్రెస్ పార్టీ దళిత నాయకుడు బూడిద శీను. దేశానికి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని. శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ప్రసాదము తీసుకెళ్లి. మన రాష్ట్ర బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి. గౌరవ శ్రీ ఉపముఖ్యమంత్రి వర్యులు బట్టి విక్రమార్క గారికి ఇవ్వడం జరిగింది. సంభాషణలో భాగంగా మా యాదాద్రి భువనగిరి జిల్లాలో. కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతోని.

చామల కిరణ్ కుమార్ రెడ్డి గారి గెలుపు కోసం మేమందరం. కష్టపడి గెలిపించుకోవడం జరుగుతుంది. ఎలాగైతే అసెంబ్లీ ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో శాసనసభ్యులను గెలిపించుకున్నాము అదే ప్రకారంగా ఎంపీ సీట్లను కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేస్తున్నాము. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి ఇన్చార్జి. మరియు మా శాసనసభ్యులు. బీర్ల ఐలయ్య గారు నేవథ్యంలో. మేమందరము.. సహా శక్తుల. కష్టపడి. భారీ మెజారిటీతో. గెలుపు దిశగా మాట్లాడడం జరిగింది. ప్రభుత్వ వైప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కృషితో ఆలేరు నియోజకవర్గం పెద్ద ఎత్తున అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ దళిత నాయకుడు బూడిద శీను స్పీకర్ కు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు తదితర ప్రముఖులకు తెలియజేశారు అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలిచేలా కృషి చేయాలని వారు బూడిద శ్రీను కుసూచించారు.

# రెండు మొబైల్ ఫోన్ల రికవరీ...

### - బాధితులకు అందించిన ఎస్సై మహేష్




ఎల్లారెడ్డి ఏప్రిల్ 20 ప్రజాకలం ప్రతినిధి : సీఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసిన మొబైల్ ఫోన్లను శనివారం సాయంత్రం ఇద్దరు బాధితులకు అందజేసినట్లు ఎల్లారెడ్డి ఎస్సై బొజ్జ మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామారెడ్డి మండలంలోని ఉప్పల్వాయి గ్రామానికి చెందిన పురం నర్సింలు అనే వ్యక్తి తన మొబైల్ ఫోన్ను ఫిబ్రవరి 19న ఎల్లారెడ్డి పట్టణంలో పోగొట్టుకున్నాడన్నారు. అనంతరం ఆయన అదే నెల 19వ తేదీన మొబైల్ పోయినట్లు పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇచ్చాడని ఆయన తెలిపారు. దాని ఆధారంగా విచారణ నిర్వహించి ఈనెల 20వ తేదీన మొబైల్ ఫోను రికవరీ చేసి బాధితుడికి అందించామన్నారు. అలాగే మండలంలోని అడివి లింగాల గ్రామానికి చెందిన బోరంచ భాస్కర్ అనే వ్యక్తి తన మొబైల్ ఫోన్ను మార్చి 29వ తేదీన ఎల్లారెడ్డి పట్టణంలో పోగొట్టుకున్నాడన్నారు. అనంతరం అతను ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా విచారణ నిర్వహించి, అతడి మొబైల్ ఫోన్ రికవరీ చేసి శనివారం అతడికి అందించినట్లు ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు కానిస్టేబుల్ నరేందర్ ఉన్నారు.

# అటు ఇటు చెత్త పడేయకు



మల్కాజిగిరి,ఏప్రిల్ 20, ప్రజాకలం ప్రతినిది

పచ్చదనమే ముద్దు చెత్త మనకు వద్దు,అటు ఇటు చెత్త పడేయ వద్దు కాళీ స్థలంలో చెత్త వెయ్యవద్దు అంటూ మల్కాజ్గిరి నేరేడ్మెట్ డిఫెన్స్ కాలనీ వాసులు వినూతన నిరసనకు దిగారు. ఖాళీ స్థలంలో చిత్త వేస్తే చెత్త మాలలు వారికి వేస్తామని తెలుపుతూ శనివారం ఊరేగింపుగా అవగాహనను కల్పిస్తూ డిఫెన్స్ కాలనీ నిర్మల్ నగర్ చౌరస్తా ప్రాంతాలలో ఫేక్ దో అనే సంస్థ వారు అవగాహన కోసం ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖాళీ స్థలాలలో చెత్త పడేయవద్దు అంటూ కేవలం చెత్త వెహికల్లకు చెత్తను అందియ్యాలి లేదా డంపింగ్ యార్డ్ లో చెత్తను వేయాలి తప్ప కాలి స్థలాలలో వేయకూడదు అని తెలుపుతూ ఊరేగింపుగా బ్యాండ్ మేళంతో చెత్త దండాలు తయారు చేసుకుని చెత్తను వేసే వారికి ఈ చెత్త దండలు వేస్తామని చెప్పుకుంటూ కాలనీ లో తిరిగారు. డిఫెన్స్ కాలనీ ప్రాంతాల్లో ఖాళీ ప్లాట్లలో స్థలాలలో చెత్తను వేస్తున్నారని కమర్షియల్ షాపుల వారు చెత్తను రోళ్ళపై వేయడం మాను కోవాల ని చెత్త వేసిన వారికి చెత్త మాలలు వేస్తామని అందుకే ముందుగా ఈ అవగాహన కోసం ఈ ర్యాలీని నిర్వహి స్తున్నామని ఆ సంస్థ వారు తెలిపారు.

# ప్రజలారా దయచేసి ఓటును అమ్ముకోవద్దు



దుబ్బాక / రాయపోల్ ప్రజాకలం ప్రతినిధి ఏప్రిల్ 20: ప్రజాస్వామ్య దేశంలో ఓటు ఒక ఆయుధం దానిని అమ్ముకున్నవారు బానిస అని రాయపోల్ బిజెపి మండల ముఖ్య కార్య దర్శి నీలా అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధనవంతులకు మాత్రమే ఓటు హక్కు ఉన్నటువంటి పరిస్థితుల లో అన్ని వర్గాల పేదప్రజలకు అందరికి ఓటు హక్కు ఉండాలని కొట్లాడి ఓటు హక్కు కల్పిం చిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆయన కల్పించిన ఓటు హక్కును అమ్ముకుంటే డాక్టర్ బి.ఆర్ అంబెద్కర్ ని అవమానించినట్టు అవు తుంది మన ఓటును తిరిగి ధనవం తులకు అమ్ముకుంటే అంబెద్కర్ ఆశ యాలను విస్మరించినట్టే కావున ప్రజ లారా మీఓటు చాలా శక్తి వంతమైనది దానిని ఎవరు ఎవరికీ అమ్ముకో కూడ దు. అదేవిదంగా నాయకులారా దయ చేసి ప్రజలను ప్రలోభాలకు గురి చేసి ఓట్లను కొనుగోలు చేయకండి, ప్రజలను ప్రశాంత వాతావరణం కల్పిస్తూ స్వేచ్ఛ గా ఓటు వేసే అవకా శాన్ని ప్రజలకు ఇవ్వండి, ప్రజాస్వా మ్యన్ని పరి రక్షిం చాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉంటుంది. ప్రతి నాయ కులు విష యాన్నీ గుర్తుంచుకుంటారు అని ఆయన అన్నారు.

# సీఎంకి సవాల్ విసిరిన రఘునందన్ రావు

మెదక్ ఏప్రిల్ 20(ప్రజాకలం ప్రతినిధి) దుబ్బాకలో ఓడిపోతే మెదక్ లో పోటీ చేయకూడదా..? అని మెదక్ బిజెపి పార్టీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు ప్రశ్నించారు. మెదక్ రోడ్ షోలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వాక్యాలపై రఘునందన్ రావు ఫైర్ అయ్యారు. కొడంగల్లో రేవంత్ రెడ్డి ఓడిపోయి మల్కాజ్గిరిలో గెలవలేదా?.కెసిఆర్ దోచుకున్న సొమ్మును పేదలకు పంచుతానన్న రేవంత్ రెడ్డి.ఆ దోపిడి సొమ్మును ఎంతమందికి పంచారో చెప్పాలన్నారు. మోదీ పదేండ్లు చేసిన అభివృద్ధిపై చర్చకు నేను సిద్ధంగా ఉన్న.రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారా అని మెదక్ బిజెపి పార్టీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు సవాల్ విసిరారు.



# భిక్కనూర్ లో ఆకట్టుకున్న కుస్తీ పోటీలు....

ఎల్లారెడ్డి ఏప్రిల్ 20 ప్రజాకలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండలంలోని భిక్కనూరు గ్రామంలో శనివారం సాయంత్రం నిర్వహించిన కుస్తీ పోటీలు చూపరులను







ఎంతగానో ఆకట్టుకున్నాయి. గ్రామానికి చెందిన పెద్దలు, యువకులు కలిసి నిర్వహించిన ఈ కుస్తీ పోటీలు ఆది నుంచి అంతం వరకు ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసాయి. కొబ్బరికాయ నుండి మొదలుకొని మూడు తులాల వెండి కడియం కుస్తీ వరకు నిర్వాహకులు కుస్తీ పోటీలను నిర్వహించారు. ఈ కుస్తీ పోటీలలో విజేతలకు గ్రామ పెద్దలు, యువకులు నగదు బహుమతులను అందజేశారు. చివరగా మూడు తులాల వెండి కడియం ను పిట్లం మండలం మార్దండ గ్రామానికి చెందిన ప్రవీణ్ అనే యువకుడు గెలుచుకున్నాడు. ఈ కార్యక్రమానికి ఎల్లారెడ్డి ఏఎస్ఐ సిద్ధికి ఆధ్వర్యంలోని పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ ఉప సర్పంచ్ గోనె శ్రీకాంత్, గ్రామ పెద్దలు సుఖేందర్ రెడ్డి, సాయి రెడ్డి, రవీందర్ రెడ్డి, యువకులు నారాయణ, అమృతి, సృజన్ గౌడ్, సాయిరాం, మహేందర్, కిషన్, అంజయ్య, రవి, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సురేష్ శెట్కర్ గెలుపు కోసం

### - ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు

ఎల్లారెడ్డి ఏప్రిల్ 20 ప్రజాకలం ప్రతినిధి : జహీరాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్ గెలుపు కోసం మండలంలోని భిక్కనూరు గ్రామంలో శనివారం ఉదయం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఏర్పుల మహేందర్ ఆధ్వర్యంలో



ఎ లు వు ం ు నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ శివారులోని మల్లారెడ్డి చ ం ు వ ు లో కొనసాగుతున్న ఉపాధి హామీ పనుల వద్దకు వెళ్లి కూలీలకు కాంగ్రెస్ పార్టీ ఎంపీ ఎన్నికల కరపత్రాలను పంచుతూ ప్రచారం చేశారు. రానున్న జహీరాబాద్ ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కార్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు కూలీలను కోరారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వారు వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ విభాగం గ్రామ శాఖ అధ్యక్షులు కుర్మ సాయిరాం, సీనియర్ నాయకులు సంజీవరెడ్డి, సంగా గౌడ్, వాసవి గౌడ్, సాయి రెడ్డి, ఇంద్ర రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గోనె పోచయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మర్పల్లిలో హనుమాన్ ఆలయంలో కుంకుమార్చన

**- భారీగా తరలి వచ్చిన భక్తులు**



ప్రజాకలం సంగారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 20 : మెదక్ జిల్లా రేగోడు మండలం మర్పల్లి గ్రామంలో శ్రీ హనుమాన్ దేవాలయంలో పునర్నిర్మాణంలో భాగంగా దేవత విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. మహిళలచే కుంకుమార్చన కార్యక్రమం జరిగింది ఆదివారం దేవత విగ్రహాలకు ప్రత్యేక పూజలు గజస్తంభం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పూజారి ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,యువకులు ఇతర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## ఫార్చున్ స్టెనో అకాడెమీ నూతన బ్యాచ్ ప్రారంభం : ట్రైనర్ రమేష్

హైదరాబాద్, ఏప్రిల్ 20, (ప్రజా కలం) : ఎస్ఎస్సి –డాక్టర్ సి, డి, ఆర్ఆర్ బి



స్టెనోగ్రాఫి శిక్షణా మొదలైంది. కొత్త నోటిఫికేషన్ విడుదల కానున్న నేపథ్యంలో మరో వచ్చే 6 నెలలో పడుతున్నాటు వంటి మంచి ఉద్యోగ అవకాశాలకి నూతన బ్యాచ్ ప్రారంభం అవుతుందని ట్రైనర్ రమేష్ తెలిపారు. హైదరాబాద్ దిల్సుఖ్నగర్ పూర్తి విశ్లేషణ కలిగినటు వంటి ఉపాధ్యడితో ఎంతో ప్రాధాన్యత కలిగిన శిక్షణా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఫర్చున్ స్టనో అకాడెమీ లో గత సంవత్సరం 11 నుండి 15 మంది వరకు నావి , ఆర్ఆర్ బి , హైకోర్టు వంటి గొప్ప గొప్ప స్థాయిలో ఉద్యోగం సంపాదించారు. ప్రస్తుతం మళ్ళీ సెంట్రల్ నుండి రాబోతున్న 5వేల ఉద్యోగాలకి మరియు ప్రతి సంవత్సరానికి ఒక్కసారి జరగబోయే ఎస్ఎస్సి ఎగ్జామ్కి ఇద్ది ఒక్క మంచి అవకాశం అలాగే స్టేట్ నుండి కూడా జూలైలో రాబోయే నోటిఫికేషన్కి ఇది ఒక్క గొప్ప అవకాశం కావున. ఈ అవకాశం ఉపయోగించుకోగలరు. ఫర్చున్ స్టెనో అకాడెమీ దిల్సుక్నగర్ లోని పిల్లర్ నెంబర్ 1535 దగ్గర ఉందని సంప్రదించాలని రమేష్ కోరారు.

## టీడీపీలో చేరిన భీమిలి, జీడీ నెల్లూరు వైసీపీ నేతలు

**- కండువా కప్పి ఆహ్వానించిన చంద్రబాబు నాయుడు**

అమరావతి : టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో భీమిలి, జీడి నెల్లూరు నియోజకవర్గాల వైసీపీ నేతలు గురువారం టీడీపీలో చేరారు. వీఎంఆర్డీఏ ఛైర్ పర్సన్ అక్రమాని విజయనిర్మలవెంకట్రావుతో పాటు విశాఖజిల్లా చిరంజీవి(చిరు)సేవా సంఘం అధ్యక్షులు దుక్క కృష్ణాయాదవ్, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఒమ్మి దేవుడు, పద్మనాభం మాజీ ఎంపీపీ గోపిరాజు, మాజీ సర్పంచులు గేదెల చంద్రారావు, నమ్మి వెంకట్రావు, భీమిలి 25వ వార్డు అధ్యక్షులు గడిదేశ సూర్యబాబు చేరారు. జీడి నెల్లూరు నుండి సింగిల్ విండో మాజీ ప్రెసిడెంట్ బాబు నాయుడు, మాజీ సర్పంచ్ జయచంద్ర నాయుడు చేరారు. వీరికి చంద్రబాబు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు

## పులివెందులలో సునీత ప్రచారం

పులివెందుల : కడప జిల్లా పులివెందులలో వైఎస్ వివేకానంద కూతురు వైయస్ సునీత డోర్ క్యాంపెనింగ్ మొదలుపెట్టారు. ప్రతి ఇల్లు తిరుగుతూ షర్మిల కు ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వైయస్ వివేకానంద రెడ్డి కి అన్యాయం జరిగిందని అతి దారుణంగా వివేకానంద రెడ్డి ని గొడ్డలితో కొట్టి నరికి నరికి చంపారని... ఐదు సంవత్సరాలు గడుస్తున్నా ఇంకా న్యాయం జరగలేదని వైయస్ వివేకకు న్యాయం చేయాలంటే మే 13 వ తారీఖున కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి షర్మిలను గెలిపించాలని కోరారు. న్యాయం ప్రజలందరికీ తెలుసని షర్మిలకు కచ్చితంగా ఓటు వేస్తారని నమ్మకం ఉందని అన్నారు. ప్రజలలో తిరుగుతుంటే నాకు వారికి కండ్ల కు నీళ్లు వస్తున్నాయని కానీ అది చెప్పుకునే ధైర్యం లేదని 40 సంవత్సరాలు రాజకీయం చేసిన వ్యక్తి పరిస్థితి ఇలా ఉందని ఆ బాధ రేపు ఓటు రూపంలో బయటపడుతుందని అన్నారు.

## కళ్యాణదుర్గంలో ఉద్రిక్తత

అనంతపురం : అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఎన్నికల ప్రచారంలో వైసీపీ, టీడీపీ వర్గాల మధ్య తోపులాట జరిగింది. ఇరువర్గాల ఘర్షణతో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ప్రచార వాహనానికి దారి విషయంలో గొడవ చోటుచేసుకుంది. ఈ ఘర్షణలో మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ రమేష్ కు గాయాలయ్యాయి. కళ్యాణదుర్గం మున్సిపల్ పరిధిలోని 12వవార్డులో టీడీపీ అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. అదే సమయంలో వైసీపీ నేత ఉమామహేశ్వర నాయుడు కూడా ప్రచారం చేస్తున్నారు. వైసీపీ నేతకు చెందిన ప్రచార రథం టీడీపీ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వార్డులోకి రావడంతో గొడవ మొదలైంది. ప్రచారంలో ఇరువురు నేతలు ఒకరికి ఒకరు ఎదురు కావడంతో మాటల యుద్ధం నెలకొంది. మాటా మాటా పెరిగడంతో వైసీపీ, టీడీపీ నేతలు ఒకరిపై ఒకరు దాడికి దిగారు. ఈ దాడిలో మాజీ మున్సిపల్ చైర్మన్ వైపీ రమేష్ స్పృహ తప్పి పడిపోయారు. దీంతో హుటాహుటిన ఆయనను చికిత్స నిమిత్తం అనంతపురంకు తరలించారు. ఇరు వర్గాల గొడవ తారాస్థాయికి చేరడంతో పోలీసులు వెంటనే రంగంలోకి దిగి.. ఇరు పార్టీల నేతలను చెదరగొట్టారు.

## మల్కాజ్ గిరిలో ఈటలను గెలిపించాలి

**- బీఆర్ఎస్ వాళ్లు గెలిచి ఢిల్లీకి వచ్చి చేసేదేం లేదు**

హైదరాబాద్ : ఈటెల రాజకీయంగా అనేక ఉద్యమాలు, ఆటుపోట్లు ఎదుర్కున్నారు. ఎవరు ఊహించని విధంగా అత్యధిక సీట్లతో గెలవబోతున్నాం. ధైర్యం, సత్తా కలిగిన నాయకత్వం నరేంద్ర మోడీలో ఉంది. తెలంగాణలో బీజేపీ అత్యధిక సీట్లు గెలవాలి. తెలంగాణలో 12కు పైగా స్థానాలను గెలుస్తున్నాం. బీజేపీకు బీఆర్ఎస్ బీ టీం అంటున్నారు.. మేము ఎవరికి బీ టీం కాదు. తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. బీఆర్ఎస్ అనేది లేదు.. వాళ్లకి ఒక్క సీట్ రాకపోయిన ఏం లేదు. బీఆర్ఎస్ వాళ్లు గెలిచి ఢిల్లీకి వచ్చి చేసేదేం లేదు. ప్రమాదవశాత్తు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీదే అధికారం.. దీన్ని ఎవరు ఆపలేరు. ఐక్యమత్యంగా పని చేద్దాం. మల్కాజ్ గిరిలో ఈటెలను గెలిపిద్దాం. డోర్ టూ డోర్ క్యాంపెయిన్ చేయాలని అధిష్టానం చెప్పింది.

# కవిత కోసం కాంప్రమైజ్ అయ్యారా..

హైదరాబాద్ : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత బీఆర్ఎస్ తీవ్ర సంక్షోభం ఎదుర్కొంటోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా పార్టీ పరిస్థితి తయారైంది. ఎన్నికల ఫలితాలు వచ్చిన పది రోజుల్లోనే కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో జారిపడ్డారు. తుంటి ఎముక విరగడంతో దాదాపు మూడు నెలలు బయటకు రాలేదు. కేసీఆర్ కోలుకునే నాటికే బీఆర్ఎస్‌లోని కీలక నేతలు కాంగ్రెస్‌లోకి టచ్‌లోకి వెళ్లారు. ఆయన బయటకు వచ్చాక ముగ్గురు సిట్టింగ్ ఎమ్మెల్యేలు అధికార పార్టీలో చేరారు. కీలక సీనియర్ నాయకులు కూడా బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పారు. వలసలు కొనసాగుతుండగానే కేసీఆర్ కూతురు కల్వకుంట్ల కవిత అరెస్ట్ అయ్యారు. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఈడీ మార్చి 15న కవితను అరెస్ట్ చేసింది. పది రోజుల కస్టడీ తర్వాత తిహార్ జైలుకు తరలించింది. ఏప్రిల్ 10 సీబీఐ అరెస్ట్ చేసింది. సీబీఐ కూడా 3 రోజులు కస్టడీలోకి తీసుకుని విచారణ చేసింది. తర్వాత తిహార్ జైలుకు తరలించిందికవిత అరెస్ట్ అయి నెల రోజులైనా.. ఆమె తండ్రి, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఈ అరెస్ట్‌ను ఖండించలేదు. ఇక కవిత నెల రోజులుగా తిహార్ జైల్లో ఉంటున్నా ఆమెను కలవడానికి వెళ్లడం లేదు. కేటీఆర్, హరీశ్‌రావు మాత్రమే కవిత అరెస్ట్‌ను ఖండించారు. ఢిల్లీ వెళ్లి మరీ కలిసి వచ్చారు. కవిత తల్లి కూడా ఒకసారి పరామర్శించారు. కేసీఆర్ మాత్రం వ్యూహాత్మక మౌనం వహిస్తున్నారు. ఇక కవితను కాపాడుకునేందుకు కేసీఆర్ మోదీతో కుమ్మక్కయ్యారా? అందులో భాగంగానే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి సహకరించబోతున్నారా? ఈమేరకు ఒప్పందం కుదిరిందా..? కాంగ్రెస్ సర్కార్‌ను కూల్చేందుకు బీజేపీతో కలిసి



కుట్రలు చేస్తాన్నారా? అంటే అవుననే అంటున్నారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. నారాయణపేటలో నిర్వహించిన జన జాతర సభలో కేసీఆర్‌పై సీఎం సంచలన వ్యాఖ్యలు చేశారు. జైలుపాలైన కూతురును కాపాడుకునేందుకు బీజేపీతో జతకట్టారని ఆరోపించారు. బిడ్డ కోసం ప్రధాని నుంచి సుపారీ తీసుకున్నారని తెలిపారు. ఇక ఈ క్రమంలోనే సీఎం కేసీఆర్ రాష్ట్రంలో ఐదు లోక్‌సభ స్థానాల్లో బీజేపీని గెలిపించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఈమేరు చేవెళ్ల, మల్కాజ్ గిరి, జహీరాబాద్, మహబూబ్‌నగర్, భువనగిరి లోక్‌సభ స్థానాల్లో డమ్మీ అభ్యర్థులను పోటీకి పెట్టారని సంచలన వ్యాఖ్యలు చేశారు. తనను పడగొట్టేందుకు కేసీఆర్ , నరేంద్ర మోదీ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు ఇప్పుడు తెలంగాణ వ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. ఇక లోక్‌సభ ఎన్నికల తర్వాత తెలంగాణలో రేవంత్ సర్కార్ పడిపోతుందని బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్‌రావు పేర్కొంటున్నారు. బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి కూడా లోక్‌సభ ఎన్నికల తర్వాత కాంగ్రెస్‌లోని ఏక్‌నాథ్‌షిండేలు ఆ పార్టీని చీలుస్తారని ఆరోపించారు. ఇద్దరు ముగ్గురు షిండేలు ఉన్నారని బీఆర్ఎస్, బీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు. ప్రధానంగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి టార్గెట్‌గా ఈ వ్యాఖ్యలు చేస్తున్నారు. మరోవైపు బీఆర్ఎస్ నేతలు రేవంత్‌రెడ్డీ బీజేపీతో కుమ్మక్కయ్యాడని ఆరోపిస్తున్నారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత సీఎం రేవంత్‌రెడ్డి 30 మంది ఎమ్మెల్యేలను తీసుకుని బీజేపీలో చేరతారని ఆరోపిస్తున్నారు. తాను ఎన్నిసార్లు ఈ ఆరోపణ చేసిన రేవంత్ మౌనం వహించడమే ఇందుకు నిదర్శనమని అంటున్నారు. ఈ క్రమంలోనే మల్కాజ్‌గిరి, సికింద్రాబాద్ స్థానాల్లో డమ్మీ అభ్యర్థులను పోటీకి దించి బీజేపీకి సహకరిస్తున్నారని ఆరోపించారు. కరీంనగర్, ఖమ్మం, హైదరాబాద్ అభ్యర్థుల ఎంపికలో జాప్యం వెనుక కూడా బీజేపీ ఉందని ఆరోపిస్తున్నారు. మొత్తంగా తెలంగాణలో కుమ్మకు రాజకీయ ఆరోపణలు, ప్రత్యారోపణలతో రాజకీంయ వేడెక్కుతోంది. ఒకవైపు ఎన్నికల ప్రచారం, మరోవైపు కుమ్మకు ఆరోపణు చర్చనీయాంశమవుతున్నాయి.

# నివేదిత కు డబుల్ బెడ్ రూమ్ సెగ

హైదరాబాద్ : బీఆర్ఎస్ మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటోంది. ఒకవైపు కాళేశ్వరం, విద్యుత్ ఒప్పందాల్లో అక్రమాలు, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం, లిక్కర్ స్కాంలో కవిత జైలుకు వెళ్లడం వంటివి ఆ పార్టీని ఇబ్బంది పెడుతున్నాయి. మరోవైపు గులాబీ పార్టీలో ఉండి పదేళ్లు వివిధ పదవులు అనుభవించిన వారు అధికార కాంగ్రెస్‌లో చేరుతున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యేలకు కూడా పార్టీ మారుతున్నారు. ఈ క్రమంలో పార్టీ అధినేత కేసీఆర్‌కు, ఆ పార్టీ కంటోన్మెంట్ అభ్యర్థి నివేదితకు డబుల్ సెగ తగిలింది. నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్ల ఇవ్వడం లేదని మొన్న కేసీఆర్ ఫామ్‌హౌస్ వద్ద ఇల్లు కేటాయించాలని ఆందోళన చేశారు. ఇక నిన్న నివేదిత ఇంటి వద్ద డబుల్ బెడ్‌రూం పేరుతో తమ నుంచి వసూరు చేసిన డబ్బులు ఇవ్వాలని బాధితులు ఆందోళనకు దిగారు. దీంతో నివేదిత నివాసం వద్ద ఉద్రిక్తత నెలకొంది. బీఆర్ఎస్‌కు చెందిన నేతలు, సాయన్న అనుచరులుగా ముద్ర పడిన వారే డబుల్ బెడ్రూం ఇళ్ల కోసం ఆందోళన చేయడం సంచలనంగా మారింది. నియోజకవర్గంలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లు ఇస్తామని పేరుత దివంగగత ఎమ్మెల్యేలు సాయన్న, ఆయన కుమార్తె లాస్య నందిత, ప్రస్తుత బీఆర్ఎస్ అభ్యర్థిథ నివేదిత నియోజకవర్గంలోని ప్రజల నుంచి రూ. 1.46 కోట్లు వసూలుచేసినట్లు బీఆర్ఎస్ లీడర్ సదానంద్‌గౌడ్ తెలిపారు. నియోజకవరలోని 30 మంది నుంచి రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు తీసుకున్నారని ఆరోపించారు. ఇండ్ల కోసం ఒత్తిడి చేయగా గతేడాది రూ.12 లక్షలు తిరిగి ఇచ్చారని తెలిపారు. మిగతా రూ.1.34 కోట్లు ఇవ్వాలని ఇంటి చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వసూలు చేసిన డబ్బులు ఇవ్వకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇదిలా ఉండగా బీఆర్ఎస్ సర్కార్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డబుల్ బెడ్ రూం ఇళ్ల పంపిణీలో భారీగా అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి. అర్హులైన ప్రతీ పేదవాడికి పైరవీలు లేకుండా డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇస్తామని చెప్పిన మాజీ సీఎం కేసీఆర్ మాటలకు.. క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఘటనలకు చాలా తేడా ఉంది. నాటి అధికార పార్టీ నేతలే ఇళ్ల పంపిణీ కోసం అక్రమ వసూళ్లకు పాల్పడ్డారు. ఈ క్రమంలో దివంగత ఎమ్మెల్యే లాస్య నందిత వసూళ్ల దందాకు చెందిన ఆడియో గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు వైరల్‌గా మారింది. ఆ ఆడియో.. దివంగత ఎమ్మెల్యే లాస్య నందితది అని తేలింది. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కోసం ఓ వ్యక్తి నుంచి రూ.5 లక్షలు డబ్బులు తీసుకున్నట్టు ఈ ఆడియో ద్వారా తెలిసింది. ఇళ్లు ఇవ్వకపోగా.. తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వకపోవడంతో ఈ వివాదం జరిగింది. ఇక వైరల్ అయిన వీడియోలో లాస్య నందిత తన తండ్రి సాయన్న పదవిని అడ్డు పెట్టుకుని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడినట్లు ఉంది. లాస్య నందిత రూ.5 లక్షలు తీసుకున్నట్లు వీడియోలో అంగీకరించింది. అయితే డబుల్ బెడ్ రూమ్ ఇంటిని ఇప్పించలేనందున వడ్డీ రూ.3 లక్షలు కలిపి రూ.8 లక్షలు ఇవ్వాలని బాధితుడు లాస్యనందితను డిమాండ్ చేయడం వీడియోలో ఉంది. వడ్డీ ఎలా ఇస్తానని లాస్య అతనితో వాదించింది. ఇదిలా ఉండగా తాజాగా సాయన్న రెండో కుమార్తె నివేదిత కూడా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో డబ్బులు వసూలు చేసినట్లు పలువురు ఆరోపించడం సంచలనంగా మారింది.

## వేసవిలో గ్రామీణ క్రీడలు నిర్వహించడం హర్షనీయం

కమాన్ పూర్ : వేసవిలో గ్రామాల్లో క్రీడాలు నిర్వహించడం హర్షనీయమని గుండారం తాజా మాజీ సర్పంచ్ ఆకుల ఓదెలు అన్నారు. కమాన్ పూర్ మండలం లోని గుండం గ్రామంలో యూత్ ఆధ్వర్యంలో గ్రామీణ క్రికెట్ పోటీలను తాజా మాజీ సర్పంచ్ ఆకుల ఓదెలు మాజీ సర్పంచ్ మచ్చగట్టయ్య సీనియర్ జర్నలిస్టు జబ్బార్ ఖాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి సెలవుల్లో గ్రామాల్లో క్రీడలను నిర్వహించడం పట్ల క్రీడాకారులకు వీధి ఆటలు ఆడే సమయం దొరుకుతుందని పేర్కొన్నారు. గ్రామీణ క్రీడలతో ఎందరు క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తారని అన్నారు. ఈ క్రీడ ప్రారంభోత్సవంలో తాజా మాజీ ఉప సర్పంచ్ రాచకొండ చంద్రమౌళి మల్లేష్ పిడుగు వేణు నూనె నవీన్ గండి శ్రీనివాస్ గుర్రాల రాకేష్ బాణాల కుమారస్వామి నాయిని మణికంఠ గాదె రాయమ ల్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకోలేకపోతున్న కేసీఆర్ ప్రసంగాలు

## ఫోన్ ట్యాపింగ్, కవిత అరెస్ట్, కాళేశ్వరంపై మౌనమేనా?



హైదరాబాద్ : భారత రాష్ట్ర సమితి అధినతే కేసీఆర్ రెండు మూడు రోజులలో టీవీలలో కూర్చుని మొత్తం చెబుతానని కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ అంశాలపై మీడియాతో చెప్పారు. కానీ ప్రకటనలు చేసి..రోజులుగా గడిచిపోతున్నాయి. టీవీలు రెడీ అయ్యాయి కానీ ఆయన నుంచి మాత్రం ఎలాంటి స్పందన రావడం లేదు. చివరికి కుమార్తె అరెస్టు గరించి కూడా ఒక్క మాట మాట్లాడటం లేదు. కవితను ఈడీ జైలుకు పంపి నెల రోజుల అయింది. ఈ లోపు సీబీఐ కూడా అరెస్టు చూపించింది. అయినా ఎన్నికల బహిరంగసభల్లో కేసీఆర్ రేవంత్ రెడ్డిని వ్యక్తిగతంగా టార్గెట్ చేసుకుంటున్నారు. రాజకీయ వ్యాఖ్యలే చేస్తున్న ఆయన బీజేపీలో చేరబోతున్నారని జోస్యం చెబుతున్నారు. కానీ కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్, కవిత అరెస్టుపై మాత్రం మాట్లాడటం లేదు. కాళేశ్వరం ప్రాజెక్టు గురించి తప్పుడు ప్రచారం చేస్తున్నారని టీవీలలో కూర్చుని తానే అసలు విషయాలు చెబుతానని కేసీఆర్ నల్లగొండలో ప్రకటించారు. ఇది ప్రకటించి దాదాపుగా నెల కావొస్తుంది. కానీ మర్చిపోయారు. ఫోన్ ట్యాపింగ్ గురించి కూడా తాను రెండు రోజుల్లో చెబుతానన్నారు. కానీ మర్చిపోయారు. అటు కాళేశ్వరం గురించి కానీ.. ఇటు ఫోన్ ట్యాపింగ్ గురించి కానీ ఆయన మాట్లాడతారా లేదా అన్నదానిపై స్పష్టత లేదు. కేసీఆర్ మాట్లాడితే మొదటి అక్షరం నుంచి చివరి అక్షరం వరకూ చూపించడానికి టీవీలు రెడీ అయిపోయాయి. వీటిపైనే కాదు.. కేసీఆర్ ఇంకా అనేక కీలక విషయాలపై స్పందించడం లేదు. కూతురు కవిత అరెస్టుపై ఇంతవరకు స్పందించలేదు. కవిత అరెస్టయి సోమవారానికి నెలరోజులైంది. అరెస్టయిన దగ్గర నుండి కవిత ఢిల్లీలోని తీహార్ జైలులోనే ఉన్నారు. తన కూతురు అరెస్టు అక్రమమని కాని సక్రమమని కాని కేసీయార్ ఇంతవరకు మాట్లాడకపోవటమే చాలా మందిని ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఒకపుడు కేంద్రప్రభుత్వానికి లేదా బీజేపీకి వ్యతిరేకంగా ఏ చిన్న అవకాశం దొరికినా ఆకాశమే హద్దుగా కేసీయార్ రెచ్చిపోయిన విషయం అందరికీ తెలిసిందే. అలాంటిది అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత కూతురును ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో ఈడీ, సీబీఐలు అరెస్టులు చేసినా సైలెంట్ గా ఉన్నారు. తెలంగాణ రాజకీయాలను కుదిపేస్తున్న టెలిఫోన్ ట్యాపింగ్. ట్యాపింగ్ అంశంపై విచారిస్తున్న స్పెషల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు ఇప్పటికే సుమారు పదిమంది పోలీసు అధికారులను అరెస్టుచేశారు. వీరంతా బీఆర్ఎస్ అధికారంలో ఉన్నపుడు ప్రత్యర్ధుల ఫోన్లను తాము టార్గెట్ చేసి వారి ఫోన్లను ఎలా ట్యాపింగ్ చేసింది పూసగుచ్చినట్లు చెప్పినట్లు మీడియాలో ప్రచారం జరుగుతోంది. లీకులద్వారా అందుతున్న అరెస్టయిన పోలీసు అధికారులు చెప్పిన సమాచారం ప్రకారం ప్రభుత్వంలోని పెద్దతలకాయ ఆదేశాల ప్రకారమే ట్యాపింగ్ జరిగిందని వాంగ్మూలాలు ఇచ్చారని అంటున్నారు. ఇదే విషయమై మంత్రులు, అధికార కాంగ్రెస్ నేతలు, కేంద్రమంత్రి, బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి తదితరులంతా ట్యాపింగ్ కు బాధ్యులుగా కేసీయార్, కేటీయార్, హరీష్ రావులపైనే ఆరోపణలు చేస్తున్నారు. వ్యతిరేకులంతా ట్యాపింగ్ అంశంలో కేసీయార్ పై చర్యలు తీసుకోవాలని గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. కరీంనగర్ పర్యటనలో కేసీయార్ ట్యాపింగ్ విషయమై అన్నీ వివరాలు చెబుతానన్నారు. ట్యాపింగ్ జరిగిందా లేదా ? ట్యాపింగ్ లో ఎవరిని అరెస్టుచేయాలనే విషయాన్ని కూడా మూడు నాలుగు రోజుల్లో చెబుతానని చెప్పారు. ఈ మాటచెప్పి పదిరోజులు అవుతున్నా ఇంతవరు నోరిప్పలేదు. ట్యాపింగ్ అంశమైనా, కవిత అరెస్టుపైనా కేసీయార్ ఎందుకని నోరిప్పటంలేదు ? కూతురిని చూడటానికి కేసీయార్ ఢిల్లీకి కూడా వెళ్ళలేదు. తన హయాంలో జరిగిన టెలిఫోన్ ట్యాపింగ్ కు బాధ్యత వహించాల్సింది కేసీయారే అని అందరికీ తెలుసు. పైగా తమ హయాంలో ట్యాపింగ్ జరిగిందని స్వయంగా కేటీయారే అంగీకరించారు. కొడుకు ట్యాపింగ్ జరిగిందని అంగీకరించిన తర్వాత ట్యాపింగ్ జరగలేదని కేసీయార్ అనేందుకు లేదు. ట్యాపింగ్ తో తనకు సంబంధంలేదని తప్పించుకునేందుకూ లేదు. ఏ రకంగా చూసినా తేనెతుట్టెను కదలించినట్లే అవుతుందని కేసీయార్ భావించినట్లున్నారని రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి. మేడిగడ్డ కుంగిపోవడం, ఫోన్ ట్యాపింగ్ చేయడం, కవిత అరెస్టుపై తాను స్పందిస్తే ఇంకా ఎక్కువ చర్చ జరుగుతుందని అందుకే వీలైనంత కామ్ గా ఉండటం మంచిదన్న భావనకు వచ్చారన్న అభిప్రాయం వినిపిస్తోంది. గతంలో ఈటల రాజేందర్ బీజేపీలో చేరి హుజూరాబాద్ లో పోటీ చేసినప్పుడు వచ్చే ఎన్నికల నాటికి ఆయన కాంగ్రెస్ లో చేరిపోతారని కేటీఆర్ ప్రతీ ఇంటర్వ్యూలో చెప్పేవారు. కేసీఆర్ అసలు ఈటల గురించి స్పందించేవారు కాదు. ఇప్పుడు కేటీఆర్ తో పాటు కేసీఆర్ కూడా.. రేవంత్ రెడ్డి బీజేపీలోకి వెళ్తారని అంటున్నారు. ఇలాంటి వ్యాఖ్యలు చేయడం వల్ల రేవంత్ రెడ్డి మీద కాంగ్రెస్ హైకమాండ్ లో అనుమానం కల్పించాలన్న వ్యూహం కావొచ్చు. నిజానికి రేవంత్ రెడ్డి పీసీసీ చీఫ్ కాకుండా ఉండేందుకే ఆయనను పలుమార్లు అరెస్టు చేయించారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. అప్పుడు నమ్మని కాంగ్రెస్ హైకమాండ్ ఇప్పుడు ఎలా నమ్ముంతుందన్న ప్రశ్న సహజంగానే వస్తుంది. కీలక అంశాలపై స్పందించకుండా రేవంత్ రెడ్డి బీజేపీలోకి వెళ్తారంటే.. బీఆర్ఎస్‌కు ప్రజలు ఓట్లు వేస్తారా అన్న ప్రశ్న కూడా సహజంగానే వస్తుంది. కానీ కేసీఆర్ స్ట్రాటజీ అంతే కనిపిస్తోంది. ఫలితాలు ఎలా ఉంటాయన్నది జూన్‌లో తేలే అవకాశం ఉంది.

# వంశీతిలక్ ఎంట్రీతో మార్పు

హైదరాబాద్ : లోక్‌సభ ఎన్నికలతోపాటు తెలంగాణలో కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక జరగనుంది. 2023 ఎన్నికల్లో ఇక్కడి నుంచి దివంగత ఎమ్మెల్యే సాయన్న కూతురు లాస్య నందిత పోటీ చేసి విజయం సాధించింది. బీజేపీ అభ్యర్థి శ్రీగణేశ్ రెండో స్థానంలో నిలవగా, కాంగ్రెస్ మూడో స్థానానికి పరిమితమైంది. ఇక లాస్య నందిత రెండు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందింది. దీంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. లోక్‌సభ ఎన్నికలతోపాటు ఉప ఎన్నిక నిర్వహించేందుకు ఈసీ షెడ్యూల్ విడుదల చేసిందిఇక లాస్య నందిత మరణంతో ఖాళ అయిన కంటోన్మెంట్ స్థానాన్ని నిలుపుకోవాలని బీఆర్ఎస్ ప్రయత్నిస్తోంది. ఇందుకోసం లాస్య నందిత సోదరి నివేదితను అభ్యర్థిగా కేసీఆర్ ప్రకటించారు. ఇక అధికారం కాంగ్రెస్ ఈసారి కంటోన్మెంట్‌ను తన ఖాతాలో వేసుకోవాలని చూస్తోంది. ఈ నేపథ్యంలో గత ఎన్నికల్లో బీజేపీ తరఫున పోటీ చేసి రెండో స్థానంలో నిలిచిన శ్రీగణేశ్‌ను కాంగ్రెస్‌లో చేర్చుకుని అభ్యర్థిగా ప్రకటించింది. దీంతో బీజేపీ కొత్త అభ్యర్థి వేటలో పడింది. ఇక భారతీయ జనతాపార్టీ కూడా తాజాగా కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థిని ప్రకటించింది. టీఎన్.వంశీతిలక్ పేరును ఖరారు చేసింది. ఈ మేరకు ఆయన పేరును అధికారికంగా మంగళవారం ప్రకటించింది. కంటోన్మెంట్ అభ్యర్థి కోసం మూడు పేర్లను బీజేపీ రాష్ట్ర నాయకత్వం పరిశీలించి జాతీయ నాయకత్వానికి పంపించింది. చివరకు వంశీ తిలక్‌కు టికెట్ ఖరారు చేసింది. వంశీ తిలక్ అందరికీ సుపరిచితుడు కావడంతో ఆయనను ఎంపిక చేస్తూ అధినాయకత్వం నిర్ణయం తీసుకుంది. తిలక్ మాజీ మంత్రి సదాలక్ష్మి, పద్మశ్రీ అవార్డు గ్రహీత టీవీ.నారాయణ దంపతుల కుమారుడు. వైద్య వృత్తిలో ఉన్నారు. సదాలక్ష్మి తెలంగాణ తొలి దశ ఉద్యమంలో కీలకంగా వ్యవహరించారు. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్‌తోపాటు బీజేపీ కూడా తమ అభ్యర్థులను ప్రకటించిన నేపథ్యంలో కంటోన్మెంట్‌లో ఈసారి ముక్కోణపు పోటీ ఖాయంగా కనిపిస్తోంది. మూడు పార్టీలు కంటోన్మెంట్‌ను తమ ఖతాలో వేసుకోవాలని చూస్తున్నాయి.

## బూడిద రవాణా లారీలను నిలిపివేయాలని ధర్నా రాస్తారోకో

వర్ధన్నపేట : వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై బూడిద రవాణా లారీలను నిలిపివేయలని డిమాండ్ చేస్తూ రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా వందలాది లారీల్లో రామగుండం నుండి ఖమ్మం వైపు బొగ్గు బూడిద తరలిస్తున్నారు. ఈ క్రమంలో సరైన జాగ్రత్త చర్యలు తీసుకోకపోవడం వల్ల ఆ బూడిద జాతీయ రహదారిపై పడి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. జాతీయ రహదారిపై ప్రయాణించే ద్విచక్ర వాహనదారుల కలలో పడి ప్రమాదాలకు కారణం అవుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. వాహనదారుల కళ్ళల్లో పడడంతో తీవ్ర ఇబ్బందులకు వాహనదారులకు గురవుతున్నారని అన్నారు. అదేవిధంగా జాతీయ రహదారి వెంబడి ఉన్న గ్రామాలలోని ఇళ్లల్లో కూడా ఈ దుమ్ము చేరిశ్వాసకోశ వ్యాధులకు గురవుతున్నారని ఆందోళనతో కూడిన ఆవేదన వ్యక్తం చేశారుఈ నిబంధనలకు విరుద్ధంగా బూడిద రవాణా చేస్తున్న లారీలపై ప్రభుత్వం వెంటనే స్పందించి రవాణా శాఖ అధికారులతో, పోలీస్ అధికారులతో లేక సంబంధిత అధికారుల తో చర్యలు తీసుకొని నిబంధనల ప్రకారం ఇతర వాహనదారులకు, జాతీయ రహదారి వెంబడి నివసించే ఇండ్లలోని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా రవాణా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా తో జాతీయ రహదారిపై గంటన్నర సేపు ట్రాఫిక్ స్తంభించి రెండు మూడు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి.



Symphony®
Thinking of Tomorrow
ఇండియాలో నెంబర్ 1 కూలర్ సింఫనీ !*
Storm C 100XL
MRP (1N) : ₹16,499/-
Offer Price (1N) : ₹14,491/-
Winter 80 XLi
MRP (1N) : ₹17,499/-
Offer Price (1N) : ₹13,991/-
Sumo 115XL
MRP (1N) : ₹18,999/-
Offer Price (1N) : ₹15,991/-
80+ సంవత్సరాల చల్లదనపు అనుభవం
60+దేశాల్లో సేవలు అందించబడ్డాయి
25 మిలియన్ల+ సంతోషపడిన కష్టమర్లు
*జూలై '22 – జూన్ '23 మెట్రిక్స్ రీసెర్చ్ రిపోర్ట్ ఆధారంగా **అన్ని పన్నులతో కూడిన MRP
www.symphonylimited.com
కస్టమర్ కేర్
symphonylimited.com/care
Call: 079-35235235 / 9510976161
WhatsApp: 9510976161
ఇక్కడ షాపింగ్ చేయండి
Available at all leading outlets &.
Symphony e-Shop shop.symphonylimited.com
BAJAJ ELECTRONICS
SONOVISION
Reliance digital
croma A TATA Enterprise
vijay sales www.vijaysales.com
Pai INTERNATIONAL
IBO
amazon
Flipkart
For Trade Enquiries and More Details, Contact : 7227054733, Mahabubnagar : 9395384899, Nalgonda, Medak : 6353700667

# పొలిటికల్ కాంట్రావర్సీతో ఎచ్చెర్ల

శ్రీకాకుళం : పొలిటికల్ ట్విస్టులకు కేరాఫ్ ఎచ్చెర్ల నియోజకవర్గం. పొలిటికల్ కాంట్రవర్సీకి లోటు లేదక్కడ. అధికార, ప్రతిపక్షాల్లో గ్రూపులతో నిత్యం హాట్ హాట్ పాలిటిక్స్ నడిచే ఎచ్చెర్లలో రెండు పార్టీలూ ఊహించలేని ట్విస్టులతో రాజకీయాన్ని మలుపు తిప్పేశాయి. తాము ఒకటి తలస్తే అధినేతలు మరోలా నిర్ణయాలు తీసుకోవడంతో రెండు ప్రధాన పార్టీల్లో కేడర్ గప్ చుప్ అయిపోయారు. ఇంతకీ ఎచ్చెర్లలో ఏం జరిగింది? శ్రీకాకుళం జిల్లాకు ఆర్థికంగా ఆయువు పట్టు లాంటి ఆ నియోజకవర్గంలో రాజకీయం ఎలా ఉంది? శ్రీకాకుళం జిల్లాకు గేట్ వేగా చెప్పే ఎచ్చెర్ల నియోజకవర్గం పొలిటికల్‌గా చాలా ఇంట్రస్టింగ్‌గా మారుతోంది. పరిశ్రమలు, విద్యా కేంద్రాలు ఉన్న ఎచ్చెర్లలో ఒకవైపు సుదీర్ఘ సముద్ర తీరం.. మరోవైపు పొడవైన జాతీయ రహదారితో జిల్లాలో ఆర్థిక కేంద్రంగా మారింది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ, రాజీవ్ గాంధీ ట్రిపుల్ ఐటీతోపాటు ఇంజనీరింగ్ కళాశాలలు ఉన్న ఎచ్చెర్ల నియోజకవర్గం జిల్లా కేంద్రం శ్రీకాకుళం పక్కనే ఉంటుంది. అంతేకాకుండా నియోజకవర్గం పరిధిలోని రణస్థలం పారిశ్రామిక వాడలో ఎన్నో ఫార్మా పరిశ్రమల వల్ల ఉపాధి కోసం ఇతర ప్రాంతాల వారు వచ్చి స్థిరపడ్డారు. ఒకవైపు ప్రకృతి వనరులు, మరోవైపు విద్యా, వ్యాపార సంస్థలు, పరిశ్రమలు ఉన్న ఎచ్చెర్ల నియోజకవర్గానికి రాజకీయంగా ఎంతో ప్రాధాన్యం ఉండటంతో పట్టుకోసం ప్రధాన పార్టీలు శతవిధాల ప్రయత్నిస్తుంటాయి. 1967లో ఏర్పడిన ఎచ్చెర్ల నియోజకవర్గం టీడీపీకి కంచుకోట. 1983 నుంచి 1999 వరకు జరిగిన ఐదు ఎన్నికల్లో ఎచ్చెర్ల ఎమ్మెల్యేగా వరుస విజయాలు సాధించారు సీనియర్ మహిళా నేత ప్రతిభా భారతి. మంత్రిగా, అసెంబ్లీ స్పీకర్‌గా సుదీర్ఘ రాజకీయ అనుభవం గడించిన ప్రతిభా భారతి 2004లో ఓడిపోయారు. ఆ ఎన్నికల్లో ఎచ్చెర్ల నుంచి కోండ్రు మురళీమోహన్ గెలుపొందారు. అంతవరకు ఎస్సీ రిజర్వు నియోజకవర్గంగా ఉన్న ఎచ్చెర్ల 2009లో జనరల్‌గా మారింది. దీంతో 2004లో ఎమ్మెల్యేగా గెలిచిన కోండ్రు మురళీమోహన్ రాజాం నియోజకవర్గానికి మారారు. ఇక 2009లో కాంగ్రెస్ గెలవగా, 2014లో టీడీపీ, 2019లో వైసీపీ గెలిచాయి. ఇప్పుడు సిట్టింగ్ ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ మరోసారి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తుండగా, ఆయన ప్రత్యర్థిగా బీజేపీ నుంచి నడికుదిటి ఈశ్వరరావు పోటీ పడుతున్నారు. ఎచ్చెర్ల నియోజకవర్గంలో ఎచ్చెర్ల, రణస్థలం, లావేరు, జి.సిగడాం మండలాలు ఉన్నాయి. మొత్తం 2 లక్షల 42 వేల 918 ఓట్లు ఉన్నాయి. నియోజకవర్గంలో తూర్పుకాపు సామాజిక వర్గం ఓటర్లు మొదటి స్థానంలో ఉండగా రెడ్డిక, కళింగ, మత్స్యకారుల సామాజిక వర్గాలు తరువాతి స్థానాల్లో ఉన్నాయి. గత రెండు ఎన్నికల్లో వైసీపీ, టీడీపీ మధ్య విజయం దోబూచలాడగా, ఈసారి టీడీపీ తప్పుకుని బీజేపీకి ఈ నియోజకవర్గం కేటాయించడంతో ఉత్కంఠ రేపుతోంది. వాస్తవానికి ఈ నియోజకవర్గంలో ప్రధాన పార్టీలైన వైసీపీ, టీడీపీల్లో నిన్నమొన్నటి వరకు గ్రూప్‌వార్ తీవ్ర స్థాయిలో ఉండేది. సిట్టింగ్ ఎమ్మెల్యే కిరణ్‌కుమార్‌కి వ్యతిరేకంగా ద్వితీయశ్రేణి క్యాడర్ అంతా రోడ్డెక్కి ఆందోళనలు చేసిన సందర్భాలు ఉన్నాయి. అదే సమయంలో టీడీపీలోనూ సీనియర్ నేత కళా వెంకటరావు, ప్రస్తుత విజయనగరం ఎంపీ అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడు వర్గాల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేది. అయినే అనూహ్యంగా ఇప్పుడు రెండు పార్టీల్లోనూ అసమ్మతులు, అసంతృప్తులు టీ కప్పులో తుఫాన్‌లా చల్లారిపోయాయి. ఎన్నికల్లో ఎవరు ఎలాంటి పాత్ర పోషిస్తారోగాని.. ప్రస్తుతానికి అయితే ఇరుపార్టీల్లో తిరుగుబాటుదారులు శాంతించినట్లే కనిపిస్తున్నారు. గత ఎన్నికల్లో వైసీపీ తొలిసారి గెలిచిన ఎచ్చెర్ల నియోజకవర్గంలో.. ఎమ్మెల్యే కిరణ్‌కుమార్ తొలుత తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొన్నారు. తొలి నుంచి పార్టీని నమ్ముకున్న వారికి ఎమ్మెల్యే ప్రాధాన్యం ఇవ్వడం లేదని నియోజకవర్గంలోని దాదాపు అన్ని మండలాల్లోనూ ద్వితీయ శ్రేణి నేతలు, చాలామంది ఎంపీటీసీలు, సర్పంచ్‌లు బహిరంగ విమర్శలు చేసేవారు. ఎమ్మెల్యే కూడా వారిని శాంతపరిచేందుకు ఎన్ని విధాల ప్రయత్నించినా.. ఎవరూ వెనక్కి తగ్గేవారు కాదు. మంత్రి బొత్సకు ప్రధాన అనుచరుడైన ఎమ్మెల్యే కిరణ్‌కుమార్ అధిష్టానం అండదండలతో మరోమారు టికెట్ తెచ్చుకున్నారు. ఐతే ఇటీవల వైసీపీలో కీలక నేత అయిన ఎచ్చెర్ల మండలానికి చెందిన జరుగుళ్ల శంకర్‌పై హత్యాయత్నం జరగడం, ఈ కేసులో నిందితుడిగా ఎచ్చెర్ల ఎంపీపీ మొదలవలస చిరంజీవి అరెస్టు కావడం.. ఎమ్మెల్యేకు మైనస్‌గా మారిందని చెబుతున్నారు. పార్టీలో చాలా మంది నేతలు వ్యతిరేకిస్తున్నా? అవన్నీ చిన్నచిన్న సమస్యలని? ప్రతి పార్టీలో అలాంటి సమస్యలు ఉంటూనే ఉంటాయని లైట్‌గా తీసుకుంటున్నారు ఎమ్మెల్యే. సీఎం జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలతో తనదే గెలపని తన విజయాన్ని ఆపడానికి ఎన్ని పార్టీలు కూటమి కట్టినా ఉపయోగం లేదని ధీమా వ్యక్తం చేస్తున్నారు ఎమ్మెల్యే. గ్రూపులు, ఎమ్మెల్యేపై తిరుగుబాట్లతో వైసీపీ సతమతమవుతుండగా, టీడీపీలోనూ ఇదే పరిస్థితి ఉండటం?. టికెట్ కోసం పోటీ పడుతున్న ఇద్దరు నేతలకు సర్దిచెప్పలేని పరిస్థితుల్లో ఎచ్చెర్లను బీజేపీకి వదిలేసింది టీడీపీ. వాస్తవానికి ఈ నియోజకవర్గం నుంచి సీనియర్ నేత కళా వెంకటరావుతోపాటు టీడీపీ శిక్షణ శిబిరాల కోఆర్డినేటర్ కలిశెట్టి అప్పలనాయుడు పోటీ చేయాలని భావించారు. సీనియర్ నేత కళా వెంకటరావు 2014లో ఎచ్చెర్ల నుంచి గెలిచి రాష్ట్ర మంత్రిగా పనిచేశారు. 2019లో మరోమారు పోటీ చేసి ఓడిపోయారు. ఐతే ఈ ఎన్నికల్లో తనకు అవకాశం ఇవ్వాలంటే కలిశెట్టి పార్టీపై తీవ్రస్థాయిలో ఒత్తిడి తెచ్చారు. 2019 నుంచి నిరంతరం పార్టీ కార్యక్రమాలు చేపట్టారు. దీంతో జిల్లా పార్టీ ఆయనను సస్పెండ్ చేసినా.. రాష్ట్ర పార్టీ అధ్యక్షులు అచ్చెన్నాయుడు, యువనేత లోకేశ్ అండదండలతో యథేచ్ఛగా నియోజకవర్గంలో పసుపు జెండా పట్టుకునే ప్రచారం చేసేవారు. ఇలా ఇద్దరూ పార్టీపై ఒత్తిడి చేయడం.. ఎవరికి టికెట్ కాదంటే ఏమవుతుందో అనే టెన్షన్‌తో ఎచ్చెర్ల నియోజకవర్గాన్ని బీజేపీకి కేటాయించింది టీడీపీ. అంతేకాకుండా టీడీపీ టికెట్ కోసం కొట్లాడిన కళావెంకటరావుకు పక్కనే ఉన్న చీపురుపల్లి అసెంబ్లీ టికెట్, కలిశెట్టి అప్పలనాయుడికి విజయనగరం పార్లమెంట్ టికెట్ ఇచ్చేంది. మరోవైపు కళా శిష్యుడైన నడికుదిటి ఈశ్వరరావును బీజేపీ అభ్యర్థిగా తెరపైకి తెచ్చింది. దీంతో రెండు వర్గాల వారు ఇప్పుడు బీజేపీ జెండాను పట్టుకుని కూటమి అభ్యర్థిని గెలిపించాల్సిన పరిస్థితి తలెత్తిందిఇక బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నడికుదిటి ఈశ్వరరావు 2019 వరకు టీడీపీలోనే ఉండేవారు. వృత్తిరీత్యా కాంట్రాక్టర్ అయిన ఈశ్వరరావు 2013లో జరిగిన పంచాయితీ ఎన్నికల్లో తన స్వగ్రామం బంటుపల్లి సర్పంచ్‌గా తన తల్లిని గెలిపించుకున్నారు. అంతవరకు రాజకీయాలతో సంబంధంలేని ఈశ్వరరావు? తల్లిని సర్పంచ్ చేశాక? రణస్థలం మండలంలో రాజకీయంగా క్రియాశీలంగా తిరిగేవారు. ఆ క్రమంలోనే టీడీపీ నేత కళావెంకటరావుకు దగ్గరై 2014లో ఆయన విజయానికి కృషి చేశారు. 2019 తర్వాత బీజేపీలో చేరి అనూహ్యంగా ఈ ఎన్నికల్లో టికెట్ కైవసం చేసుకున్నారు. కమ్మ సామాజికవర్గానికి చెందిన ఈశ్వరరావు? బీసీలు ఎక్కువగా ఉండే నియోజకవర్గంలో పోటీ చేస్తుండటం ఆసక్తికరంగా మారింది. ఐతే తమ ప్రాంతంలో కులం అనేది ఎవరూ చూడరని? సేవ చేస్తామా? లేదా? అన్నదే ప్రాతిపదికగా ఉంటుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు బీజేపీ అభ్యర్థి ఈశ్వరరావు. తనను గెలిపిస్తే ఈ ప్రాంతంలో ఉండే పరిశ్రమల్లో స్థానికులకే ఉద్యోగాలు దక్కేలా చూస్తానంటున్నారు. మొత్తానికి టీడీపీలో విభేదాలు బీజేపీ అభ్యర్థికి కలిసివచ్చే పరిస్థితి కనిపిస్తోంది. ఎచ్చెర్ల టికెట్ కోసం ప్రయత్నించిన ఇద్దరు నేతలకు అధిష్టానం న్యాయం చేయడంతో ఎచ్చెర్లలో బీజేపీ వెంట నడవాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరోవైపు తాము ఎంత వ్యతిరేకించినా అధిష్టానం ఎమ్మెల్యే కిరణ్‌కుమార్‌కే రెండోసారి టికెట్ ఇవ్వడంతో వైసీపీ నేతలు సైలెంట్ అయిపోయారు. దీంతో నియోజకవర్గంలో రాజకీయాలు ఎలాంటి మలుపులు తిరుగుతాయనే ఉత్కంఠ రానురాను ఎక్కువవుతోంది.

# పాలకొల్లు నియోజకవర్గానికి ఎవరిది?

ఏలూరు : ఏపీలో వీఐపీ నియోజకవర్గం పాలకొల్లు. మెగాస్టార్ చిరంజీవి, దర్శకరత్న దాసరి నారాయణరావు ఇక్కడి వారే.. రాష్ట్రంలో ప్రధాన సామాజిక వర్గమైన కాపులకు పాలకొల్లు కేరాఫ్ అడ్రస్.. జనసేనాని పవన్ కల్యాణ్‌కు గట్టి పట్టున్న ప్రాంతం. కాపుల ఖిల్లాగా చెప్పే పాలకొల్లులో ఈ సారి పోటీ ఎలా ఉండబోతోందనేది అందరిలోనూ ఆసక్తిరేపుతోంది. రెండు ఎన్నికల్లోనూ వరుసగా గెలిచిన టీడీఎల్పీ ఉప నేత నిమ్మల రామానాయుడు పోటీ చేస్తున్న ఈ నియోజకవర్గంలో ప్రస్తుతం రాజకీయం దుమ్మురేపుతోంది. రెండు సార్లు గెలిచిన జోష్‌లో రామానాయుడు, ఈ సారి ఆయనకు ఎలాగైనా చెక్ చెప్పాలనే ఉద్దేశంతో వైసీపీ పావులు కదుపుతోంది. రామానాయుడిని కట్టడి చేయాలనే ఉద్దేశంతో బీసీల్లో బలమైన సామాజికవర్గమైన శెట్టిబలిజ కులానికి చెందిన గుడాల గోపికి టికెట్ ఇచ్చింది వైసీపీ. విస్తారమైన కొబ్బరి తోటలు, ఆక్వా సాగుతో ప్రపంచవ్యాప్తంగా పాలకొల్లు ఫేమస్. అంతేకాదు ఇదే ప్రాంతానికి చెందిన మెగాస్టార్ చిరంజీవి, దాసరి నారాయణరావు, అల్లు రామలింగయ్య, కోడి రామకృష్ణ, చలం, పినిశెట్టి రవిరాజా, రేలంగి నరసింహారావు, బన్నీ వాసు, అడ్డాల చంటి ఇలా ఎందరో ప్రముఖులు సినీ రంగంలో రాణించారు. ఇంకా రాణిస్తున్నారు. చిరంజీవి, దాసరి రాజ్యసభ సభ్యులుగా, కేంద్ర మంత్రులుగా పనిచేశారు. కళారంగంలో రాణిస్తున్న ప్రముఖులపై ఎంతో గౌరవభావం చూపిన ఇక్కడి ఓటర్లు? రాజకీయాల వరకు వేరేగా ఆలోచించడం విశేషం. 2009లో ప్రజారాజ్యం పార్టీ స్థాపించిన చిరంజీవికి స్వస్థలం పాలకొల్లులో చేదు ఫలితమే ఎదురైంది. స్వయంగా చిరంజీవి పోటీ చేసిన? స్థానికంగా అందుబాటులో ఉండే నాయకులను ఎన్నుకోడానికి ప్రాధాన్యం ఇచ్చిన పాలకొల్లు ఓటర్లు తమ రూటే సెపరేటు అన్నట్లు తీర్పు నిచ్చారు. ఇక గత ఎన్నికల్లో సైతం రాష్ట్రవ్యాప్తంగా ఫ్యాన్ సునామితో టీడీపీ కొట్టుకుపోగా, పాలకొల్లులో మాత్రం వైసీపీ హవాను తట్టుకుని నిలబడ్డారు స్థానిక ఎమ్మెల్యే రామానాయడు. గత ఐదేళ్లుగా ప్రజల మధ్యే ఉంటూ సేవ చేస్తున్న ఎమ్మెల్యే మూడోసారి గెలుపుపై గురిపెట్టారు. ఇక నియోజకవర్గంలో కాపు సామాజికవర్గం ఓట్లు ఎక్కువ కావడంతో ఏ పార్టీ అయినా కాపులకే ప్రాధాన్యం ఇస్తుంటుంది. కానీ, అధికార వైసీపీ మాత్రం వ్యూహం మార్చి బీసీలకు చాన్స్ ఇచ్చింది. నియోజకవర్గంలో మొత్తం లక్షా 90 వేల ఓట్లు ఉండగా, ఇందులో కాపు సామాజికవర్గం ఓట్లు 52 వేలు ఉండగా, బీసీ ఉప కులాలు ఓట్లన్నీ కలిపితే దాదాపు 80 వేల వరకు ఉంటాయి. దీంతో వైసీపీ బీసీలపై ఫోకస్ పెంచింది. ఒకవైపు టీడీపీ నేత, సిట్టింగ్ ఎమ్మెల్యే రామానాయుడు, మరోవైపు బీసీ నేత, వైసీపీ అభ్యర్థి గుడాల గోపి మధ్య పోరు ఆసక్తికరంగా మారింది. ఎలాగైనా రామానాయుడిని కట్టడి చేయాలనే ఉద్దేశంతో అధికార పార్టీ అభ్యర్థిని ఎంపిక చేయడంలో వ్యూహాత్మకంగా అడుగులు వేసింది. ఇన్‌చార్జిగా ఉన్న ఎమ్మెల్సీ కౌరు శ్రీనివాస్‌ను కాదని, ఎవరూ ఊహించిన రీతిలో గుడాల శ్రీహరిరావు అలియాస్ గోపికి టికెట్ ఇచ్చింది. టికెట్ ప్రకటన తర్వాత అధికార పార్టీ కేడర్ అండతో ప్రచార కార్యక్రమంలో దూసుకుపోతున్నారు గోపి. ఎమ్మెల్యే రామానాయుడికి ప్రత్యర్థులుగా పోటీ చేసిన గుణ్ణం నాగబాబు, మేకా శేషుబాబులు పార్టీ అభ్యర్థి విజయం కోసం పనిచేయాలని పార్టీ ఆదేశించింది. అదేసమయంలో ఆ ఇద్దరికి పదవులు ఇస్తామని హామీ ఇచ్చింది. శేషుబాబుకు టీటీడీ సభ్యత్వం, నాగబాబుకు మున్సిపల్ చైర్మన్ పదవులు ఆశచూపినట్లు చెబుతున్నారు. దీంతో ఈ ఇద్దరూ పార్టీ అభ్యర్థి గోపికి సహకరిస్తారని అధిష్టానం భావిస్తోంది. కానీ, ప్రస్తుతానికి వారెవరూ ప్రచారంలో కనిపించడం లేదు. కానీ, అందరినీ కలుపుకుని వెళ్తానని, ఎన్నికల్లో విజయం తనదేనంటూ ధీమా వ్యక్తం చేస్తున్నారు గోపి. అనూహ్యంగా టికెట్ దక్కించుకున్న గోపి?. ఎమ్మెల్యే రామానాయుడికి గట్టిపోటీ ఇస్తున్నారు. ఐతే కూటమితో తమ బలం మరింత పెరిగిందని? ఈ సారి కూడా తనదే విజయం అంటూ ధీమా కనబరుస్తున్నారు ఎమ్మెల్యే రామానాయుడు. టీడీపీ అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని ఒమ్ము చేయనంటున్నారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రచారంలో దూసుకుపోతున్న రామానాయుడు టీడీపీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం, పాలకొల్లు నియోజకవర్గం అభివృద్ధి చెందుతాయంటున్నారు. మొత్తానికి పాలకొల్లులో రెండు పార్టీలు నువ్వా–నేనా అన్నట్లు తలపడుతున్నాయి. ముఖ్యంగా అధికార పార్టీలో సమన్వయం సాధిస్తే సానుకూల ఫలితాలు సాధించే వీలుందనే విశ్లేషిస్తున్నారు పరిశీలకులు. ఎమ్మెల్సీ కౌరు శ్రీనివాస్ అంటీ ముట్టనట్టు ఉండటం, మిగిలిన ప్రధాన నేతలు కూడా ప్రచారానికి దూరంగా ఉండటం వల్ల రాంగ్ సిగ్నల్స్ వెళ్తాయని హెచ్చరిస్తున్నారు. ఇక తెలుగుదేశం పార్టీ కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలను తట్టుకుని నిలబడటం అంత ఈజీ కాదంటున్నారు పరిశీలకులు. ఏదిఏమైనా పాలకొల్లు రాజకీయం హీట్ పుట్టిస్తోంది. వరుసగా మూడోసారి గెలిచి రామానాయుడు హ్యాట్రిక్ సాధిస్తారా? లేక వైసీపీ సంచలన విజయం నమోదు చేస్తుందా? అనేది ఉత్కంఠ రేపుతోంది.

# సంక్షేమ పథకాలు ముంచుతాయా...తేలుస్తాయా

నెల్లూరు : గత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఎదురైన పరిణామాలే.. ఇప్పుడు వైసీపీకి దాపురించాయి. కేంద్రంలోని బిజెపి టిడిపి తో చేతులు కలిపింది. తెలంగాణలో తనకు వ్యతిరేకమైన కాంగ్రెస్ సర్కారు ఉంది. సొంత కుటుంబంలోనే వ్యతిరేకులు ఎక్కువయ్యారు. విపక్షాలన్నీ ఏకమయ్యాయి. ఇన్ని పరిణామాల నడుమ జగన్ ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. దాదాపు ఒంటరి అయ్యారు. గత ఎన్నికలకు ముందు కూడా చంద్రబాబు సేమ్ ఇదే పరిస్థితిని ఎదుర్కొన్నారు. చంద్రబాబు రెక్కలు విరిచి మరి జగన్ ప్రయోజనాల కోసం కేంద్ర పెద్దలతో పాటు కెసిఆర్ పాటుపడ్డారు. కానీ ఈసారి ఒక్క అంశం కూడా జగన్కు కలిసి రావడం లేదు. అందుకే ఆయన కేవలం సంక్షేమ పథకాలపైనే ఆధారపడుతున్నారు. సంక్షేమం పొందిన ప్రతి కుటుంబం తనకు అండగా ఉంటుందని భావిస్తున్నారు. అయితే ఈ క్రమంలో కొన్ని తప్పటడుగులు వేస్తున్నారు. ఎన్నికలకు ముందు తెలుగుదేశం పార్టీకి వ్యతిరేకంగా చాలా సర్వేలు వచ్చాయి. వైసిపి భారీ విక్టరీ సాధిస్తుందని అంచనాలు వెల్లడించాయి. కానీ తెలుగుదేశం పార్టీ లైట్ తీసుకుంది. అవన్నీ పెయిడ్ సర్వేలని కొట్టి పారేసింది. లోటు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని అద్భుతంగా పాలించామని.. మంచి సంక్షేమాన్ని అందించామని.. రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేశామని చంద్రబాబు భావించారు. రాజధాని, పోలవరం, విద్యుత్ విషయాల్లో ప్రజలను మెప్పించామని సంతృప్తి పడ్డారు. తామే కొన్ని రకాల సర్వేలు చేపట్టి అనుకూల ప్రకటనలు ఇప్పించుకున్నారు. కానీ ఫలితాలు వచ్చాక తేలింది తన అభిప్రాయం తప్పు అని. తమకంటే ముందు వైసీపీ విష ప్రచారానికి దిగిందని గుర్తించారు. ఇప్పుడు కూడా వైసీపీ చేస్తున్న తప్పిదం అదే. గత ఐదు సంవత్సరాలుగా సంక్షేమ పథకాలను రాజకీయాలకు అతీతంగా అమలు చేశామని.. నేరుగా ప్రజల అకౌంట్లో డబ్బులు వేశామని.. అందుకే అంత తమకే ఓట్లు వేస్తారని వైసీపీ నేతలు ఆశపడుతున్నారు. జాతీయ సర్వేలను తప్పుపడుతున్నారు. కూటమికి అనుకూలంగా వచ్చే సర్వేలను ఫేక్ గా తేల్చుతున్నారు. వాస్తవానికి సర్వే సంస్థలను వైసీపీయే కొనుగోలు చేస్తోందని.. ఆ పార్టీకే అటువంటి ఆలోచన, ఆర్థిక పరిస్థితి ఉందన్నది సగటు ప్రజల్లో ఉన్న అభిప్రాయం. అయితే ప్రభుత్వంపై విపరీతమైన వ్యతిరేకత ఉందని తెలిసి కూడా వైసిపి అనుకూల సర్వే సంస్థలు.. ఏకపక్షంగా ఫలితాలను కట్టబెడుతున్నాయి. ఇక్కడే అనుమానాలకు బలం చేకూరుతోంది. అనుకూలంగా వస్తే ఒకలా.. ప్రతికూలంగా వస్తే వైసీపీ వ్యవహరిస్తుండడం కూడా ప్రజల్లోకి బలంగా వెళుతోంది. అంతిమంగా అది వైసీపీకి నష్టం చేకూరుస్తుంది.


# మద్య నిషేధం పై నోరు విప్పని జగన్

రాజమండ్రి : జగన్ చేసింది చెబుతారు.. చెప్పింది చేస్తారు'? తమ అధినేత గురించి వైసిపి నేతలు చెప్పుకునే మాట ఇది. కానీ గత ఎన్నికల్లో ప్రజలకు చాలా హామీలు ఇచ్చారని.. వాటిని అమలు చేయలేకపోయారని ఒప్పుకునేందుకు మాత్రం ఇష్టపడరు. పచ్చని కాపురాల్లో మద్యం చిచ్చు పెడుతోంది. మానవ సంబంధాలు మంట కలిసిపోతున్నాయి. అందుకే తాను అధికారంలోకి వచ్చిన మరుక్షణం మద్య నిషేధం చేస్తామని జగన్ విపక్షనేతగా హామీ ఇచ్చారు. కానీ గత ఐదేళ్లుగా మద్య నిషేధం మాట అటు ఉంచితే.. చిత్ర విచిత్రమైన మద్యం పాలసీలను ప్రవేశపెట్టి.. మద్యం ధరను పెంచి.. నాసిరకం బ్రాండ్లు అమ్మించి.. ప్రజారోగ్యంతో చెలగాటం ఆడి.. ప్రజల విలువైన ప్రాణాలు కోల్పోవడానికి కారణమయ్యారు. ఇప్పుడు ఆ మద్య నిషేధం మాటనే మరిచిపోయారు. ఎన్నికల్లో కూడా అదే రకమైన హామీలు ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత సారీ చెప్పారు. ఇప్పటికిప్పుడు మద్య నిషేధం అమలు చేయలేనని చేతులెత్తేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదని.. ఏటా 25 శాతం షాపులను తగ్గించి.. నాలుగు సంవత్సరాల్లో సంపూర్ణ మద్య నిషేధం దిశగా అడుగులు వేస్తానని ప్రకటించారు. నాసిరకం మద్యంతోపాటు ధరలను పెంచితే మందుబాబులు అటువైపు రావడం మానేస్తారని ఏవేవో కల్లబొల్లి మాటలు చెప్పారు. కానీ ఏటా 25 శాతం షాపుల తగ్గింపు మాటను పక్కన పెట్టారు. పర్యాటకం మాటున బార్లు ఏర్పాటు చేశారు. మరిన్ని అవుట్లెట్ దుకాణాలను నెలకొల్పారు. పచ్చి పచ్చిగా చెప్పాలంటే.. ప్రతి గ్రామానికి మద్యాన్ని అందుబాటులోకి తెచ్చారు. వైసిపి మద్యం పాలసీ ఆ పార్టీ నేతలకు కాసులు కురిపించింది. అప్పటి వరకు ఉన్న ప్రైవేటు మద్యం పాలసీని జగన్ రద్దు చేశారు. ప్రభుత్వమే నేరుగా దుకాణాలను నడిపేందుకు నిర్ణయించారు. దేశంలో ఎక్కడా లేని బ్రాండ్లను అందుబాటులోకి తెచ్చారు. ఆ బ్రాండ్లన్నీ వైసిపి బడానేతలవి కాగా.. షాపుల నిర్వహణ, వాటికి అద్దె నిర్ణయం, సిబ్బంది నియామకం వంటి వాటితో మరికొందరు చోటా నేతలు లబ్ది పొందారు. ఇక దొంగ సారా, మద్యం తయారుచేసి కింది స్థాయి నేతలు బాగుపడ్డారు. బాగుపడని వారి జాబితాలో ప్రజలే ఉన్నారు. అత్యధిక ధర చెల్లించి, నాసిరకం మద్యం తాగి, ఎన్ని రకాల రుగ్మతలు తెచ్చుకోవాలో.. అన్నీ తెచ్చుకున్నారు. వేలాదిమంది నకిలీ మద్యం తాగి చనిపోయారు. కానీ అవన్నీ అనారోగ్య జాబితాలోకి వెళ్లిపోయాయి. ఇప్పుడు అదే జగన్ మరోసారి ఓట్లు అడగడానికి ప్రజల మధ్యకు వస్తున్నారు. మద్య నిషేధం గురించి ఆయన ఒక్క మాట కూడా చెప్పడం లేదు. ప్రజలకు పంచడం ద్వారా రాజకీయాలు చేస్తున్న ఆయన.. తాను ఒక హామీ ఇచ్చాను అన్న విషయం పూర్తిగా మరిచిపోయారు.

# ఏపీలో వారసులొస్తున్నారు...

తిరుపతి : ఎన్నికల్లో రాజకీయ వారసులు హాట్ టాపిక్. అన్ని పార్టీల నుంచి చాలామంది వారసులు బరిలో దిగారు. ప్రధానంగా వైసీపీ నుంచి చాలామంది వారసులకు టికెట్లు లభించాయి. తాము యాక్టివ్ గా ఉన్న సమయంలోనే వారసులకు లైన్ క్లియర్ చేయాలని చాలామంది నేతలు భావించారు. తమ పలుకుబడిని ఉపయోగించుకుని టిక్కెట్లు దక్కేలా చేశారు. అయితే ఇలా బరిలో దిగిన వారసులు గెలుపొందుతారా? లేదా? అన్న బలమైన చర్చ నడుస్తోంది. అధికార పక్షం వైసిపి తో పాటు టిడిపి నుంచి పెద్ద ఎత్తున వారసులు బరిలో దిగారు. అధికార వైసీపీ నుంచి తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి కుమారుడు అభినయ్ రెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుమారుడు మోహిత్ రెడ్డి, బందరు ఎమ్మెల్యే పేర్ని నాని కుమారుడు కృష్ణమూర్తి, రామచంద్రపురం ఎమ్మెల్యే పిల్లి సుభాష్ కుమారుడు సూర్యప్రకాష్, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే ముస్తఫా కుమార్తె ఫాతిమాకు వైసిపి హై కమాండ్ అవకాశం ఇచ్చింది. అయితే ఇందులో గుంటూరు, బందరు వరకు పరవాలేకున్నా.. చంద్రగిరి, తిరుపతి, రామచంద్రపురంలో ఇబ్బందికరంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇక్కడ వారు టఫ్ ఫైట్ ఎదుర్కొంటున్నట్లు సమాచారం. తెలుగుదేశం పార్టీకి సంబంధించి కోవూరు నుంచి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సతీమణి ప్రశాంతి రెడ్డి, ప్రత్తిపాడు నుంచి ఇటీవల మృతి చెందిన పరుపుల రాజా సతీమణి సత్యప్రభ, వెంకటగిరి నుంచి మహిళా కోటాలో మాజీ ఎమ్మెల్యే కోరుగొండ్ల రామకృష్ణ కుమార్తె లక్ష్మి ప్రియ, శ్రీకాళహస్తి నుంచి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి కుమారుడు సుధీర్ రెడ్డి, కమలాపురం నుంచి పుత్తా నరసింహారెడ్డి కుమారుడు చైతన్య రెడ్డి, పుట్టపర్తి నుంచి పల్లె రఘునాథ్ రెడ్డి కోడలు సింధూర రెడ్డి, కదిరి నుంచి మాజీ ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్ సతీమణి యశోదాదేవి పోటీ చేస్తున్నారు. వీరు సైతం వైసీపీ అభ్యర్థుల నుంచి గట్టి ఫైట్ ఎదుర్కొంటున్నారు. ప్రచార పర్వంలో బిజీగా ఉన్నారు. గెలుపు కోసం సర్వశక్తులు ఒడ్డుతున్నారు. మరి ఎంత వరకు సక్సెస్ అవుతారో చూడాలి.

# బొండా ఉమా చుట్టూ రాయి...రాజకీయం



విజయవాడ : ఏపీలో ఇప్పుడు రాళ్ల రాజకీయం నడుస్తోంది. సీఎం జగన్ పై గులకరాయితో దాడి జరిగిన తర్వాత.. ఇదో రాజకీయ అంశంగా మారిపోయింది. అధికార విపక్షాల మధ్య పెద్ద ఫైట్ నడుస్తోంది. అయితే ఈ గులకరాయి దాడి అటు తిరిగి ఇటు తిరిగి.. టిడిపి సీనియర్ నేత బొండా ఉమాపై పడింది. ఈ ఘటనకు పాల్పడింది ఐదుగురు యువకులని.. వారంతా మైనర్ లేనని ప్రచారం జరుగుతోంది. అయితే ఇప్పుడు బోండా ఉమా అనుచరుడిని పోలీసుల అదుపులోకి తీసుకున్నారు. వాళ్ల నుంచి స్టేట్మెంట్లు తీసుకొని ఉమా పై కేసుల నమోదుకు ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. సకల శాఖ మంత్రి సజ్జల రామకృష్ణారెడ్డి డైరెక్షన్లో పోలీసులు ప్లాన్ చేస్తున్నట్లు టిడిపి నేతలు అనుమానిస్తున్నారు. వాస్తవానికి బోండా ఉమాను ఏనాడో టార్గెట్ చేశారు. పల్నాడులో ఆయనపై దాడి కూడా జరిగింది. పోలీస్ కేసులకు సంబంధించి చిక్కలేదు. ఇప్పుడు ఈ గులకరాయి దాడి ఎపిసోడ్ ని తీసుకుని అరెస్టు చేయాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. అందుకే ఇప్పుడు వడ్డెర బస్తీలో పిల్లలను పావులుగా వాడుకుంటున్నారు. వారిచ్చిన స్టేట్మెంట్తో బోండా ఉమా అనుచరుడిపై పడ్డారు. ఆయన ఇచ్చిన స్టేట్మెంట్ ప్రకారం ఇప్పుడు బోండా ఉమా పై చర్యలకు ఉపక్రమించనున్నారు. అయితే ఈ బలవంతపు స్టేట్మెంట్లు న్యాయస్థానంలో పనిచేయవు. కానీ ఎన్నికల ముంగిట ఇబ్బంది పెట్టాలనుకుంటున్న తరుణంలో.. ఉమాను అరెస్ట్ చేసే చాన్స్ కనిపిస్తోంది. అయితే ఇది కోర్టులో నిలబడే అవకాశం లేదు కానీ.. అరెస్టు చేసి జైల్లో ఉంచడం ద్వారా బోండా ఉమా ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయాలని చూస్తున్నారు. అయితే ప్రస్తుతం ఏపీలో యంత్రాంగం ఎలక్షన్ కమిషన్ పరిధిలో ఉంది. కానీ ఇక్కడ ప్రభుత్వం మాటే చెల్లుబాటు అవుతోంది. ఇప్పటికీ ప్రభుత్వ పెద్దల ఆదేశాలతో చాలామంది అధికారులు విపక్షాలపై ఉక్కు పాదం మోపుతున్నారు. పొరుగున ఉన్న తెలంగాణలో జరుగుతున్న పరిణామాలు వారికి కనిపించడం లేదు. కెసిఆర్ కూడా ఇదే మాదిరిగా వ్యవహరించారు. ఆయనకు చాలామంది అధికారులు సహకరించారు. ఇప్పుడు వారంతా బాధపడుతున్నారు. ఏపీలో కూడా అటువంటి పరిస్థితి తలెత్తే అవకాశం ఉంది. అధికారులు జాగ్రత్త పడుకుంటే మూల్యం తప్పదు.

# గన్నవరం.. ఎవరికి వరం



విజయవాడ : ఏపీలో అత్యంత కీలక నియోజకవర్గాల్లో గన్నవరం ఒకటి. అక్కడ వల్లభనేని వంశీ మోహన్ ప్రాతినిధ్యం వహించడమే అందుకు కారణం. గత ఎన్నికల్లో టిడిపి ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన వైసీపీలోకి ఫిరాయించారు. వైసీపీ నుంచి ఎన్నికైన ఎమ్మెల్యేల కంటే ఘోరంగా తెలుగుదేశం నాయకత్వంపై మాట్లాడడంలో వంశీ ముందుండేవారు. అందుకే ఈసారి ఎలాగైనా వంశీని ఓడించాలని టిడిపి ప్రయత్నిస్తోంది. బలమైన అభ్యర్థిని బరిలో దించుతోంది. ఎట్టి పరిస్థితుల్లో వంశీ గెలవకూడదు అన్న కృత నిశ్చయంతో టిడిపి ఉంది. గన్నవరం తెలుగుదేశం పార్టీకి కంచుకోట. 2009, 2014, 2019 ఎన్నికల్లో వరుసగా ఆ పార్టీయే గెలుస్తోంది. అయితే ఇందులో రెండుసార్లు వంశి ఎమ్మెల్యేగా గెలవగా.. గత ఎన్నికల్లో గెలిచిన తర్వాత వైసీపీలోకి ఫిరాయించారు. ఈ ఎన్నికల్లో వల్లభనేని వంశీ వైసీపీ అభ్యర్థి అయ్యారు. గత ఎన్నికల్లో ఆయనపై పోటీ చేసిన వైసీపీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు ఇప్పుడు టిడిపి అభ్యర్థిగా మారారు. వంశీ వైసీపీలోకి ఫిరాయించడంతో.. వైసీపీలో ఉన్న యార్లగడ్డ వెంకట్రావును టిడిపిలోకి రప్పించి టికెట్ కట్టబెట్టారు. ప్రస్తుతం ఈ ఇద్దరూ పోటా పోటీగా ప్రచారం చేసుకుంటున్నారు. గెలుపు పై గట్టి ధీమాతో ఉన్నారు. యార్లగడ్డ వెంకట్రావు బలమైన అభ్యర్థి. ఈ నియోజకవర్గ టిడిపికి కంచుకోట కావడంతో కలిసి వచ్చే అంశం. పైగా వల్లభనేని వంశీ మోహన్ చంద్రబాబు భార్యపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో.. నియోజకవర్గంలోని కమ్మ సామాజిక వర్గం ఏకతాటి పైకి వచ్చింది. తెలుగుదేశం పార్టీకి అండగా నిలుస్తోంది. మరోవైపు ప్రభుత్వ వ్యతిరేకత స్పష్టంగా ఉంది. గత ఎన్నికల్లో తక్కువ మెజారిటీతో యార్లగడ్డ వెంకట్రావు ఓడిపోయారు. ఆయనపై ప్రజల్లో సానుభూతి వ్యక్తం అవుతోంది. మరోవైపు వల్లభనేని వంశీ మోహన్ కు వ్యక్తిగత ఇమేజ్ ఉంది. వైసిపి ప్రభుత్వం పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేస్తుండడంతో కలిసి వస్తుందని వంశీ భావిస్తున్నారు. అయితే ఇరుపాక్షాల్లో కూడా విజయంపై ధీమా కనిపిస్తోంది. అందుకే ఇక్కడ గెలుపోటములను అంచనా వేయడం కష్టతరంగా మారుతోంది.

# విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ,
పాఠకుల విశేష ప్రజాదరణ పొందుతూ
విజయవంతంగా రెండు తెలుగు రాష్ట్రాలలో నడపబడుతున్న
'ప్రజాకలం' తెలుగు దినపత్రికకు
జర్నలిజంపై ఆసక్తి, తెలుగు భాష పట్ల అవగాహన కలిగి
వ్రాయడం, చదవడంతో పాటు ప్రస్తుత సమాజం పట్ల బాధ్యత
కలిగిన విలేకరులు అన్ని జిల్లాల నుండి బ్యూరో ఇన్‌చార్జ్‌లు, స్టాఫ్
రిపోర్టర్లు మండలాల వారిగా కావలెను.

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
తెలుగు దినపత్రిక

తెలంగాణలో జిల్లాల వారిగా ఇంఛార్జ్ కావలెను



సంప్రదించాల్సిన నంబరు: 9010972526

ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల వారిగా ఇంఛార్జ్ కావలెను

## ప్రభుత్వం తరపున అన్ని విధాలా కాలనీలలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

### చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంఛార్జి వి.జగదీశ్వర్ గౌడ్

శేర్లింగంపల్లి ప్రజాకలం న్యూస్ ప్రతినిధి: ఏప్రిల్ 20

శనివారం ఉదయం కొండాపూర్ డివిజన్ పరిధిలోని అమర్ సొసైటీలో అనేక కాలనీ అసోసియేషన్ సభ్యులతో అల్పాహారం కార్యక్రమంలో పాల్గొన్నారు,



చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి .డాక్టర్.జి.రంజిత్ రెడ్డి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని, ప్రభుత్వం తరపున అన్ని విధాలా కాలనీలలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు,పదేళ్ల బీజేపీ పాలనలో దేశంలో అభివృద్ధి మాటే లేకుండా పోయిందన్నారు. సంక్షేమ పథకాలు కనుమరుగయ్యాయన్నారు. కార్పొరేట్ శక్తుల కోసమే బీజేపీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పేద,మధ్య తరగతి ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## డిఎంహెచ్వో పాపారావు కు సన్మానం



తుర్కపల్లి(ప్రజాకలం) : యాదాద్రి భువనగిరి జిల్లా నూతన డిఎంహెచ్వో పాపారావును శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో యాదాద్రి భువనగిరి జిల్లా సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పిసికే నర్సింగరావు ,ప్రధాన కార్యదర్శి కంది గట్ల లక్ష్మయ్య గౌడ్, తుర్కపల్లి మండల అధ్యక్షుడు పెండెం రవి, ఆర్గనైజింగ్ సెక్రటరీ శంకర్, సహాయ కార్యదర్శి సుధాకర్ పాల్గొన్నారు

## దళారులను నమ్మి మోసపోవద్దు



తుర్కపల్లి(ప్రజాకలం) : రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని మండల స్పెషల్ ఆఫీసర్ ,ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జినుకల శ్యాంసుందర్ అన్నారు. శనివారం తుర్కపల్లి మండలం పల్లెపహాడ్ ,చిన్న లక్ష్మాపురం, ములకలపల్లి ,వాసాలమర్రి, వీరారెడ్డిపల్లి ,గంధ మల్ల గ్రామాల్లో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలలో రైతులు వడ్లను అమ్మి మంచి ధరను పొందాలని అన్నారు. వడ్లను అమ్మే రైతులు ఆధార్ కార్డు, బ్యాంకు పాస్బుక్కు, పట్టా పాస్ పుస్తకం జిరాక్స్ కాపీలను సెంటర్ ఇన్చార్జి కు ఇవ్వాలని కోరారు. ధాన్యం తూకం వేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి. ఝాన్సీ లక్ష్మీబాయి, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్ ,మనీ ప్రసాద్, సతీష్ కుమార్ ,సాయికిరణ్, ముజీబ్, ఏఈవోలు ఉమారాణి, దివ్య, పృధ్వి, తిరుమల రావు, పిఎసిఎస్ సీసీలు నారా రమేష్ ,బోరెడ్డి జనార్దన్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు

## కస్తూర్బా విద్యాలయంలో వైద్య శిబిరం



తుర్కపల్లి(ప్రజాకలం) : తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలో గల కస్తూరిబా పాఠశాలలో వైద్య శిబిరాన్ని నిర్వహించి 147 మంది విద్యార్థినులకు పరీక్షలు నిర్వహించినట్లు, తుర్కపల్లి మండల కేంద్రంలోని ఎస్టీ హాస్టల్లో హాస్టల్లో వైద్య శిబిరాన్ని నిర్వహించి 38 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు మండల స్పెషల్ ఆఫీసర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జినుకల శ్యాంసుందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పిహెచ్ సి డాక్టర్ల ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించినట్లు అనంతరం విద్యార్థులకు వండించే భోజనంను పరిశీలించినట్లు ,హాస్టల్ పరిసరాలను పరిశీలించినట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి. ఝాన్సీ లక్ష్మీబాయి, డాక్టర్ రుచిరా, డాక్టర్ రాహుల్ గౌడ్, డాక్టర్ సూర్యప్రకాష్, కస్తూరిబా పాఠశాల ఎస్ ఓ అనిత, విద్యార్థినులు, విద్యార్థులు, పాల్గొన్నారు

## ప్రభుత్వ పాలిటెక్నిక్ లెక్చరర్ ఎంట్రెన్స్ లో వలిగొండ వాసికి రాష్ట్రస్థాయి 5 వ ర్యాంక్



వలిగొండ ఏప్రిల్ 21 ప్రజాకలం: టీఎస్పీఎస్సీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పాలిటెక్నిక్ లెక్చరర్ ఎంట్రెన్స్ పరీక్ష ఫలితాలల్లో వలిగొండ పట్టణ కేంద్రానికి చెందిన మోటే శ్రీనివాస్ రాష్ట్ర స్థాయి 5 వ ర్యాంక్ సాధించినట్లు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం ప్రకటించిన ప్రభుత్వ పాలిటెక్నిక్ లెక్చరర్ ఎంట్రెన్స్ ఎలక్ట్రానిక్స్ విభాగంలో రాష్ట్ర స్థాయిలో 5 వ ర్యాంక్ సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బంధు మిత్రులు శ్రీనివాస్ ను ప్రత్యేకంగా అభినందించారు.

## మహిళలను బెదిరించి చోరీకి పాల్పడ్డ గుర్తు తెలియని వ్యక్తులు



వలిగొండ ఏప్రిల్ 21 ప్రజాకలం: మండల కేంద్రంలోని సాయినగర్ కాలనీలో ఇంటిపై నిద్రిస్తున్న మహిళలను ఇనుప రాడులతో బెదిరించి చోరీకి పాల్పడ్డ ఘటన శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలో సాయినగర్ కాలనీలోని భీమిడి మధుసూదన్ రెడ్డి ఇంట్లో శుక్రవారం మధ్య రాత్రి మధుసుదన్ రెడ్డి వేరే ఊరికి వెళ్ళాడు.ఆయన తల్లి, భార్య ఇంటిపైన నిద్రిస్తున్న సమయంలో మెట్లపై నుండి ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు పైకి ఎక్కి వారిని ఇనుప రాడ్లతో చంపుతామని బెదిరించారు. ఒక వ్యక్తి వారి వద్దనే కాపలా ఉండి మరొక వ్యక్తి కిందకు వచ్చి తాళం విరగకొట్టి ఇంట్లోకి ప్రవేశించి ఇంట్లోని 2 భీరువాల తాళాలు పగులగొట్టి బీరువాలో ఉన్న (3,1/2) మూడున్నర తులాల బంగారు గొలుసు,30 తులాల వెండి ఆభరణాలు,10 వేల నగదు దొంగిలించి వెళ్లిపోయారు.ఆమె వెంటనే అప్రమత్తమై ఆమె కుమారునికి, కుటుంబ సభ్యులకు తేలిపి, చుట్టూ పక్కల వారికి తెలిపగా వారు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకొని పై అధికారులకు సమాచారం ఇవ్వడంతో భువనగిరి అడిషనల్ డిసిపి లక్ష్మి నారాయణ,చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి,రామన్నపేట సిఐ వెంకటేశ్వర్లు వేలి ముద్రల నిపుణులు ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టి బాధితుడు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై మహేందర్ లాల్ తెలిపారు.

## మల్లు రవి ని భారీ మెజార్టీతో గెలిపించాలి

### - కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి



మహేశ్వరం,ఏప్రిల్ 20, (ప్రజా కలం) కల్వకుర్తి నియోజవర్గం మాడ్గుల మండలలో ముఖ్య నాయకుల కార్యకర్తల సమావేశం ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి, కల్వకుర్తి శాసనసభలు కాశిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు. అనంతరం రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే ప్రజలు దేశవ్యాప్తంగా గత 10 ఏళ్లలో బిజెపి వారు బిఆర్ఎస్ దోపిడి పాలన తో విసిపోయారని తెలిపారు, అదే క్రమంలో గడిచిన 100 రోజుల్లోనే కాంగ్రెస్ ఇచ్చిన మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు మహాలక్ష్మి, రైతు భరోసా, ప్రతి కుటుంబానికి 200 ఉచిత విద్యుత్,యువ వికాసం హామీలను మొన్న జరిగిన తుక్కుగూడ తెలంగాణ జన జాతర సభలో 5 నయా పథకాలు ప్రజలు గుర్తించాలని రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహా రెడ్డి అన్నారు. అదేవిధంగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ నుంచి మన ప్రియతమ నాయకుడు మల్లు రవి గారిని భారీ మెజార్టీతో గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరంలో బిఆర్ఎస్ కు బిగ్ షాక్

### కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ చేరిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు టీపిపిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి



మహేశ్వరం, ఏప్రిల్ 20 (ప్రజా కలం) మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం లోని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాక్కజి,రాజు, శ్రీనివాస్,సర్వయ్య, బాలేష్ ప్రశాంత్,వెంకటేష్, ఈశ్వర్, శివరాజ్ బాలయ్య, లింగం ఆనందం, వెంకటేష్ సత్యనారాయణ, మనయ్య, మల్లయ్య జంగయ్య, తులసి బాబు ముఖ్య నాయకులు భారీ ఎత్తున చేవెళ్లపార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపుతూ మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో,మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టీపిపిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి, మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకిశ్వర్ ముదిరాజ్,కూన యాదయ్య, ఒత్తుల రఘుపతి, పోతర్ల తిరుపతయ్య,లాజర్, జంగయ్య,అల్లె కుమార్, పోతర్ల సాంబయ్య, నరసింహ, ఏపూరి నరసింహ, శివ కుమార్, వెంకటేష్ గౌడ్, ఒగ్గు శంకర్,శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## బ్రాహ్మణ సంక్షేమ కోసం ముఖ్య మంత్రి ని కలిసిన తులసి శ్రీనివాస్, మంగు రాఘవరావు

మహేశ్వరం, ఏప్రిల్ 20 (ప్రజా కలం) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని వారి నివాసంలో ఐటీ శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు ప్రభుత్వ సలహాదారులు అరికెల వేణుగోపాలరావు బ్రాహ్మణ పెద్దలు తులసి శ్రీనివాస్ గార్ల ఆధ్వర్యంలో వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి బ్రాహ్మణ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలు నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ నూతన కార్యవర్గ కమిటీని ఏర్పాటు చేయకపోవడం నిర్వహణ ఆగిపోవడం దానివల్ల చాలా మంది నిరుద్యోగ బ్రాహ్మణులు ఔత్సాహిక పరిశ్రమలు ఏర్పాటు చూసుకోవాలని ఉద్దేశంతో బెస్ట్ స్కీం కొరకు అప్లై చేసుకున్న వివేకానంద విద్యా సంబంధించి విదేశాల లో ఉన్నత విద్య అభ్యసిస్తున్న



విద్యార్థులు వారి తల్లిదండ్రులు పడుతున్న వేదనలను తెలిపి బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ తిరిగి త్వరితగతిన పనిచేసేటట్లు చూడాలని ముఖ్యమంత్రి ని బడంగ్పేట్ నగర బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు మంగు రాఘవరావు, ఉపాధ్యక్షుడు మంత్రాల శ్రీరామమూర్తి కార్యవర్గ సభ్యులు నవీన్ కుమార్ శంకర్రావు విజయలక్ష్మి కార్యవర్గ సభ్యులు కోరారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలి



శామీర్ పేట, ఏప్రిల్ 20 (ప్రజా కలం) : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని డిసిసి అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి కోరారు. శనివారం తూముకుంట మున్సిపల్ పరిధిలోని అంతాపల్లిలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 22న అంతయిపల్లి పరిధిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. 22న సునీత మహేందర్ రెడ్డి నామినేషన్ దాఖలు చేస్తున్నట్లు చెప్పారు. నామినేషన్ అనంతరం బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ వజ్రాష్ యాదవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపి ఎంపీగా బూర నర్సయ్యను గెలిపించాలని ఇంటింటి ప్రచారం



వలిగొండ ఏప్రిల్ 21 ప్రజాకలం:మండల కేంద్రంలో సోమవారం బిజెపి నాయకులు భువనగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ను ఎంపీగా గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిఎన్ రెడ్డి మాట్లాడుతూ బూర నర్సయ్య ను ఎంపీగా గెలిపిస్తే భువనగిరి ప్రాంతాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తారని,కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు.ప్రపంచంలోనే దేశాన్ని అగ్రగామిగా నిలబెట్టిన ఘనత మోదీకే దక్కిందని, వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో మోదీ ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని జోస్యం చెప్పారు. ప్రతి పక్షాల నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏలె చంద్రశేఖర్,బందారపు లింగ స్వామి,రాచకొండ కృష్ణ,అశోక్ రెడ్డి,బచ్చు శ్రీనివాస్,మారోజు అనిల్ కుమార్,దోగిపర్తి సంతోష్,అవిశెట్టి సంతోష్, మచ్చగిరి,కొత్త రాంచంద్రం, వెంకటేశం,మురళి,తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం ఎంపీ అభ్యర్థి జహంగీర్ ఇంటింటి ప్రచారం



వలిగొండ ఏప్రిల్ 21 ప్రజా కలం: ప్రస్తుతం జరుగ నున్న పార్లమెంట్ ఎన్నికల భువనగిరి సిపిఎం ఎంపీ అభ్యర్థి ఎండి జహంగీర్ శనివారం మండల పరిధిలోని పులిగిల్లలో సిపిఎం నాయకులతో కలిసి ఇంటింటి ప్రచార నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అను నిత్యం ప్రజల కోసం పోరాడుతున్నానని,ప్రతి ఒక్కరు ఆలోచించి ఓటు వేయాలని అన్నారు.వచ్చే ఎన్నికల్లో గెలిపిస్తే ప్రజల కోసమే పోరాడతానని అన్నారు.ప్రచారంలో ఆయనకు మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు.జహంగీర్ ఎంపీగా గెలవాలని కోరుతూ పులిగిల్లకు చెందిన సిపిఎం సీనియర్ నాయకుడు వరికుప్పల యాదయ్య 10 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో కొమ్మిడి లక్ష్మారెడ్డి, కొండమడుగు నరసింహ,నారి ఐలయ్య,జగదీష్,మాటూరు బాలరాజు,ఆవనగంటి వెంకటేశం,సిర్పంగి స్వామి,గడ్డం వెంకటేష్,కళ్లెం సుదర్శన్ రెడ్డి,వాకిటి వెంకటరెడ్డి,కందడి సత్తిరెడ్డి,బుగ్గ చంద్రమౌళి,దొడ్డి బిక్షపతి,వడ్డేమాన్ వెంకటయ్య, బుగ్గ ఐలయ్య,వేముల చంద్రయ్య,వరికుప్పల యాదమ్మ,వేముల రమణమ్మ,మౌనిక,వడ్డెమని ధనలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

## న్యాయం చేయాలని ప్లాట్ల యజమానులు డిప్యూటీ తహసిల్దార్ కి వినతి పత్రం



భూదాన్ పోచంపల్లి: (ప్రజా కలం ప్రతినిధి) 20 ఏళ్ల క్రితం ప్లాట్లు కొనుగోలు చేసిన తమ స్థలాల్లోకి కొందరు వ్యక్తులు వచ్చి తమ భూమి అని కడీలను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని డిప్యూటీ తహసిల్దార్ నాగేశ్వరరావుకి శనివారం వినతిపత్రం అందజేశారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని దేశ్ ముఖి గ్రామంలోని 1, 9 సర్వే నెంబర్లలో దాదాపు 20 ఏళ్ల క్రితం చేసిన వెంచర్లో ప్లాట్లు కొనుగోలు చేసినట్లు తెలిపారు. కానీ కొందరు వ్యక్తులు తమకు పాస్ పుస్తకాలు ఉన్నాయని ఈ స్థలం మాదే అని ప్లాట్ల కడీలను ధ్వంసం చేశారన్నారు. సమగ్ర విచారణ చేయకుండానే ప్లాట్ల స్థలాల్లో మంజూరు చేసిన పాస్ పుస్తకాలను రద్దు చేయాలన్నారు. అక్రమంగా పాస్ బుక్ మంజూరు చేసిన అధికారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఎంపీటీసీ సభ్యుడు చిల్లర జంగయ్య, దుర్గం నరేష్, దుర్గం రాజు, గుండాల రాజారాం, నూకల అశోక్ పాల్గొన్నారు.

## రివార్డును అందుకున్న తుర్కపల్లి ఎస్సై

తుర్కపల్లి(ప్రజాకలం) యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి జోన్ పరిధిలోని 5 పోలీస్ స్టేషన్లో నిద్రిస్తున్న మహిళ మెడల్ నుంచి దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. ఈ దొంగతనాల ముఠాను అరెస్టులో కీలక పాత్ర పోషించిన తుర్కపల్లి ఎస్సై తక్కువద్దీన్ కు రాచకొండ సిపి తరుణ్ జోష్ శనివారం రివార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి డిసిపి రాజేష్ చంద్ర పాల్గొన్నారు



## ఆర్థిక సహాయం అందజేత



అడ్డ గూడూరు, ఏప్రిల్ 20 (ప్రజాకలం ప్రతినిధి అడ్డగూడూరు మండలంలోని చిన్నపడిశాల గ్రామానికి చెందిన పూజారి యాదయ్య గౌడ్(58) ఇటీవల తాడిచెట్టు నుంచి కింద పడి మృతి చెందాడు. శుక్రవారం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి రూ.25 వేలు, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు రూ.5వేలు మృతుడి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ నాయకులు కొప్పుల చంద్రారెడ్డి ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో కోట విద్యాసాగర్ రెడ్డి , కొప్పుల ఉపేందర్ రెడ్డి, బూషిపాక చెన్నయ్య, చుక్క రాములు, చుక్క నరసయ్య ,అల్లే సుధాకర్, అల్లే ఇసాక్ , రావుల శ0బయ్య, నాయకులు ఉన్నారు.

## నేటి యువత క్రీడల పట్ల ఆసక్తి చూపించాలి

### కోళ్ల పడకల్ ప్రీమియర్ లీగ్ ను ప్రారంభించిన ఎస్ క్రాంతి, గ్రామ అధ్యక్షుడు ఎలుకటి రఘుపతి



మహేశ్వరం, ఏప్రిల్ 20 (ప్రజా కలం) : నేటి యువత క్రీడల పట్ల ఆసక్తి చూపించాలని ఎస్ క్రాంతి, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు ఎలుకటి రఘుపతి అన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రం కోళ్ల పడకల్ గ్రామంలో కోళ్ల పడకల్ ప్రీమియర్ లీగ్ ను ఎస్ క్రాంతి, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు ఎలుకటి రఘుపతి ప్రారంభించారు. అనంతరం ఎస్ క్రాంతి అండ్ టీం కి క్రికెట్ జెర్సీ బి.ఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులుఎలుకటి రఘుపతి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యువత అన్ని రంగాలలో రాణించి అందరికీ ఆదర్శంగా నిలవాలని వారన్నారు. క్రీడలతోనే మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా నీటి సరఫరా చేసే వారి పై కఠిన చర్యలు

### - రాజేంద్రనగర్ ఎమ్మార్వో రాములు

### - శివరాంపల్లి లో వాటర్ ప్లాంట్ సీజ్ చేసిన రాజేంద్రనగర్ రెవిన్యూ అధికారులు



రాజేంద్రనగర్ ఏప్రిల్ 20 (ప్రజా కలం) అక్రమంగా నీటి సరఫరా చేసే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని రాజేంద్రనగర్ ఎమ్మార్వో బొమ్మ రాములు తెలిపారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శివరాంపల్లి ప్రాంతంలో అక్రమంగా నీటి సరఫరా చేస్తున్న ప్లాంటు ను తహసీల్దార్ ఆదేశాల మేరకు రెవెన్యూ సిబ్బంది సీజ్ చేయడం జరిగింది. అక్రమంగా నీటి సరఫరా చేసే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని రాజేంద్ర నగర్ తహసీల్దార్ బొమ్మ రాములు హెచ్చరించారు. స్థానిక ప్రజలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రవిని అధికారులు చర్యలు చేపట్టారు. ఎండాకాలంలో ప్రజలు నీటి ఇబ్బందులు పడుతుంటే అక్రమ నీటి సరఫరా చేస్తే కచ్చితంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మార్వో హెచ్చరించారు.

## చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

భూదాన్ పోచంపల్లి : (ప్రజా కలం) పురపాలక కేంద్రంలోని టిడిపి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలని టిడిపి కార్యకర్తలు కేకు కట్ చేసుకుని ఘనంగా నిర్వహించారు. స్థానిక పద్మా నగర్ కాలనీలో నీ అంగన్వాడీలో బాల బాలికలకు బిస్కెట్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ కార్యదర్శి భారత ఆంజనేయులు, పట్టణ టిడిపి గౌరవ అధ్యక్షులు భారత భూషణ్, గౌరవ అధ్యక్షులు గంజి కృష్ణ, మండల టిడిపి అధికార ప్రతినిధి ఆకుల సత్యం, కొక్కుల మహేష్, వనం శంకర్, చిలువేరు గోవర్ధన్, వేముల వాసుదేవ్, వలందాస్ బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.



# చేవెళ్ల గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయం

## కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు కోసం కృషి చేద్దాం

### - బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**మహేశ్వరం, ఏప్రిల్ 20 (ప్రజాకలం)**

చేవెళ్ల గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయం అని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు.మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపల్ రావురాల గ్రామంలో జిల్లల లక్ష్మయ్య ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వదించిన బహుజన జాతి బిడ్డ, ముదిరాజ్ నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపు కోసం అందరు కలిసి పని చేయాలని కోరారు. మీరందరూ కూడా కారు గుర్తుకు ఓటు వేసి భారీ నుంచి అతి భారీ మెజార్టీతో కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ని గెలిపించి కేసీఆర్ కి చేవెళ్ల పార్లమెంట్ సీట్ను కానుకగా ఇద్దామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యకర్తలకి పార్లమెంట్ ఎన్నికలలో అనుసరించవలసిన వ్యూహాన్ని ఒక దశ దిశని నిర్దేశించి ఎవరు కూడా అదే రెపడాల్సిన అవసరం లేదు పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ విజయ డంకా మోగించబోతుంది అని సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. చేవెళ్ల పార్లమెంట్లో ఒక బీసీ అభ్యర్థి ముదిరాజ్ జాతిబిడ్డ కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించగానే




జాతీయ పార్టీల అభ్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని ఇప్పటికే చేవెళ్ల పార్లమెంటు అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ విజయం ఖాయం అయిపోయిందని మెజార్టీ కోసం మాత్రమే పోరాడాలని కార్యకర్తలకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో తుక్కుగూడ బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు జిల్లల లక్ష్మయ్య,మున్సిపల్ కౌన్సిలర్లు రవి నాయక్, రెడ్డిగళ్ళ సుమన్, సప్పిడి లావణ్య రాజు ముదిరాజ్,యూత్ అధ్యక్షుడు సామెల్ రాజు, సూర్యగిరి ఎల్లమ్మ చైర్మన్ రెడ్డి గళ్ళ రత్నం, మహిళా నాయకురాలు శ్రీలత, ఉప్పునూతల శ్రీనివాస్,బంటు రమేష్, బాటా సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# రైతు మార్కెట్ వ్యాపారస్తుల ఆందోళన

## - చిరు వ్యాపారస్తులకు అండగా భరోసా కల్పించిన మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



మహేశ్వరం, ఏప్రిల్ 20 (ప్రజా కలం) మహేశ్వరం నియోజకవర్గంలోని సరూర్నగర్ డివిజన్ కొత్తపేట రైతు మార్కెట్లో గత 25, 30 సంవత్సరాలుగా రైతు మార్కెట్ బయటి ప్రాంతంలో వ్యాపారం చేసుకుని కాలం వెళ్లబుచ్చుతున్నారు. కానీ కొన్ని రోజులుగా వీరిని ఖాళీ చేయాలని ఇక్కడి నుంచి వెళ్లిపోవాలని అధికారులు బెదిరిస్తున్నారు విపరీతంగా చాలాన్లు విధిస్తున్నారు. ఇది తట్టుకోలేక మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలవడంతో ఆ ప్రాంతాన్ని పరిశీలించి ఆ వ్యాపారస్తులకి మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి భరోసా కల్పించారు. అధికారులకు ఫోన్ చేసి వ్యాపారస్తులు ఇబ్బంది పెట్టవద్దని వారందరూ కూడా రెక్కాడితే డొక్కాడని నిరుపేద వ్యాపారస్తులని వారిని ఇబ్బంది పెట్టవద్దని ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడారు. మీ అందరికీ అండగా నేనున్నానని మీ అందరికీ కూడా త్వరలోనే పక్క ప్రణాళిక ద్వారా వ్యాపారం చేసుకునే విధంగా ఏర్పాటు చేసి మీకు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మరియు రైతు మార్కెట్ వివిధ వ్యాపారాలు భారీగా పాల్గొన్నారు.

# జహాంగీర్ పర్యటనను విజయవంతం చేయండి

## - సిపిఎం మండల కార్యదర్శి పగిళ్లా లింగారెడ్డి



భువనగిరి, ఏప్రిల్ 20, (ప్రజా కలం) : ఈనెల 21వ తేదీన పోచంపల్లి మండలాలలో జరుగు సిపిఎం పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ పర్యటనను విజయవంతం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి పగిళ్లా లింగారెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేద ప్రజల హక్కుల కోసం నిరంతరం అనేక పోరాటాలు నిర్వహిస్తున్న జహంగీర్ ని ప్రజలందరూ ఆదరించి ఓట్లు వేయాలన్నారు. నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలను అమలు చేయడంలో వైఫల్యం చెందిందన్నారు. ప్రతి పేద కుటుంబానికి 15 లక్షల రూపాయలు అకౌంట్ లో వేస్తామని చెప్పి రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఉన్న ఉద్యోగాలను ఊడగొట్టిందన్నారు. రైతాంగానికి తీవ్ర నష్టం చేసే విధంగా తెచ్చిన వ్యవసాయ చట్టాలపై మరో స్వతంత్ర పోరాటం ద్వారా వాటిని రద్దు పరచడం జరిగిందన్నారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై అవగాహన కలిగి పార్లమెంటులో ప్రస్తావించే నాయకుడు జహంగీర్ అని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కావాలంటే జహంగీర్ ని పార్లమెంటుకు పంపాలని పిలుపునిచ్చారు. బూర్జువా పార్టీల నుంచి పోటీ చేస్తున్న నాయకులు ధన ప్రవాహంతో ఓట్లు కొనుగోలు చేసి దొడ్డిదారిన అధికారంలోకి రావాలని ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. పోచంపల్లి మండలాలలో ఈనెల 21వ తేదీన కనుముక్కులా గ్రామం లో ఉదయం 7 గంటలకి సాయంత్రం 6 గంటలకి పిళ్ళై పల్లి గ్రామంలో జరిగే పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్ పర్యటనను విజయవంతం చేయడం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ పర్యటన సందర్భంగా గ్రామాలలో పార్టీ శ్రేణులను ప్రజలందరినీ కలుసుకొని సిపిఎం పార్టీకి ఓట్లు వేయాలని ప్రచారం నిర్వహించనున్నట్లు తెలిపారు

## మరణిస్తూ అవయవ దానంతో ఐదుగురికి ప్రాణదానం



వలిగొండ ఏప్రిల్ 21 ప్రజాకలం: తాను మరణిస్తూ తన అవయవాలను దానం చేసి ఐదుగురు వ్యక్తులకు ప్రాణదానం చేసి మానవత్వం చాటుకున్న ఘటన మండల పరిధిలోని కంచనపల్లిలో చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే మండలంలోని కంచనపల్లి గ్రామానికిచెందిన మెర్గు అంజయ్య(45) అనారోగ్యంతో బాధపడుతూ హైదారాబాద్ లోని కామినేని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఇతన్నిశుక్రవారం వైద్యులు బ్రెయిన్ డెడ్ గా నిర్ధారించారు. మృతుని కుటుంబ సభ్యులు అవయవ దానానికి ముందుకొచ్చి కిడ్నీలు,లివర్, కండ్లు,గుండెను దానం చేసి మానవత్వం చాటుకున్నారు. అవయవ దానంతో మృత్యుంజయుడుగా నిలిచిన మెర్గు అంజయ్యమరణం ఐదుగురి వ్యక్తులకు ప్రాణదాతగా నిలిచాడు.

## యువతి వివాహానికి బియ్యం అందజేత

### మేడిగడ్డ తండా మాజీ ఉపసర్పంచ్ మల్లేష్ నాయక్



అమనగల్, కల్వకుర్తి,ఏప్రిల్ 20, (ప్రజా కలం) రంగారెడ్డి జిల్లా అమనగల్ మండలంలోని మేడిగడ్డ తండా గ్రామపంచాయతీ లో నిరుపేద కుటుంబానికి చెందిన నేనావత్ లక్ష్మీ-పాండు నాయక్ గారి కనిష్ట పుత్రిక మాధవి వివాహానికి మేడిగడ్డ తండా గ్రామ పంచాయతీ మాజీ ఉపసర్పంచ్ మల్లేష్ నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 100 కేజీల బియ్యాన్ని మేడిగడ్డ తండా కాంగ్రెస్ పార్టీ యూవజన నాయకుడు విజయ్ రాథోడ్ చేతుల మీదుగాహొ బియ్యాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా విజయ్ రాథోడ్ మాట్లాడుతూ మేడిగడ్డ తండాలో ఇప్పటి సుమారు 38 మందిహొ కుటుంబాలకుహొ తండా మాజీ ఉపసర్పంచ్ మల్లేష్ నాయక్ వారి వంతు సహాయ సహకారాలు అందించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం మల్లేష్ నాయక్ కు వారి కుటుంబ సభ్యులు అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కిషన్ నాయక్,లోక్య నాయక్, సుధాం సింగ్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో మూడవ రోజు ఆరు నామినేషన్లు దాఖలు

### - రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ శశాంక్

మహేశ్వరం, ఏప్రిల్ 20 (ప్రజా కలం) పార్లమెంట్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా చేవెళ్ళ లోక్ సభ నియోజక వర్గానికి సంబంధించి మూడవ రోజైన శనివారం ఐదుగురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ శశాంక్ తెలిపారు. మహమ్మద్ సలీం రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (సెక్యులర్) పార్టీ అభ్యర్థిగా (1) సెట్ మరియు స్వతంత్ర అభ్యర్థిగా (1) సెట్ నామినేషన్ సమర్పించారని రిటర్నింగ్



అధికారి తెలిపారు. స్వతంత్ర అభ్యర్థిగా ఇసరి సూర్యప్రకాష్ రెడ్డి, ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థిగా తోట్ల రాఘవేందర్, స్వతంత్ర అభ్యర్థిగా అంజనేయులు నీరటి, ప్రజా వెలుగు పార్టీ అభ్యర్థిగా టి.దుర్గ ప్రసాద్ లు ఒక్కొ సెట్ చొప్పున నామినేషన్ వేశారని వివరించారు. కాగా, మొదటి, రెండవ, మూడవ రోజు కలుపుకుని ఇప్పటి వరకు మొత్తం పదకొండు మంది అభ్యర్థులు పన్నెండు నామినేషన్లు దాఖలు చేశారని జిల్లా ఎన్నికల అధికారి శశాంక్ తెలిపారు.

## బాల్య స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



అడ్డగూడూర్/ప్రజాకలం ప్రతినిధి యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల పరిధిలోని చిర్రగూడూరు గ్రామానికి చెందిన ఉప్పుల మహేష్ గత కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న చిన్న నాటి స్నేహితులు మహేష్ తో పదవ తరగతి చదువుకున్న మిత్రులు యాబై వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో మహేష్ కుటుంబ సభ్యులు చిన్ననాటి స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

## హరిశంకర్ గౌడ్ ను సన్మానించిన గౌడ సంఘం నాయకులు



తుర్కపల్లి(ప్రజాకలం) తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామం లో శనివారం గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కంట మహేశ్వర స్వామి వారి ఉత్సవాలలో బాగంగా శనివారం నాడు జరిగిన కళ్యాణ మహెూత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై కంట మహేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన సూదగాని ఫౌండేషన్ చైర్మెన్ సూదగాని హరిశంకర్ గౌడ్ ఈ సందర్భంగా ఆయనను గౌడ సంఘం ఆధ్వర్యంలో గౌడ కులస్థులూ శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎరుకల వెంకటేష్ గౌడ్ దత్తాయపల్లి గౌడ సంఘం అధ్యక్షుడు కొండం నాగరాజు గౌడ్,ఉపాధ్యక్షుడు పాల జెమ్మయ గౌడ్,కోశాధికారి ఎరుకల స్వామి గౌడ్,గౌడ సంఘం నాయకులు కోండం బాల్ రాజ్ గౌడ్, కొండం వెంకటేష్ గౌడ్, పాల నరేష్ గౌడ్ కొండం బాలయ్య గౌడ్ పాల నర్సింలు గౌడ్,పాల వెంకటేష్ గౌడ్ పాల సాగర్ గౌడ్ పాల శివ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## మాజీ ఎంపీ రంజిత్ రెడ్డిని సన్మానించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు యాదయ్య

మహేశ్వరం, ఏప్రిల్ 20 (ప్రజా కలం) చేవెళ్ల మాజీ ఎంపీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డిని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు యాదయ్య, తొంట ఈశ్వరయ్య కడల భాస్కర్ ఘనంగా సన్మానించారు. మహేశ్వరం నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి హాజరైన రంజిత్ రెడ్డిన మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి పారిజాత నర్సింహారెడ్డి

మహేశ్వరం, ఏప్రిల్ 20 (ప్రజా కలం) మహేశ్వరం నియోజవర్గం మహేశ్వరం గ్రామంలోని వి.ఆర్.ఎస్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ముఖ్య నాయకుల, ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన సమావేశంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొన్నారు. చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి ,మాజీ ఎమ్మెల్యే కిచ్చాన్న గారి లక్ష్మ రెడ్డి,రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్ల నరసింహ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ తీగల అనిత హరినాథ్ రెడ్డి , తుక్కు గుడ వైస్ మునిసిపల్ చైర్మన్ భవాని వెంకట్ రెడ్డి,టీపిసిసి మహేశ్వరం నియోజక వర్గ ఇంచార్జీ నిజాముద్దీన్, టీపిసిసి మహేశ్వరం నియోజక వర్గ ఇంచార్జీ నిరెళ్ళ శారద, కందుకూరు ఎం.పి.పి సునీత ఆధ్య నాయక్, మాజీ ఎం.పి.పి రఘుమ రెడ్డి,దేపా భాస్కర్ రెడ్డి, కున యాదయ్య, కకే ఈశ్వర్, అల్లే కుమార్, ఆవుల యాదయ్య, ప్రశాంత్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, బూత్ స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com